సాక్షి 24|7

చిత్తూరు

ఆదివారం 27-8-2017



పుంగనూరు బూత్‌కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చిత్రంలో ఎంపీ మిథున్‌రెడ్డి, ద్వారకనాథ్ రెడ్డి తదితరులు

రాష్ట్రానికి 'నవ'శకం

- నవరత్నాలతో రాష్ట్రాభివృద్ధి
- వీటిపై బూత్‌కమిటీలకు అవగాహన
- జనంలో విస్తృత ప్రచారం
- టీడీపీ వైఫల్యాలను ఎండగట్టండి
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పుంగనూరుటౌన్: వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల ప్లీనరీలో ప్రకటించిన నవరత్నాలతో రాష్ట్రానికి మహర్దశ రానుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పుంగనూరు ఎమ్మెల్యే డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం

- మిగతా 2లో ▶



రాష్ట్రంలోని పశు సంపద కేరళలో కత్తి వేటుకు బలవుతోంది. శ్రీకాకుళం నుంచి కుప్పం వరకు ఉన్న పశువులను నేరుగా ఆ రాష్ట్ర కబేళాలకు తరలిస్తున్నారు. ఒక లారీ పశువులను కేరళకు చేర్చిన ముఠా సభ్యులకు రూ.5 లక్షల వరకు ఆదాయం సమకూరుతోంది. డబ్బులకు ఆశపడి కొందరు పశువుల అక్రమ రవాణా వైపు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. తిరుచానూరు సమీపంలోని గోశాలలో సుమారు 600కుపైగా పశువులు ఉన్నట్లు గోశాల నిర్వాహకులు కృష్ణారావు వెల్లడించారు. ఇవన్నీ శ్రీకాకుళం, గుంటూరు, ప్రకాశం, రాయలసీమ జిల్లాల నుంచి లారీల ద్వారా కేరళకు తరలిస్తుండగా పోలీసుల తనిఖీలో పట్టుబడ్డ పశువులే. తాజాగా రెండు రోజుల క్రితం శ్రీకాకుళం నుంచి కేరళకు తరలిస్తున్న 3 లారీలను చిత్తూరు, పూతలపట్టు వద్ద పట్టుకున్నారు.

చిత్తూరు టు కేరళ

- వారానికి 10 లారీల్లో 500 పశువుల రవాణా
- కబేళాకు తరలింపు ముఠాతో సీఐకి సంబంధాలు
- అడపాదడపా తనిఖీలో పట్టుబడుతున్న వైనం
- పట్టుబడ్డ పశువులతో తిరుచానూరు గోశాల కిటకిట

సాక్షి, తిరుపతి : గోవధ నిషేధ చట్టం రాక ముందు పశువులను లారీలో అందరికీ కనిపించేలా తరలించే వారు. పోలీసులు అడిగితే వ్యవసాయ అవసరాల కోసం కొనుగోలు చేసినట్లు చెప్పి తప్పించుకునేవారు. చట్టం అమలులోకి వచ్చాక అక్రమార్కులు అనుమానం రాకుండా పశువులను లారీల ద్వారా తరలిస్తున్నారు. తాజాగా

- మిగతా 2లో ▶



పలమనేరులో మట్టి విగ్రహానికి పూజ చేస్తున్న చిన్నారి వెన్యశ్రీ

మట్టి వినాయకునికి పట్టాభిషేకం

- 'సాక్షి' పిలుపునకు విశేష స్పందన
- ఏకదంతునితో వెల్లువెత్తిన సెల్ఫీలు

- సెంటర్‌స్ప్రెడ్‌లో ▶



కలకంఠముపై గణనాథుడు

కాణిపాకంలో వెలసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలకు ధ్వజారోహణంతో శ్రీకారం చుట్టారు. అర్చక, వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ శాస్త్రోక్తంగా ఈ వేడుకను నిర్వహించారు. శనివారం రాత్రి గణనాథుడు హంసవాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని తన్మయత్వం చెందారు. ఈ వేడుకల ఏర్పాట్లను ఆలయ ఈఓ పూర్ణచంద్రరావు పర్యవేక్షించారు.

- వివరాలు 16లో



తిరుమలేశుని సన్నిధిలో నేపాల్ ప్రధానమంత్రి

- శ్రీవారిని దర్శించుకున్న షేర్ బహదూర్ ద్యూబా
- ఆలయ మర్యాదలతో స్వాగతం

16 లో



Contact us: PH: 8977 336688
TollFree No: 1800-108-5566, WhatsApp No: 9247 00 2593
www.starhomeopathy.com / www.starayurveda.com
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, దుబాయి, లండన్, మాంచెస్టర్

An ISO 9001:2008 Certified Clinic ®
స్టార్
హోమియోపతి & ఆయుర్వేద

ఫర్టీ 9 సంతాన సాఫల్యత కేంద్రం
అసిస్టెట్ హ్యాచింగ్, థైరాయిడ్, పి.సి.ఓ.డి., ఎంబ్రియో & సెమెన్ ఫ్రీజింగ్, ట్యూబల్ బ్లాక్స్, గైనకాలజీ ప్రాబ్లమ్స్, లాప్రోస్కోపిక్ సర్జరీ, పురుషుల సంతానలేమి, ఆలిగోస్పెర్మియా...
Call Us: PH: 92468 00044
ఫర్టీ 9 హాస్పిటల్ మరియు పరిశోధన కేంద్రం

IUI IVF ICSI IMSI



సికింద్రాబాద్ | కూకట్‌పల్లి | మదాపూర్ | సంతోష్‌నగర్ | వరంగల్

నవరత్నాల సభను విజయవంతం చేయండి



పాలసముద్రం : శ్రీరంగరాజపురం మండలం కొత్తపల్లిమిట్టలో ఆదివారం జరుగనున్న నవరత్నాల సభను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, గంగాధరనెల్లూరు ఎమ్మెల్యే కే.నారాయణస్వామి కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్లీనరీలో ప్రకటించిన విధంగా గంగాధరనెల్లూరు నియోజకవర్గంలోని కొత్తపల్లిమిట్టలో సభను నిర్వహిస్తున్నామన్నారు. సభకు మండల, గ్రామ, వార్డు పోలింగ్ బూత్ స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరుకావాలన్నారు. నవరత్నాల గురించి ప్రజలకు వివరించేలా కార్యకర్తలను సిద్ధం చేస్తామన్నారు. సభ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతుందని తెలిపారు.

ఇకపై కొరియర్, పార్సిల్ సర్వీసులు ఆర్టీసీనే చూస్తుంది


కార్మికులతో మాట్లాడుతున్న ఆర్‌ఎం నాగశివుడు

మదనపల్లె సిటీ: ఏఎన్‌ఎల్ పార్సిల్ సర్వీస్‌తో ఆర్టీసీ చేసుకున్న ఒప్పందం ముగిసిందని, ఇకపై కొరియర్, పార్సిల్ సర్వీసులు ఆర్టీసీ సంస్థే నిర్వహిస్తుందని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ నాగశివుడు తెలిపారు. ఈ సర్వీసుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ ఆదాయాన్ని నాలుగేళ్లలో రూ.500 కోట్లు పెంచటానికి కృషి చేస్తామన్నారు. బుకింగ్ చేసుకున్న కొరియర్, పార్శిళ్లను భద్రంగా గమ్యస్థానానికి చేర్చి ఆర్టీసీ సిబ్బంది ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఆయన శనివారం మదనపల్లె వన్, టు డిపోలను తనిఖీ చేశారు. అనంతరం కార్మికులతో మాట్లాడుతూ ఆదాయం పెంచడానికి ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వనిత, ఫ్యామిలీ కార్డుల విక్రయాలు పెంచాలన్నారు. రాష్ట్రంలో 10.30 లక్షల రేషన్ కార్డులు ఉంటే 50 వేల మందికి మాత్రమే వనిత, ఫ్యామిలీ కార్డులు విక్రయించినట్టు వివరించారు. ప్రతి ఒక్కరూ విధిగా వనితా కార్డులపై ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వన్, టూ డిపోల మేనేజర్లు రాజగజలక్ష్మి, పెద్దన్నశెట్టి, యూనియన్ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థిని చితకబాదిన గురుకుల అధ్యాపకులు

- ఆందోళనకు దిగిన బాధిత కుటుంబ సభ్యులు


గురుకుల కళాశాల వద్ద ఉపాధ్యాయులను ప్రశ్నిస్తున్న తల్లిదండ్రులు

రామకుప్పం: అల్లరి చేస్తున్నాడని గురుకుల కళాశాలకు చెందిన విద్యార్థిని ముగ్గురు అధ్యాపకులు చితకబాదిన ఘటన శనివారం రామకుప్పం గురుకుల కళాశాలలో చోటు చేసుకుంది. ఆగ్రహించిన విద్యార్థి కుటుంబ సభ్యులు అధ్యాపకుల తీరును తప్పుబడుతూ ఆందోళనకు దిగారు. బాధితుల కథనం మేరకు.. రామకుప్పం మండలం రాజుపేటకు చెందిన సులోచనమ్మ కుమారుడు షణ్ముగం గురుకుల కళాశాలలో బైపీసీ రెండో సంవత్సరం చదువుతున్నాడు. శనివారం ఉదయం తోటి విద్యార్థులతోపాటు టిఫిన్ చేసి తరగతికి వెళ్లాడు. రెండు పీరియడ్లు అయిన తరువాత షణ్ముగానికి జలుబు ఎక్కువగా ఉండడంతో కళాశాల ఆవరణలోని నర్సు వద్దకు వెళ్లాలని తరగతి నుంచి బయటకు వచ్చాడు. అదే సమయంలో క్లాస్ టీచర్ 'వెంకటరమణ క్లాస్‌లోనికి పో' అంటూ షణ్ముగాన్ని మందలించారు. 'సార్ జలుబుగా ఉన్నందున ఆసుపత్రికి వెళ్లాలి' అని చెప్పినా వినకుండా చంపపై కొట్టాడు. దీంతో షణ్ముగం ఏడ్చుకుంటూ తరగతిలోనికి వెళ్లాడు. కొద్దిసేపటికి చెవిలో రక్తం వస్తోందని ఆసుపత్రికి వెళ్లాలి అని బయటకు వచ్చాడు. అదే సమయంలో పీడీ వెంకటరమణరెడ్డి, ఇన్‌చార్జి ప్రిన్సిపల్ రామకృష్ణతో కలసి తరగతి సమయంలో ఎందుకు బయటకు వస్తావంటూ బూతులు తిడుతూ మళ్లీ కొట్టారు. అక్కడి నుంచి విద్యార్థి ఏడ్చుకుంటూ వెళ్లి కుటుంబీకులకు తెలిపాడు. దీంతో వారు కళాశాల ఆఫీసు వద్దకు చేరుకుని బిడ్డను కొట్టిన అధ్యాపకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్‌చార్జి ప్రిన్సిపల్‌ను వివరణ కోరగా షణ్ముగం ఎదురు తిరిగి ప్రశ్నించినందుకు కొట్టామన్నారు. చెవిలో రక్తం రాలేదని వారు కావాలనే ఆరోపణలు చేస్తున్నారన్నారు.

D.Ed (TTC) 2016 - 2018
మేనేజ్‌మెంట్ సీట్లు కలవు
ఆసక్తిగల వారు వెంటనే సంప్రదించండి.
ప్రిన్సిపాల్ - 83094 83403
95819 36795
94935 44786

రాష్ట్రానికి 'నవ'శకం


సమావేశానికి హాజరైన పార్టీ ప్రతినిధులు

▶ మొదటిపేజీ తరువాయి

పట్టణంలోని ఫ్రెండ్స్ కల్యాణమండపంలో పుంగనూరు, చౌడేపల్లె మండలాల బూత్ కమిటీ సభ్యుల సమావేశం సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధికి ఈ తొమ్మిది పథకాలు బాట వేస్తాయని పెద్దిరెడ్డి చెప్పారు. ప్రస్తుత చంద్రబాబు పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరన్నారు. హామీలను గుప్పించి ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కారన్నారు. పనిచేయకుండానే బిల్లులు, జన్మభూమి కమిటీ వారు చెప్పిన వారికే పథకాలు దరిచేరడం సాధారణమైందన్నారు, ఇలాంటి తరుణంలో జగన్‌మోహన్‌రెడ్డి రూపొందించిన వైఎస్సార్ రైతు భరోసా కింద ప్రతి రైతుకు రూ.50 వేలు, డ్వాక్రా మహిళా సంఘాలకు రూ.15 వేల కోట్లతో ఆసరాగా నిలుస్తామన్నారు, రూ.2వేలు పెన్షన్, అమ్మఒడి, సంవత్సరానికి పిల్లల చదువులకు రూ.10వేలు, పేదవాడికి ఇల్లు, ఆరోగ్యశ్రీ, పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు ఉచిత భోజనం, విద్యార్థికి ఏటా రూ.20 వేలు, జలయజ్ఞం ప్రాజెక్టులు పూర్తి, మూడు దశల్లో మద్య నిషేధం వంటి పథకాలను అధికారంలోకి రాగానే అమలు చేస్తామని పేర్కొన్నారు. నిరుద్యోగుల ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఇప్పటికీ ఏ ప్రాంతంలో చూసినా వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలతో ఏదో రకంగా లబ్ధి పొందామని చెబుతున్నారని గుర్తుచేశారు. జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సంస్థాగతంగా ఓటర్లున్నా ఓటు వేయించకోలేక 5 లక్షల ఓట్లతో మాత్రమే అధికారాన్ని కోల్పోయామన్నారు. 2018 లోనే ఎన్నికలు వస్తాయన్నారు. ఇప్పటినుంచే ఎన్నికల కార్యక్రమాలు మొదలవుతాయని, ప్రతి జిల్లాకు జగన్‌మోహన్‌రెడ్డి వచ్చి బూత్ కమిటీ సభ్యులతో సమావేశం కానున్నట్లు పేర్కొన్నారు. పాదయాత్ర కూడా చేపడుతున్నారని, నియోజకవర్గానికి రావడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను బూత్ కమిటీ సభ్యులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. బలమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడానికి ముందుకెళ్తున్నామని, అధికారంలోకి రాగానే కమిటీ సభ్యులే కీలకంగా ఉంటారన్నారు. జెడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి, తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు ఎన్‌రెడ్డెప్ప, కొండ వీటి నాగభూషణం, పోకల అశోక్ కుమార్, వైఎస్సార్‌సీపీ జెడ్పీఫ్లోర్ లీడర్ వెంకటరెడ్డియాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆవుల అమరేంద్ర, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అక్కిసాని భాస్కర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి నాగరాజరెడ్డి, జిల్లా సంయుక్తకార్యదర్శి రెడ్డిప్రకాష్, వైఎస్సార్‌సీపీ జిల్లా మజ్దూర్ యూనియన్ గౌరవాధ్యక్షులు జయరామిరెడ్డి, ఎంపీపీలు నరసింహులు, అంజిబాబు, మున్సిపల్ ఉద్యోగ, కార్మిక గౌరవాధ్యక్షుడు ఫక్రుద్దీన్‌షరీఫ్, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు ఇఫ్తికార్ అహమ్మద్, సీడీసీఎంఎస్ మాజీ అధ్యక్షుడు దేశిదొడ్డి ప్రభాకర్‌రెడ్డి, చౌడేపల్లె అధ్యక్షుడు రామ్మూర్తి పాల్గొన్నారు.

పుంగనూరు అభివృద్ధిపై ప్రభుత్వం శీతకన్ను

పుంగనూరులో అభివృద్ధి జరగకుండా ప్రభుత్వం అడుగడుగునా అడ్డుకుంటోందని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి వ్యాఖ్యానించారు. పుంగనూరు పట్టణానికి వచ్చిన ఆయన ఎమ్మెల్యే డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో కలసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బైపాస్ రోడ్డులోని వినాయకుని గుడిలో పూజలు చేసి, మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం లేకపోయినా ఐదు రోజులకు ఒకసారి నీరు వదిలే పరిస్థితి నుంచి ప్రతిరోజూ ఇచ్చే స్థితికి పుంగనూరు మున్సిపాలిటీని అభివృద్ధి చేశామన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి పాలనలో సమ్మర్‌స్టోరేజీ ట్యాంక్ ఇచ్చారని, దాన్ని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పూర్తి చేశారని గుర్తు చేశారు. సమ్మర్‌స్టోరేజీపై ప్రభుత్వం దృష్టి పెట్టి ఉంటే తాగునీటి సమస్య ఎప్పుడో పరిష్కారమయ్యేదని అన్నారు. ఎంపీ నిధులతో పుంగనూరులో మొదటి విడతలో మూడు మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి, ఉచితంగా నీరు ఇవ్వడానికి నిర్ణయించినట్లు చెప్పారు. 3, 4 నెలల్లో ఇది కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రెండేళ్లపాటు వీటి నిర్వహణను తానే భరిస్తానని, తర్వాత మున్సిపాలిటీకి అప్పగిస్తామని అన్నారు.

మద్యం తీర్పుపై 'సుప్రీం' స్పష్టత

చిత్తూరు అర్బన్: రాష్ట్ర, జాతీయ రహదారులకు 500 మీటర్లలోపు మద్యం దుకాణాలు, బార్లు ఉండకూడదనే తీర్పుపై సుప్రీం కోర్టు స్పష్టత ఇచ్చింది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ఈ తీర్పు వర్తించదని పేర్కొంది. ఇది జిల్లాలోని మద్యం వ్యాపారులకు ఊరటనిచ్చే అంశం. సుప్రీం తీర్పుతో జిల్లాలోని జాతీయ, రాష్ట్ర రహదారులకు ఆనుకుని ఉన్న పలు మద్యం దుకాణాలు, బార్లు మరో చోటికి మార్చుచేశారు. అయినా సరే ఇప్పటికే తీర్పు నేపథ్యంలో పలు దుకాణాలు, బార్లు తెరుచుకోలేదు. జిల్లాలో 430 మద్యం దుకాణాలకు వేలం పాట నిర్వహించినా 500 మీటర్ల తీర్పుకు లోబడి 399 వాటికి మాత్రమే అధికారులు లైసెన్సులు జారీ చేశారు. మిగిలిన వాటికి స్థలం దొరక్కపోవడంతో లైసెన్సులు మంజూరు చేయలేదు. ఇక జిల్లాలో 37 మద్యం బార్లకు గానూ 22 వాటికి స్థలాలు దొరకగా 15 పెండింగ్‌లో ఉన్నాయి. తాజాగా సుప్రీం ఇచ్చిన స్పష్టతతో తమ దుకాణాలు మళ్లీ తెరచుకోవచ్చని వ్యాపారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు సుప్రీం తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయ సలహా తీసుకుని ముందుకు వెళ్లాలని యోచిస్తోంది. దీనిపై జిల్లా ఆబ్కారీ, మద్య నిషేధ శాఖ డెప్యూటీ కమిషనర్ వెంకటప్రసాద్ మాట్లాడుతూ 500 మీటర్ల పరిధి నుంచి మున్సిపాలిటీలకు, కార్పొరేషన్లకు మినహాయింపు వచ్చినా ఇప్పటికిప్పుడు జాతీయ, రాష్ట్ర రహదారులపై దుకాణాలకు లైసెన్సులు ఇవ్వలేమన్నారు. సుప్రీం తీర్పుపై రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ నుంచి వచ్చే ఆదేశాలకనుగుణంగా నడుచుకుంటామని తెలిపారు.

రైలు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి


గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

పాకాల: రైలు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన చంద్రగిరి మండలం నరసింగాపురం గ్రామానికి సమీపంలో చోటు చేసుకుంది. శనివారం రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. సుమారు 40 సంవత్సరాలు వయసున్న వ్యక్తి రైలు ప్రమాదంలో మృతి చెందాడన్నారు. మృతుడు బ్లూ, తెలుపు రంగు గీతల చొక్కా, బ్లూ ఫ్యాంటును ధరించి ఉన్నాడన్నారు. మృతదేహాన్ని తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాల మార్చురీలో ఉంచామన్నారు. మృతదేహానికి సంబంధించిన వివరాల కోసం పాకాల రైల్వే పోలీస్ స్టేషన్‌నిగానీ, 9000826276 ఫోన్ నంబరును గానీ సంప్రదించాలన్నారు. జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ చంద్రా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చిత్తూరు టు కేరళ

▶ మొదటిపేజీ తరువాయి

పట్టుబడ్డ లారీనే నిదర్శనం. 16 చక్రాల లారీలో 40 పశువులను ఎక్కించి కనిపించకుండా చుట్టూ పట్ట కప్పేశారు. పశువులున్నాయనే అనుమానం రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పశువుల సంతలకు వెళ్లి కొనుగోలు చేస్తున్నారు. ఒంగోలు జాతి పశువులపై ఎక్కువగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అవి దొరకనప్పుడు ఎద్దులు, ఆవులు, బర్రెలు కొనుగోలు చేస్తున్నారు. గల్ఫ్ దేశాల్లో ఒంగోలు జాతి పశు మాంసం 5 కిలోల టిన్ సుమారు రూ.10వేలు పలుకుతుండటంతో అక్రమార్కుల వాటిపైనే దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇటీవల వైఎస్సార్ కడప జిల్లా మైదుకూరు సంత నుంచి 12 ఒంగోలు జాతి గిత్తలను కేరళకు తరలిస్తుండగా చిత్తూరు పోలీసులు పట్టుకున్నారు.

పోలీసులకూ వాటా..

పశువుల ముఠా సభ్యులు కొందరు చెక్‌పోస్టు, పోలీసు అధికారులకు లారీకి రూ.25వేలు వంతున మామూళ్లు ఇస్తున్నట్లు తెలిసింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో కొనుగోలు చేసిన పశువులను కేరళకు చిత్తూరు మీదుగా రవాణా సాగిస్తున్నట్లు పోలీసులకు పట్టుబడ్డ లారీ డ్రైవర్లు స్పష్టం చేసినట్లు తెలిసింది. వైఎస్సార్ కడప జిల్లా ఖాజీపేట నుంచి చిత్తూరు జిల్లా సరిహద్దు ప్రాంతం వరకు విధుల్లోని అధికారులకు మామూళ్లు ఇస్తున్నట్లు తెలిసింది. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ఓ సీఐకి పశువుల అక్రమ రవాణా ముఠా సభ్యులతో సంబంధాలున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆ సీఐ టీడీపీకి అనుకూలంగా ఉంటారని ఆరోపణలున్నాయి. టీడీపీ నాయకులు ఏది చెబితే చేసిపెట్టే నమ్మిన బంటుగా సీఐ ఎదిగినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సీఐ డ్యూటీలో ఉన్నా లేకపోయినా ఆయనకు చేరాల్సిన మామూళ్లు చేతిలో పెట్టాల్సిందే. లేకపోతే అధికారబలాన్ని ప్రయోగించి వారికి లేనిపోని ఇబ్బందులు సృష్టిస్తారని ఆరోపణలు ఉన్నాయి. రెవెన్యూ అధికారులకూ వాటా ఉన్నట్లు తెలిసింది.


తిరుచానూరులోని గోశాలకు తరలించిన పశువులు

వేర్వేరు చోట్ల 42 ఎర్రదుంగలు స్వాధీనం

• కూలీ అరెస్టు, పలు వాహనాలు సీజ్

చంద్రగిరి: టాస్క్‌ఫోర్స్ అధికారులు నిత్యం శేషాచలాన్ని జల్లెడ పడుతున్నా, ఎర్రచందనం కూలీల రాక మాత్రం తగ్గడం లేదు. గత రెండు రోజుల్లో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది జరిపిన దాడుల్లో సుమారు 42 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని ఒక కూలీని అదుపులోకి తీసుకున్నారు.

శ్రీవారిమెట్టు సమీపంలో..

శేషాచలంలోని శ్రీవారిమెట్టు సమీపంలో ఉన్న ఈతగుంట వద్ద భారీగా ఎర్రకూలీలు ఉన్నట్లు అధికారులకు రహస్య సమాచారం అందింది. ఈ మేరకు ఆర్‌ఎస్సై భాస్కర్ తన సిబ్బందితో కలసి శుక్రవారం రాత్రి కూంబింగ్‌ను నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఈతగుంట వద్ద సుమారు 20 మంది కూలీలు దుంగలను మోసుకుంటూ అధికారులకు తారసపడ్డారు. అధికారులు వారిపై దాడులు జరపడంతో కూలీలు ఒక్కసారిగా దుంగలను పడేసి అటవీ ప్రాంతంలోకి పరుగులు తీశారు. అనంతరం ఎర్రచందనం దుంగలతో పాటు నిత్యావసర సరుకులు, దుంగల బరువును తూచే కాటాను స్వాధీనం చేసుకుని, పారిపోయిన కూలీల కోసం అటవీ ప్రాంతంలో గాలిస్తున్నట్లు ఆర్‌ఎస్సై భాస్కర్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న 16 ఎర్రచందనం దుంగలను తిరుపతి టాస్క్‌ఫోర్స్ కార్యాలయానికి తరలించారు.

చిన్నరామాపురం వద్ద..

మండలంలోని చిన్నరామపురం వద్ద అటవీ ప్రాంతంలో ఆర్‌ఎస్సై వాసు ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ అధికారులు శనివారం తెల్లవారుజామున కూంబింగ్ చేపట్టారు. ఈ నేపథ్యంలో సుమారు 20 మంది కూలీల రాకను పసిగట్టిన అధికారులు వారిని అదుపులోకి తీసుకోవడానికి యత్నించారు. అయితే కూలీలు అధికారులపై తిరగబడడంతో కానిస్టేబుల్ సుబ్బారెడ్డి చేతికి స్వల్ప గాయమైనట్లు ఆర్‌ఎస్సై వాసు తెలిపారు. అనంతరం కూలీలను వెంబడించి తమిళనాడు ధర్మపురికి చెందిన ఆండిను అదుపులోకి తీసుకున్నారు. 14 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో డీఆర్‌ఓ పీవీఎస్.రావు, సిబ్బంది జానీ బాషా, సుబ్బారెడ్డి, జయచంద్ర, శ్రీనివాసులు, గోవర్ధన్ పాల్గొన్నారు.



చిన్నరామాపురం అటవీ ప్రాంతంలో స్వాధీనం చేసుకున్న దుంగలు, కూలీతో ఆర్‌ఎస్సై వాసు బృందం



ఈతగుంట వద్ద ఆర్‌ఎస్సై భాస్కర్ స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు

ఫ్లయింగ్ స్క్వాడ్ ఆధ్వర్యంలో..

తిరుపతి మంగళం: అక్రమంగా ఎర్రచందనాన్ని తరలిస్తున్న రెండు వాహనాలతో పాటు 12 ఎర్రచందనం దుంగలను అటవీశాఖ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్(ఎఫ్‌ఆర్‌ఓ) ఎస్.షేక్‌షావలికి అందిన రహస్య సమాచారం మేరకు చంద్రగిరి మండలం కోటాల రైల్వేస్టేషన్ సమీపంలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ డి.ఆనందరెడ్డి తెలిపారు. ఈ మార్గంలో ఫోర్డ్ ఐకాన్ కారు, ముందు ఎస్కార్ట్‌లా వెళుతున్న హీరోహోండా సీబీజెడ్ వాహనాలతో పాటు 12 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. వీటి విలువ సుమారు రూ.10 లక్షలు ఉంటుందన్నారు. ఈ దాడుల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు జి.కోదండన్, కిషోర్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



సీజ్ చేసిన వాహనాలు, దుంగలతో ఫ్లయింగ్ స్క్వాడ్

విద్యార్థి ఆత్మహత్య



రవి మృతదేహం

మదనపల్లె సిటీ: పట్టణంలోని యోగివేమన నగర్‌లో ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాలడ్డాడు. ఇంటర్ చదువుతున్న కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. బాధితుల కథనం మేరకు.. అనంతపురం జిల్లా ఎన్‌సీకుంట మండలం బలిజపల్లెకు చెందిన సాంబశివయ్య కుమారుడు ఎద్దుల రవి(18), బెంగుళూరు కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. ఇతను శుక్రవారం పండుగ కావడంతో స్థానిక యోగి వేమననగర్‌లో ఉన్న అక్కగిరిజ, బావ రామాంజుల ఇంటికి వచ్చాడు. సాయంత్రం అక్క,బావ అదే వీధిలో వినాయక విగ్రహం వద్ద పూజలకు వెళ్లారు. ఆ సమయంలో ఇంటిలో ఫ్యాన్‌కు రవి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు స్థానికఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే రవి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. రవి ఆత్మహత్యకు ప్రేమికురాలే కారణమని కుటుంబసభ్యులు ఆరోపించారు. తండ్రి సాంబయ్య ఫిర్యాదు మేరకు ఎస్.ఐ దస్తగిరి దర్యాప్తు చేస్తున్నారు.

భార్యపై దాడి చేసిన భర్తకు జైలు

తిరుపతి లీగల్: విడాకులు ఇవ్వాలని భార్యపై దాడిచేసి గాయపరిచిన కేసులో తిరుపతి పెద్దకాపువీధికి చెందిన పి. కమల్ కిషోర్‌రెడ్డికి రెండు సంవత్సరాల 7 నెలల జైలుశిక్ష విధిస్తూ తిరుపతి 3వ అదనపు జూనియర్ జడ్జి సాయికుమారి శనివారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు తిరుపతి పల్లెవీధికి చెందిన ఎస్. తులసీ 2014 అక్టోబర్ 1వ తేదీన కమల్ కిషోర్‌రెడ్డిని వివాహం చేసుకున్నాడు. కొన్నాళ్లు తరువాత ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో అతను ఆమెను విడాకులు ఇవ్వాలంటూ వేధించసాగాడు. 2015 సెప్టెంబర్ 18వ తేదీ సాయంత్రం ఆమె స్థానిక ప్రకాశంరోడ్డు వద్ద వెళుతుండగా అతను ఆమెను అడ్డుకుని బ్లేడ్‌తో దాడి చేసి గాయపరిచాడు. విడాకులు ఇవ్వకుంటే యాసిడ్‌పోసి చంపుతానని బెదిరించాడు. బాధిత మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది.



ఆసుపత్రి నుంచి జైలుకు చేరిన సంగీత చటర్జీ



చిత్తూరు అర్బన్: చిత్తూరులోని జిల్లా జైల్లో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ ఎర్రచందనం అంతర్జాతీయ మహిళా స్మగ్లర్ సంగీత చటర్జీ కోలుకున్నారు. రెండు రోజుల క్రితం జైల్లో మరుగుదొడ్లు శుభ్రం చేసే రసాయనాన్ని తాగి సం గీత ఆత్మహత్యాయత్నానికి పా ల్పడ్డ విషయం తెలిసిందే. చిత్తూరులో ప్రథమ చికిత్స అందించిన తరువాత ఈమెను మెరుగైన చికిత్స కోసం వైద్యులు తిరుపతిలోని స్విమ్స్‌కు తరలించారు. గత రెండు రోజులుగా స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న సంగీత చటర్జీ ఆరోగ్యం కుదుటుపడటంతో వైద్యులు తిరుపతిలో ఆమెను డిశ్చార్జ్ చేశారు. శనివారం సాయంత్రం ఈమెను చిత్తూరు జిల్లా జైలుకు తీసుకొచ్చారు. కాగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ సంగీతపై టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. జైల్లో ఏవైనా ఇబ్బందులు కలిగాయా? అనే వివరాలను తెలుసుకోవడానికి పోలీసులు జైల్లో సైతం విచారించనున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

తిరుచానూరు : గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం ఉదయం తిరుచానూరు రోడ్డు పద్మావతీపురంలోని ఎల్వీ కల్యాణ మండపం సమీపంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. సుమారు 35 నుంచి 40 ఏళ్ల మధ్య వయసున్న వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. హెడ్‌కానిస్టేబుల్ రాజగోపాల్‌రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

యువకుడి ఆత్మహత్య

నారాయణవనం: పుత్తూరు మండల పరిధిలోని నెత్తం గ్రామానికి చెందిన దామోదరం యాదవ్(46) నారాయణవనం మండలం కల్యాణపురం శివారుల్లోని మామిడితోటలో చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందాడు. పుతూరు సీఐ సాయినాథ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయ కర్త ఆదిమూలం ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అప్పుడు ఆదిమూలం కంట తడిపెట్టారు. ఎస్‌ఐ బాబు, ఏఎస్‌ఐ సురేష్‌బానుల కథనం మేరకు వివరాలు ఇలా.. కల్యాణపురం గ్రామానికి చెందిన శ్రీరాములు మందడికి చెందిన మామిడితోటలో గుర్తు తెలియని వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందినట్లు ఫోన్ చేయడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. పంచెతో చెట్టుకు ఉరివేసుకున్న మృతుని జేబులో ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా మృతుడు పుత్తూరు మున్సిపాలిటి పరిధిలోని నెత్తం గ్రామానికి చెందిన దామోదరం యాదవ్‌గా గుర్తించారు. మృతుడి కాళ్లు భూమికి కేవలం అంగుళం ఎత్తులో ఉన్నందున ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.

ముళ్లపొదల్లో పసికందు

• శ్రీకాళహస్తి మండలంలో ఘటన

శ్రీకాళహస్తి రూరల్: తల్లి పొత్తిళ్లలో బజ్జోవాల్సిన ఆ పసికందు ముళ్ల పొదల మధ్య ప్రత్యక్షమయ్యాడు. పట్టుమని రెండు నెలలు కూడా నిండని చిన్నారి ఆ తల్లిదండ్రులకు ఎందుకు చేదయ్యాడో మరి. కారణమేదైనా పండింటి మగబిడ్డ నిరాదరణకు గురయ్యాడు. చలించిన స్థానికులు బిడ్డను అక్కున చేర్చుకుని శిశు సంక్షేమశాఖ అధికారులకు తెలియజేశారు. అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని చివరకు బిడ్డను చిత్తూరులోని శిశువిహార్‌కు తరలించారు. ఈ ఘటన శ్రీకాళహస్తి మండలంలోని వాంపల్లి–పోలి మార్గం మధ్యలో శుక్రవారం చోటుచేసుకుంది. ఐసీడీఎస్‌కు చెందిన సీడీపీఓ విద్యావల్లి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. శ్రీకాళహస్తి మండలంలోని ఏర్పేడు–వెంకటగిరి ప్రధాన మార్గంలో ఉన్న వాంపల్లి నుంచి పోలి గ్రామానికి మధ్యలో ఓ పసికందును గుర్తు తెలియని వ్యక్తులు ముళ్ల పొదల్లో విడిచిపెట్టి వెళ్లారు. ఏడుస్తున్న పసికందును స్థానికులు గుర్తు పట్టారు. వెంటనే అంగన్‌వాడీ కార్యకర్త దృష్టికి తీసుకెళ్లారు. ఆమె అక్కడకు చేరుకుని పసికందును గ్రామంలోకి తీసుకొచ్చారు.




చిన్నారిని శిశువిహార్‌కు తరలిస్తున్న సీడీపీఓ



భవిష్యం

మేషం: పనుల్లో ముందడుగు. ఆస్తిలాభం. కార్యజయం. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

వృషభం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. ఆలయ సందర్శనం. విందువినోదాలు. కుటుంబ సభ్యులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.



మిథునం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కర్కాటకం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో ఆటంకాలు. వ్యయప్రయాసలు. బంధువిరోధాలు. అనారోగ్యం. వ్యాపారాలు నిరాశ. ఉద్యోగులకు పనిభారం.

సింహం: నూతన పరిచయాలు. సంఘంలో గౌరవం. వస్తు, వస్త్రలాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

కన్య: వ్యయప్రయాసలు. బంధుమిత్రులతో వివాదాలు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

తుల: దూరపు బంధువుల కలయిక. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల నుంచి కీలక సమాచారం. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల మార్పులు.

వృశ్చికం: వ్యవహారాలలో ఆటంకాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. విందువినోదాలు. కార్యజయం. గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి.

మకరం: ఇంటర్వ్యూలు రాగలవు. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. కుటుంబసభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కుంభం: రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశ తప్పకపోవచ్చు.

మీనం: వ్యవహారాలలో అవరోధాలు. ధనవ్యయం. బంధువులతో తగాదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. ఉద్యోగులకు కొద్దిపాటి చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

మహిళా వర్సిటీలో రేపటి నుంచి వర్క్‌షాపు

యూనివర్సిటీక్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో సోమవారం నుంచి వర్క్‌షాపు నిర్వహిస్తున్నట్లు వర్క్‌షాపు కో–ఆర్డినేటర్ వి.కళారాణి తెలిపారు. 'ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ డెవలెప్‌మెంట్ ఇన్ బయోసైన్సెస్ ఫర్ ఉమెన్' అనే అంశంపై నిర్వహించే ఈ వర్క్‌షాపును వీసీ దుర్గాభవాని ప్రారంభిస్తారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు

చిత్తూరు ఎడ్యుకేషన్: జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందజేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌చార్జి డీఈఓ శామ్యూల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డులు పొందడానికి 20 సంవత్సరాల సర్వీసు, మండల స్థాయిలో అవార్డు పొందిన వారై ఉండాలి. అర్హత, ఆసక్తి ఉన్న టీచర్లు దరఖాస్తులను సంబంధిత డీవైఈఓ, ఎంఈఓ, డీఈఓ కార్యాలయాల్లో పొందవచ్చు. దరఖాస్తులను ఈనెల 31వతేదీ లోపు డీఈఓ కార్యాలయంలో అందజేయాలని ఆ ప్రకటనలో తెలిపారు.

ఈనెల 28న జిల్లాస్థాయి క్రీడాపోటీలు

చిత్తూరు ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని మెసానికల్ మైదానంలో ఈనెల 28న విద్యార్థులకు జిల్లా స్థాయి క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు డీఎస్‌డీఓ బాలాజీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ, ఖోఖో, తైక్వాండో (బాలికలకు), వాలీబాల్, హాకీ (బాలురు)లకు పోటీలు జరపనున్నట్లు పేర్కొన్నారు. గెలుపొందిన వారికి ఈనెల 29న హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ జయంతి, జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని బహుమతులు ప్రదానం చేస్తారు. ఇతర వివరాలకు 08572 – 234619కు సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు.

ఆదివారం విద్యుత్ చార్జీల స్వీకరణ

తిరుపతి కల్చరల్: వినియోగదారుల సౌకర్యార్థం సెలవు రోజైన ఆదివారం కూడా విద్యుత్ చార్జీలు స్వీకరిస్తున్నట్లు టౌన్ ఆపరేషన్ ఎస్ఈ హరినాథరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పని చేస్తాయని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రేపటి నుంచి ఐసీఏఆర్ కమిటీ పర్యటన

యూనివర్సిటీక్యాంపస్: భారత వ్యవసాయ పరిశోధన మండలి(ఐసీఏఆర్) పీర్ కమిటీ సోమవారం నుంచి శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీని సందర్శించనుంది. యూనివర్సిటీకి అక్రిడిటేషన్(గుర్తింపు) గడువు ముగియడంతో మళ్లీ కొత్తగా అక్రిడిటేషన్ కోసం ఈ కమిటీ వర్సిటీని సందర్శించనున్నట్లు వీసీ హరిబాబు తెలిపారు. ఆరురోజుల పాటు జరిగే కమిటీ పర్యటన వివరాలను ఆయన వెల్లడించారు. ఈ కమిటీ సోమవారం మధ్యాహ్నం వర్సిటీకి వస్తుంది. అనంతరం ఈ కమిటీ వీసీతో సమావేశమై వర్సిటీలోని అభివృద్ధి పనులపై చర్చిస్తుంది. అనంతరం వసతి గృహాలు, గ్రంథాలయం, స్పోర్ట్స్ భవనాలను తనిఖీ చేస్తుంది. 29న డెయిరీ టెక్నాలజీ కళాశాలను సందర్శిస్తుంది. 30న ప్రొద్దుటూరులోని వెటర్నరీ కళాశాలను, 31న శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ముత్తకూరులోని మత్స్య కళాశాలను, సెప్టెంబరు 1న గన్నవరంలోని ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాలలను సందర్శిస్తుంది. సెప్టెంబర్ 2న తన నివేదిక రూపొందిస్తుంది. ఈనివేదిక ఆధారంగా ఐసీఏఆర్ తన అక్రిడిటేషన్‌ను వెటర్నరీకి ఇస్తుంది. ఈ కమిటీ పర్యటన కోసం వర్సిటీ అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రత్యేక గ్రీవెన్స్‌కు 56 ఫిర్యాదులు



వినతి పత్రాలు స్వీకరిస్తున్న జేసీ-2 చంద్రమౌళి

చిత్తూరు: విభిన్న ప్రతిభావంతుల సమస్యలపై శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్‌కు 56 ఫిర్యాదులు వచ్చినట్లు జేసీ–2 చంద్రమౌళి తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు విభిన్న ప్రతిభావంతుల సమస్యలను తెలుసుకునేందుకు ప్రతి నెలా చివరి శనివారం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 56 ఫిర్యాదులు రాగా అందులో హౌసింగ్‌కు 8, డీఆర్‌డీఏ 17, పౌరసరఫరాలు 03, విభిన్న ప్రతిభావంతుల శాఖకు 16, ఉపాధి కల్పనా శాఖకు 09, రెవెన్యూ 02, ఇతర శాఖకు సంబంధించి ఒక ఫిర్యాదు వచ్చిందన్నారు. వీటన్నింటిని ఆయా శాఖ అధికారులు పరిశీలించి పరిష్కరించాలని జేసీ –2 అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ శ్రీనివాస్, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ విజయకుమార్, మైనారిటీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసులు, ఇన్‌చార్జి డీఈఓ శామ్యూల్ పాల్గొన్నారు.

నేడు బాస్కెట్‌బాల్ జట్ల ఎంపిక

చిత్తూరు ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని మెసానికల్ మైదానంలో ఆదివారం ఉదయం 9 గంటలకు బాల బాలికల బాస్కెట్‌బాల్ జట్ల ఎంపికలు నిర్వహించనున్నట్లు ఆ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చెంగల్రాయనాయుడు, సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే వారు 1–1–2004 తర్వాత జన్మించిన వారు అర్హులని సూచించారు. ఇతర వివరాలకు 9177774055, 9440274088లకు సంప్రదించాలని ఆ ప్రకటనలో సూచించారు.

ఆకాశవాణిలో ఉపాధి అవకాశాలు

తిరుపతి (అలిపిరి): ఆకాశవాణి తిరుపతి కేంద్రంలో తాత్కాలిక క్యాజువల్ అస్సైనీగా పనిచేయుటకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆకాశవాణి కార్యాలయ అధిపతి నాగసూరి వేణుగోపాల్ ఒక ప్రకటనతో పేర్కొన్నారు. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా విభాగంలో పట్టభద్రులై 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు అర్హులు. అభ్యర్థులు చక్కటి కంఠస్వరం, ఉచ్చారణ, సృజనాత్మకత కలిగి ఉండాలి. స్క్రీనింగ్ టెస్ట్‌లో ఉత్తీర్ణత సాధించిన వారినే ఎంపిక చేస్తారు. అభ్యర్థులు ప్రాథమిక స్వర పరీక్షకు ఆన్‌లైన్, ఎన్ఈఎఫ్ ద్వారా రూ.300 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తును ఈనెల 31 సాయంత్రం 5 గంటలలోపు అన్నమయ్య కూడలిలోని ఆకాశవాణి కేంద్రంలో సమర్పించాలని కోరారు.

9న జాతీయ లోక్ అదాలత్

తిరుపతి లీగల్: తిరుపతి కోర్టు ఆవరణలో సెప్టెంబర్ 9న జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించనున్నట్లు తిరుపతి మూడో అదనపు జిల్లా జడ్జి నరసింహరాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో బ్యాంక్ కేసుల పరిష్కారం కోసం శనివారం సాయంత్రం న్యాయమూర్తి తిరుపతి, పరిసర ప్రాంతాల్లోని అన్ని బ్యాంక్ మేనేజర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని న్యాయమూర్తి మేనేజర్లను కోరారు. కక్షిదారులు లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకుని సత్వర న్యాయం పొందాలని పిలుపునిచ్చారు.

తిరుపతి బులియన్

బంగారం	
24 క్యారెట్లు 10 గ్రాములు	₹ 30,210
22 క్యారెట్లు ఒక గ్రాము	₹ 2,774
వెండి	
హోల్‌సేల్ ధర (కిలో)	₹ 40,060
రిటైల్ వెండి ఒక గ్రాము	₹ 41.70

తిరుమల సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

చికెన్ (సుగుణ)

కిలో, రూ.లలో

ఫాంగేట్	రిటైల్	డ్రస్ట్	స్కిన్‌లెస్
86	96	136	151

మటన్, గుడ్ల ధరలు

మటన్ (1కిలో) తిరుపతిలో	₹ 460.00
కోడిగుడ్లు(100) చిత్తూరులో	₹ 375.00
చెన్నై	
కోడిగుడ్లు (100) హోల్‌సేల్	₹ 382.00

వాతావరణం

రానున్న 24 గంటల్లో విదర్భ, పశ్చిమ మధ్యప్రదేశ్, దక్షిణ ఉత్తరప్రదేశ్‌తోపాటు పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ, ఉత్తరాంధ్ర, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌తోపాటు ఒడిశాలో మోస్తరు వర్షం కురుస్తుంది. పశ్చిమ రాజస్తాన్, దక్షిణ తమిళనాడులో చిరుజల్లులు కురుస్తాయి.

చిత్తూరు వాతావరణం

గరిష్టం కనిష్టం

[illegible]

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	32.8	26.5
కోల్‌కతా	34.4	27.2
బెంగళూరు	28.5	20.8
ముంబై	29.2	24.2
చెన్నై	34.9	26.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
చిత్తూరు	35.5/26.0	విశాఖపట్నం	32.4/27.0
తిరుపతి	35.5/26.0	గుంటూరు	32.4/25.2
ఒంగోలు	34.9/25.7	కర్నూలు	32.1/24.0
నెల్లూరు	34.4/26.4	ఆదిలాబాద్	31.6/20.8
శ్రీకాకుళం	33.9/26.6	ఏలూరు	31.5/25.7
విజయనగరం	33.9/26.6	రాజమండ్రి	31.5/25.7
కాకినాడ	33.4/26.1	తాడేపల్లిగూడెం	31.5/25.7
నల్లగొండ	33.4/23.2	కరీంనగర్	31.4/25.0
కడప	33.3/23.0	మెదక్	31.2/20.6
అనంతపురం	33.2/23.6	మహబూబ్‌నగర్	30.1/22.6
విజయవాడ	32.6/25.2	నిజామాబాద్	29.9/23.4
వరంగల్	32.6/24.5	హైదరాబాద్	29.5/21.1
ఖమ్మం	32.6/20.2	రంగారెడ్డి	29.5/21.1

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 కాకినాడ ఎలక్షన్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 కాకినాడ ఎలక్షన్
ఉ.11.30 కాకినాడ ఎలక్షన్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కాకినాడ ఎలక్షన్
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.30 పండగ వేళ
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రొమాన్స్
మ.12.00 కొండవీటి దొంగ
మ.03.00 సత్యమేవ జయతే
సా.06.00 ఏవండీ ఆవిడ వచ్చింది
రా.09.00 సందడి



హెచ్‌బీవో
ఉ.07.34 పాన్
ఉ.09.21 కుంగ్‌ఫు పాండా 2
మ.01.00 ద కంజ్యూరింగ్ 2
సా.05.08 సూసైడ్ స్క్వాడ్
రా.11.00 10,000 బి.సి.




మా మూవీస్
ఉ.07.00 ఓం
ఉ.09.30 సత్యం
మ.03.00 అందాల రాక్షసి
సా.05.00 ఈగ
రా.10.30 మహేశ్



మూవీస్ నౌ
ఉ.08.00 రిచ్చీ రిచ్
ఉ.10.00 డెత్ రేస్
మ.02.55 యాంట్-మ్యాన్
సా.09.00 క్యాసినో రాయల్
రా.11.55 క్లిఫ్‌హ్యాంగర్



స్టార్ మూవీస్
ఉ.06.01 టెర్మినేటర్ సాల్వేషన్
ఉ.10.18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్
మ.02.57 ఫెంటాస్టిక్ ఫోర్
రా.07.02 అనకొండ 3
రా.09.00 టైటానిక్



జీ సినిమా
ఉ.07.21 జర్నీ బాంబే టు గోవా
ఉ.10.35 హ్యాపీ న్యూ ఇయర్
మ.02.31 వివాహ్
సా.06.04 ధమాల్
రా.09.00 ఫిర్ హెరా ఫెరీ


రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు
లోకనాథం (అర్బన్) - 98855 06087, సుధాకర్‌నాయుడు (కలెక్టరేట్) - 91778 67505, శివప్రసాద్ (ఎడ్యుకేషన్) - 94911 69347
బాలసుందరం (రూరల్) - 9440939873, కిషోర్ (గుడిపాల) - 9440703956, హరీష్ (కార్పొరేషన్) - 81063 28325

నవరత్నాలతో ప్రతిఇంటికీ వెలుగు

- జగనన్న వస్తేనే రాజన్న రాజ్యం
- వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో దశల వారీగా మద్యనిషేధం
- నవరత్న హామీలపై జరిగిన సభలో వైఎస్సార్ సీపీ నాయకులు


మాట్లాడుతున్న జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గాయత్రీదేవి, చిత్రంలో నగర అధ్యక్షుడు చంద్రశేఖర్, పురుషోత్తంరెడ్డి


సభలో పాల్గొన్న ప్రజలు, కార్యకర్తలు

చిత్తూరు ఎడ్యుకేషన్: వైఎస్సార్ కాంగ్రెస్ ప్లీనరీలో తమ పార్టీ అధినేత వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన నవరత్న హామీలతో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందుతాయని పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గాయత్రీదేవి, నగర కన్వీ నర్ చంద్రశేఖర్ అన్నారు. వీటిద్వారా ప్రజల ఆర్థిక స్థితిగతులు మారుతాయని అభిప్రాయపడ్డారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్‌ఎంవీ కల్యాణ మండపంలో నవరత్నాల సభను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన నవరత్నాల హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపు కోసం కష్టపడి పనిచేయాలన్నారు. టీడీపీ ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. జన్మభూమి కమిటీల పేరుతో పేద ప్రజల కడుపులు కొడుతోందని, పింఛన్లు, ఇళ్ల మంజూరు విషయాల్లో అవకతవకలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కుటుంబ ఆప్యాయతలను పెంచేందుకు మూడుదశల్లో మద్యనిషేధం చేస్తామని చెప్పడం వల్ల మహిళల్లో ఆనందం వ్యక్తమవుతోందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ ప్రారంభించిన ప్రాజెక్టులను పూర్తి చేస్తే ఎక్కడ మంచిపేరు వస్తుందోనని భావించిన టీడీపీ వాటిని పూర్తి చేయకుండా అర్ధాంతరంగా నిలిపివేయడం సరైన పద్ధతి కాదన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల్లో జన్మించిన ప్రతి ఒక విద్యార్థి ఉన్నత చదువులు చదివేందుకు పూర్తి రీయింబర్స్‌మెంట్‌తో పాటు భోజనం, వసతి కోసం ప్రతి విద్యార్థికి ఏటా రూ.20 వేలు అదనంగా ఇస్తామని భరోసా ఇవ్వడంతో పేద కుటుంబాల్లో ఆనందోత్సవం కనుబడుతోందన్నారు. లీగల్ సెల్ విభాగం నాయకులు తోట పురుషోత్తం, త్రిమూర్తి మాట్లాడుతూ టీడీపీ నాయకులు పోలీసులను కార్యకర్తలుగా వాడుకుంటున్నారని విమర్శించారు. అన్యాయాలను అరికట్టాల్సిన వ్యవస్థ ఏకపక్షంగా ఉండడం దారుణమన్నారు. పలుచోట్ల వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై అన్యాయంగా కేసులు పెడుతూ బెదిరించడం సరైన పద్ధతి కాదన్నారు. కార్యకర్తలకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని చెప్పారు. టీడీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులకిచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని రైతు నాయకుడు కృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. నవరత్నాల హామీలో వైఎస్సార్ రైతు భరోసాతో ప్రతి రైతుకు రూ.50 వేలు నేరుగా ప్రతి రైతు కుటుంబానికి ఇస్తామని హామీ ఇవ్వడం శుభపరిణామన్నారు. రాబోయే ఎన్నికల్లో గెలుపొందాలంటే నవరత్నాలపై గడపగడపకు వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సభలో గుడిపాల మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, నాయకులు రాజారత్నం రెడ్డి, శేఖర్, నారాయణ, జ్ఞానజగదీష్, సయ్యద్, సాయిసుజీత్, దినకరన్, ధరణీష్‌రెడ్డి, మనోజ్‌రెడ్డి, ప్రభుతేజ, జ్యోతిరెడ్డి, భాగ్యలక్ష్మి, పద్మావతి, ప్రతీమారెడ్డి, లక్ష్మిఅంజలి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు ఆరాధ్య దేవత మదర్‌థెరిసా


పండ్లను పంపిణీ చేస్తున్న నాయకులు

చిత్తూరు అర్బన్: అనాథలకు, అన్నార్థులకు ఆరాధ్య దేవత మదర్‌థెరిసా అని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి ప్రభుతేజ అన్నారు. శనివారం మదర్‌థెరిసా 108వ జయంతిని పురస్కరించుకుని చిత్తూరు ప్రభుత్వాసుపత్రిలోని లెప్రసీ వార్డులోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. సుధాకర్, శశి, సందీప్ పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికలో ఆరుగురు ఎంపిక


ఎంపికైన విద్యార్థులతో కళాశాల చైర్మన్ తేజోమూర్తి

చిత్తూరు ఎడ్యుకేషన్: నగరంలోని మిట్టూరులో ఉన్న విజయం విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు ఆరుగురు ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు సాధించారని ఆ కళాశాల చైర్మన్ తేజోమూర్తి తెలిపారు. విద్యార్థులు మౌళి, హేమంత్ కుమార్, పవనేష్, హిమబిందు, కృష్ణకాంత్ ఉద్యోగాలు సాధించారన్నారు.

ఘనంగా కుంభాభిషేక పూజలు ప్రారంభం

గుడిపాల: మండలంలోని కుప్పిగానిపల్లె దళితవాడలో నూతనంగా నిర్మించిన కాళీఅమ్మ ఆలయంలో కుంభాభిషేక వేడుకలు ఘనంగా ప్రారంభమైనట్లు గ్రామస్తులు తెలిపారు. శనివారం ఉదయం 9గంటలకు గణపతిపూజ, హోమం, నవగ్రహహోమం, లక్ష్మీహోమం, గోపూజ, ధనపూజ, పూర్ణాహుతి, దీపారాధన, విగ్రహ ఊరేగింపు, మొదటి కాలపూజ హోమం నిర్వహించారు.

జీవవైవిధ్య పరిశోధనల్లో
విద్యార్థులదే ముఖ్యపాత్ర

– పీవీకేఎన్ ప్రిన్సిపల్ ఆనందరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ ఆనందరెడ్డి

చిత్తూరు ఎడ్యుకేషన్: విద్యార్థులు జీవవైవిధ్య పరిశోధనలో ప్రముఖ పాత్ర పోషించాలని పీవీకేఎన్ కళాశాల ప్రిన్సిపల్ ఆనందరెడ్డి పిలుపునిచ్చారు. కళాశాలలో శనివారం జాతీయ సైన్సు అకాడమీ ప్రోత్సాహంతో నిర్వహించిన జీవవైవిధ్య పరిరక్షణ ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు నూతన విధానాలను అందిపుచ్చుకుని ప్రకృతి సంరక్షణలో పాలుపంచుకోవాలని అన్నారు. ఎస్వీ యూనివర్శిటీ ఆచార్య ఉదయగిరి రాజేంద్ర బయోఫెస్టిసైడ్స్ గురించి అవగాహన కల్పించారు. రసాయన పురుగు మందుల వాడకాన్ని తగ్గించి జీవవైవిధ్య పరిరక్షణలో రైతులు ముందుండుగు వేసేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత విద్యార్థులదేనన్నారు. అకాడమీ శాస్త్రవేత్త ఆర్‌ఆర్.రావు హెర్బేరియం ప్రాముఖ్యతలను క్షుణ్ణంగా వివరించారు. పరాగరేణు అధ్యయనం గురించి విద్యార్థులకు పలుసూచనలిచ్చారు. కార్యక్రమ సమన్వయకర్త మీరాసాహెబ్, ప్రొఫెసర్లు సువర్ణ, మోహన్‌బెహ్రా, మహమ్మద్ బక్షు తదితరులు పాల్గొన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

– కలెక్టర్ ప్రద్యుమ్న


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రద్యుమ్న

చిత్తూరుః నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ప్రద్యుమ్న జిల్లాఅధికారులను ఆదేశించారు. శనివారం రాత్రి కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. మండల స్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా స్థాయి అధికారులు సమస్యలున్న ప్రాంతాలకు వెళ్లి వారం లోపు పరిష్కారించాలన్నారు. పంట సంజీవని పనులు ఈనెలాఖరుకల్లా 100 శాతం పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 40వేల ఎకరాల్లో 28లక్షల మామిడి మొక్కలను నాటేందుకు ప్లాంటేషన్ పనులకు యాక్షన్ ప్లాన్‌ను తయారు చేయాలని డీఆర్‌డీఏ పీడీని ఆదేశించారు. ఇంటింటికి చెత్తసేకరణ పూర్తి స్థాయిలో అమలు చేయాలని డీపీఓకు సూచించారు. ఇప్పటివరకు 304 గృహాలను నిర్మించడం జరిగిందని హౌసింగ్ పీడీ కలెక్టర్‌కు తెలిపారు. వారానికి 12 ఇళ్లను నిర్మించే విధంగా వర్క్‌ఇన్‌స్పెక్టర్లపై ఒత్తిడి తేవాలని పీడీని ఆదేశించారు. వివిధ కార్పొరేషన్ రుణాలకు అర్హులైన లబ్ధిదారులు జాబితాలను సిద్ధం చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. 55 మండలాల్లో అటెండెన్స్ జరిగిందని, మిగిలిన 21 మండలాల అటెండెన్స్‌ను ఆదివారం రాత్రిలోపు అప్‌లోడ్ చేయాలని జెడ్పీ సీఈఓకు సూచించారు. అన్ని కార్పొరేషన్లకు 85,768 దరఖాస్తులు రాగా 19,475 మందికి లబ్ధిచేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. జేసీ –2 చంద్రమౌళి, ట్రైనీ కలెక్టర్ కీర్తి, డ్వామా పీడీ కూర్మనాథ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ వేణు పాల్గొన్నారు.

చెట్ల నష్టపరిహారం పెంచాలి



చిత్తూరు కార్పొరేషన్: చెన్నై–బెంగళూరు ఎక్స్‌ప్రెస్ హైవే రోడ్డు నిర్మాణానికి రైతులకు ఇచ్చే చెట్ల నష్ట పరిహారాన్ని పెంచాలని గుడిపాల మండలం కమ్మతిమ్మపల్లెకు చెందిన బాధిత రైతులు సుబ్రమణ్యం నాయుడు, రామానూజనాయుడు తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడు తూ రోడ్డు నిర్మాణానికి ఇప్పటికే భూసేకరణ పూర్తయ్యిందని, పరిహారం చెల్లిస్తున్నారని అన్నారు. గుడిపాల, యాదమరి, పలమనేరు, వి.కోట, బైరెడ్డిపల్లె ప్రాంతాల్లో బాధిత రైతులు 1,200 మందికి పైగా ఉన్నారన్నారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ వద్ద సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

వంద శాతం బిందుసేద్యమే లక్ష్యం

చిత్తూరుఃజిల్లాలో వందశాతం బిందు సేద్యమే తమ లక్ష్యమని పథక సంచాలకుడు విద్యాశంకర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్ని గ్రామాల్లో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.



మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించగలరు: 9010486622
సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి. 9010825556

చిత్తూరు | ఆదివారం | ఆగస్టు | 27 | 2017
సాక్షి

చెన్నై ఫెర్టిలిటీ సెంటర్ ఆస్పత్రి ప్రారంభం



ఆస్పత్రిని ప్రారంభిస్తున్న అబ్రహాం థామస్

తిరుపతిమెడికల్: నగరంలోని భవానీనగర్‌లో చెన్నై ఫెర్టిలిటీ సెంటర్ ఆస్పత్రి శనివారం ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నై చర్చి ఫాస్టర్ అబ్రహమ్ థామస హాజరయ్యారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ థామస్, చర్చి ఫాస్టర్ అబ్రహమ్ థామస్ మాట్లాడుతూ చెన్నై ఫెర్టిలిటీ సెంటర్‌లో అత్యాధునికమైన వైద్య పరికరాలను అందుబాటులో ఉంచామన్నారు. సంతానం లేని వారికి సమగ్ర చికిత్స ద్వారా సంతాన సాఫల్యం పొందేలా తమ సంస్థ విజయవంతంగా చికిత్సలు అందిస్తుందన్నారు. ఆస్పత్రి ప్రారంభోత్సవం సందర్భంగా ఆదివారం ఆస్పత్రిలో ప్రత్యేక మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. సంతానం లేని దంపతులు మెడికల్ క్యాంప్‌లో పాల్గొనాలని కోరారు.

మార్కెట్లోకి హుందాయ్ కొత్త వెర్న కారు



హ్యూండై కొత వెర్న కారును ఆవిష్కరిస్తున్న ఆర్టీఓ వివేకానందరెడ్డి

తిరుపతికల్చరల్: నగరంలోని ఆర్‌కే.హుండాయ్ షోరూంలో శనివారం హుండాయ్ కొత్త వెర్న కారును ఆర్టీఓ వివేకానందరెడ్డి మార్కెట్లోకి విడుదల చేశారు. షోరూం అధినేతలు వెంకటరమణ చౌదరి, జి.బాలాజీ చౌదరి మాట్లాడుతూ వెర్న కారు మ్యారరిస్టిక్ డిజైన్‌తో ఎలక్ట్రిక్ సన్ రూప్, వెంటిలేటర్ సీట్స్, క్రూస్ కంట్రోల్, ప్రాజెక్టర్ హెడ్ లైట్స్, పుష్ బటన్ స్టార్ట్ వంటి సదుపాయాలతో అధునాతన టెక్నాలజీతో రూపొందించినట్లు చెప్పారు. 1.6 లీటరు ఇంజిన్ సామర్థ్యం కలిగి, పెట్రోల్, డీజిల్ ఇంజిన్లతో కారు లభిస్తుందన్నారు. పెట్రోలు కారు రూ.7.99 లక్షలు, డీజిల్ కారు రూ.9.99 లక్షల ధరల్లో లభిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు పెనుమూరు విద్యార్థులు



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ప్రధానోపాధ్యాయులు సుబ్రమణ్యం, పీడీ దామోదరం

పెనుమూరు: రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు పెనుమూరు ఉన్నత పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్ఎం సుబ్రమణ్యం, పీడీ నీలం దామోదరం తెలిపారు. శనివారం వారు స్థానిక విలేకర్లతో మాట్లాడారు. జిల్లాస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు పూతలపట్టులో నిర్వహించారని చెప్పారు. ఈ పోటీల్లో 200 మంది విద్యార్థులు పోటీ పడ్డారని చెప్పారు. అయితే పెనుమూరు ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులు డి.జోత్స్న, జి.గిరిషా, జి.ప్రీతి, కె.మునిరాజులు, వి.దీనుప్రకాష్, ఆర్.షంతోష్, వి.చందు మంచి ప్రతిభ సాధించారని చెప్పారు. దీంతో ఈ నెల 31న ఒంగోలులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు చెప్పారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల టీచర్లు అభినందించారు.

ఏపీ సీడ్స్ ఎన్నికల పోరు షురూ!

■ డైరెక్టర్ బరిలో వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా కందాటి ఈశ్వర్‌రెడ్డి ■ బొజ్జల ఆశీస్సుల కోసం నీలకంఠారెడ్డి, భక్తవత్సలరెడ్డి ఎదురుచూపు



ఏపీ సీడ్స్ ఎన్నికల పోరు షూరు అయ్యింది. ప్రధాన పార్టీల అభ్యర్థులు పోటీకి సిద్ధపడుతున్నారు. ఇందులో వైఎస్సార్ సీపీ ఒక అడుగు ముందుకు వేసింది. అభ్యర్థి ఖరారు కావడంతో ఆ పార్టీ డైరెక్టర్‌గా పోటీ చేస్తున్న ఈశ్వర్‌రెడ్డి అప్పుడే ప్రచారం చేస్తున్నారు. టీడీపీ మాత్రం ఇంకా అభ్యర్థిని ఖరారు చేయలేదు.

శ్రీకాళహస్తి: రాష్ట్ర విత్తనశుద్ధి సంస్థ(ఏపీసీడ్స్)లో ఎన్నికల పోరు జోరందుకుంది. గతంలో పలు సార్లు ఎన్నికలు ఏకగ్రీవమైనా ఈసారి పోటీ తప్పదు. డైరెక్టర్ పదవికి ఈ సారి వైఎస్సార్ సీపీ పోటీలో నిలవనుంది. ఆ మేరకు ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయ కర్త బియ్యపు మధుసూదన్ రెడ్డి నేతృత్వంలో ఆ పార్టీ నేతలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. పోటీలో నిలపడానికి శ్రీకాళహస్తి మండలం అమ్మపాళెం గ్రామానికి చెందిన కందాటి ఈశ్వర్‌రెడ్డిని ఎంపిక చేశారు. టీడీపీ తరపున పోటీ చేయడానికి శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామానికి చెందిన గున్నేరి నీలకంఠారెడ్డి, తొండమాన్‌పురం గ్రామానికి చెందిన దందోలు భక్తవత్సల రెడ్డి బొజ్జల కుటుంబం ఆశీస్సుల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే బొజ్జలకుటుంబం వారిద్దరిలో ఎవరిని బరిలో ఉంచుతుందో స్పష్టం చేయాల్సి ఉంది. కాగా కందాటి ఈశ్వర్‌రెడ్డికి లైన్ క్లియర్ కావడంతో ఆయన రైతులను కలుస్తూ... తమకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. దివంగతనేత వైఎస్ఆర్ రైతులకు చే సిన సేవలే కాకుండా ఏపీసీడ్స్ అభివృద్ధికి చేసిన కృషిని కందాటి ఈశ్వర్‌రెడ్డి రైతులకు వివరిస్తున్నారు. ఇక టీడీపీ ఇద్దరిలో ఎవరికో తేల్చకపోవడంతో వారు సందిగ్ధంలో పడ్డారు.

1978 నుంచి ఏపీసీడ్స్ ఎన్నికలు

ఏపీసీడ్స్‌కు 40 ఏళ్లుగా ఎన్నికలు నిర్వహిస్తున్నారు. అయితే ఇప్పటివరకు కేవలం నాలుగు సార్లు మాత్రమే ఎన్నికలు నిర్వహించారు. మిగిలిన అన్నిసార్లు ఇరు పార్టీలకు చెందిన రాజకీయ నేతలు చర్చించుకుని ఏకగ్రీవంగానే డైరెక్టర్‌ను ఎంపిక చేస్తున్నారు. అయితే ఈ సారి ఏపీసీడ్స్‌కు ఏకగ్రీవం అయ్యే అవకాశాలు లేవు. టీడీపీ, వైఎస్సార్‌సీపీకి చెందిన ఇరువురు ఎన్నికలకు సిద్ధం అవుతున్నారు. ఈ ఏడాది అదృష్టం వైఎస్సార్ సీపీని వరిస్తుందని రైతుల్లో చర్చసాగుతుంది.

ప్రాక్సీ ఓట్లే కీలకం

ఏపీసీడ్స్ ఎన్నికల్లో ప్రాక్సీ ఓట్లే కీలకం కానున్నాయి. ఏపీసీడ్స్‌లో 1750 మంది రైతులు వాటాదారులుగా ఉన్నారు. వీరికి 23,657 షేర్లు(ఓట్లు) ఉన్నాయి. ఇందులో 22,500 ఓట్లు చిత్తూరు జిల్లాలో ఉండగా 85 శాతం ఓట్లు శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలంలోనే ఉన్నట్లు అధికారులు తెలిపారు. వెయ్యి ఓట్లు ఎస్ పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలోను, 157 షేర్లు కర్నూలు, అనంతపురం, వైఎస్ఆర్ కడప జిల్లాల్లో ఉన్నాయి. ఎన్నికలు జరిగిన ప్రతిసారీ ప్రాక్సీ ఓట్లు సాధించుకున్న అభ్యర్థే విజయం సాధిస్తున్నారు. అందుకే ఈ సారీ ప్రాక్సీ ఓట్లే కీలకంగా మారాయి.

నామినేషన్లకు చివరి తేదీ:	31.08.2017
నామినేషన్ల పరిశీలన.. ఉపసంహారణ:	04.08.2017
అభ్యర్థుల ఎంపిక.. గుర్తుల కేటాయింపు:	05.08.2017
ప్రాక్సీ ఓట్ల స్వీకరణ:	సెప్టెంబర్ 11వ తేదీ
ప్రాక్సీ ఓట్ల పరిశీలన:	19.09.2017
ఎన్నికల పోలింగ్:	22.09.2017
పోలింగ్ కేంద్రాలు:	నెల్లూరు జిల్లా రైతులకు
అక్కడి ఏపీసీడ్స్ కార్యాలయం, మిగిలిన అందరికీ శ్రీకాళహస్తి విత్తనాభివృద్ధి సంస్థ	
నామినేషన్ దరఖాస్తులు ఇచ్చే స్థలం:	ఏపీసీడ్స్, శ్రీకాళహస్తి
నామినేషన్ల స్వీకరణ స్థలం :	ఏపీసీడ్స్, విజయవాడ
ఓట్ల లెక్కింపు:	ఏపీసీడ్స్, విజయవాడ
ఓటర్ల సంఖ్య:	23,657

అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

తిరుపతి సిటీ: రాష్ట్రంలో నిలువ నీడలేని అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోందని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ, గృహనిర్మాణ శాఖామంత్రి కాల్వ శ్రీనివాసులు చెప్పారు. శ్రీపద్మావతి అతిథి గృహంలో శనివారం మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాబోయే రెండేళ్లలో 10 లక్షల ఎన్‌టీఆర్ గృహాల నిర్మాణానికి ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఇప్పటికే 1.95 లక్షల ఇళ్లు నిర్మాణపు పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. 2017–18, 19 ఆర్థిక సంవత్సరాలకు రాష్ట్రంలో 4 లక్షల ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. తాజాగా మరో 2.25 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అమోదముద్ర వేసిందన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు త్రిబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి సీఎం అమోదం తెలిపారని, అందుకు ప్రభుత్వ సలహాదారుడు పరకాల ప్రభాకర్ నేతృత్వంలో ఒక కమిటీని నియమించినట్లు తెలిపారు.

ఇన్‌చార్జి ఆర్‌ఐఓగా కృష్ణయ్య



తిరుపతిఎడ్యుకేషన్: ఇంటర్మీడియట్ బోర్డు ఇన్‌చార్జి ప్రాంతీయ పర్యవేక్షణాధికారి (ఆర్‌ఐఓ)గా ఎం.కృష్ణయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆర్‌ఐఓ కె.మునెయ్య మెడికల్ సెలవుపై వెళ్లారు. దీంతో ఈ స్థానంలో కలకడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సి పల్ కృష్ణయ్యను ఇన్‌చార్జి ఆర్‌ఐఓగా నియమిస్తూ శుక్రవారం విద్యాశాఖ కమిషనర్ ఉదయలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో శనివారం ఆయన తిరుపతిలోని ఆర్‌ఐఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఆర్‌ఐఓను డీవీఈఓ విశ్వనాథ నాయక్, ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రవి, జిల్లా అధ్యక్షుడు ఓ.నాగసురేష్, కార్యదర్శి కె.శ్రీధర్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం. రాధకృష్ణయ్య, కోశాధికారి రాజనాల, మహిళాకార్యదర్శి ఎ.హేమలత, రాష్ట్ర కౌన్సిలర్ అపరంజి అభినందనలు తెలిపారు.

మట్టి సాయి గణపతికి విశేష పూజలు



గణపతికి తొలిపూజ చేస్తున్న టీటీడీ మాజీ చైర్మన్ కరుణాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి

తిరుపతిరూరల్: చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో తుమ్మలగుంటలో రాయలసీమలోనే అతి పెద్ద మట్టి సాయిగణపతిని ప్రతిష్ఠించి, విశేష పూజలు చేశారు. శుక్రవారం టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తొలి పూజ చేశారు. 34 అడుగుల ఎత్తు, 25 అడుగుల వెడల్పుతో మట్టి, కొబ్బరి పీచు, చెక్కలతోనే తయారు చేసిన ఈ విగ్రహం అందరినీ ఆకట్టుకుంటోంది. సాయి గణపతి దర్శనం కోసం జిల్లా నలుమూలల నుంచి భక్తులు పోటెత్తారు. భక్తుల రద్దీని బాల వినాయక కమిటీ, కల్యాణవెంకన్న యూత్ సభ్యులు క్యూలను క్రమబద్ధీకరించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

పీఠాధిపతుల తరహాలో సంప్రదాయ పరిరక్షణకు కృషి చేస్తున్న చెవిరెడ్డి

సాయి గణపతికి తొలిపూజ చేసిన భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ, సంప్రదాయాలను కొనసాగిస్తూ, భక్తి భావాలను పెంపొందిస్తున్న స్వాములు, పీఠాధిపతుల తరహాలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సంప్రదాయ పరిరక్షణకు కృషి చేస్తున్నారని కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా 70 వేలకుపైగా మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం ఆదర్శనీయమన్నారు. ఆధ్యాత్మిక ఉత్సవాల నిర్వహణలో తమ్ముడు భాస్కర్ ప్రత్యేకతను చాటుతున్నారన్నారు.

మానవీయ విలువలను పెంపునకే..

చిన్నారుల్లో భక్తిభావం, మానవీయ విలువలు పెంచడానికే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తెలిపారు. అందులో భాగంగానే 5 ఏళ్ల నుంచి 16 ఏళ్ల లోపు చిన్నారులతో కూడిన బాల వి నాయక కమిటీ ఆధ్వర్యంలోనే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రకృతితోపాటు సహజ వనరులను రక్షిం చేందుకు మట్టి వినాయక విగ్రహాలనే ఏర్పాటు చేస్తున్నామన్నారు. సినీ ఆర్ట్ డై రెక్టర్ చిన్నా ఆధ్వర్యంలో 70 మంది సినీ ఆర్ట్ కళాకారులు 16 రోజులు శ్రమించి, 10వేల కిలోల మట్టి, 2వేల కొబ్బరిపీచు, 400 కిలోల చెక్కతో రసాయనాలు లేని, విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు. ముస్లింలు అష్రఫ్, షరీఫ్ భక్తితో సమర్పించిన 1,116 కేజీల లడ్డూని స్వామి మొదటి నైవేద్యంగా సమర్పించినట్లు తెలిపారు. కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ ఈఓ సుబ్బరామి రెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు సుధాకరరెడ్డి, చిన్ని, మల్లం రవి యూత్ నాయకుడు ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి విధుల్లోకి కొత్త అయ్యవార్లు

క్షేత్ర స్థాయిలో బోధనా సమస్యలు

బదిలీకి దరఖాస్తు చేసిన వారు	: 10,264
ఎనిమిదేళ్లు పూర్తి చేసుకుని తప్పనిసరిగా బదిలీ టీచర్లు	: 5,308
రిక్వెస్టు ట్రాన్స్‌ఫర్ టీచర్లు	: 4,956
బదిలీ అయిన టీచర్లు	: 6,752
పూర్వ స్థానాల్లోనే కొనసాగే వారు	: 3,512



మదనపల్లె సిటీ:

బదిలీల ప్రక్రియ పూర్తికావడంతో జిల్లాలో ఆదివారం నుంచి ఉపాధ్యాయులు కొత్త పాఠశాలల్లో చేరనున్నారు. ఈ నేపథ్యంలో పాఠశాలల విద్యార్థులు, టీచర్లకు కొత్తదనం కన్పించనుంది. ఉపాధ్యాయులకు నూతన పాఠశాల, విద్యార్థులకు కొత్త టీచర్లు అనే భావన ఉంటుంది. తద్వారా క్షేత్రస్థాయిలో బోధనా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. పాఠశాలలు పునః ప్రారంభమై రెండు నెలలవుతుండగా కొత్త ఉపాధ్యాయుల తీరు, విద్యార్థుల పరిస్థితి భిన్నంగా ఉంటాయి.

పిల్లలను మానసికంగా సంసిద్ధులను చేయాలి

కొత్త ఉపాధ్యాయులు కావడంతో పిల్లలను మానసికంగా సంసిద్ధులను చేయాలి. వారిలోని మార్పులను గమనించాలి. వారికి అనుగుణంగా పాఠాలు చెప్పాలి. వీరిలో భయం తొలగించి చనువుగా మెలగాలి. విద్యార్థుల్లో కొత్త అయ్యవార్లన్న కొంత బిడియం, భయం ఉంటాయి. మానసికంగా టీచర్లకు దగ్గర కావడానికి విద్యార్థులకు కొంత సమయం పడుతుంది. విద్యార్థుల్లో ఉన్న ఆ భావనను తొలగించడానికి ఉపాధ్యాయులు శ్రమపడాలి.

ఈ విషయాలను గమనించండి..

ఎట్టకేలకు బదిలీల ప్రక్రియ పూర్తయింది. జిల్లాలో వివిధ కేడర్లకు చెందిన 6,752 మంది ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు. ఆదివారం బదిలీ అయిన స్థానాల్లో చేరాల్సి ఉంది. బదిలీ అయిన ఉపాధ్యాయులు అదే మండలంలో చేరితే ఇబ్బంది ఉండదు. ఒక మండలం నుంచి మరో మండలంలో చేరే ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఇప్పటివరకు పనిచేస్తున్న మండలం నుంచి ఎల్‌పీసీ తీసుకోకుంటే ఆగస్టు జీతం పొందలేరు.

ఎల్‌పీసీ వివరాలు కొత్త స్కూల్‌లో యాడింగ్ ఇలా..

ఏపీ ట్రెజరీ వెబ్‌సైట్ ఓపెన్ చేసి కొత్త స్కూల్ కోడ్, పాస్‌వర్డ్ ఎంటర్ చేయాలి. పే బిల్ క్లిక్ చేసి వచ్చిన ట్యాగ్‌ల్లో యాక్సెప్ట్ అని క్లిక్ చేయాలి. మీ ట్రెజరీ ఐడీని క్లిక్ చేస్తే మీ డిటైల్స్ డిస్‌ప్లే అవుతాయి. కింద ఉన్న ట్యాగ్‌లో ట్రెజరీ బిల్ నంబర్ సెలెక్ట్ చేసుకోవాలి. దీనికోసం మీ స్కూల్ జీతాలు చూపే బిల్ రిజిస్టర్‌పై చూస్తే ఉంటుంది. తర్వాత కాలమ్‌లో మీ క్యాడర్ అనగా ఎస్.ఎ,ఎస్‌జీటీ ఏదైతే అది సెలక్ట్ చేసుకోవాలి. మీ ఎల్‌పీసీ రిజిస్ట్రేషన్ క్లిక్ చేస్తే మీ ఎల్‌పీసీ రిజిస్ట్రేషన్ సక్సెస్ ఫుల్ అని వస్తుంది. అప్పుడు ఓకే అయినట్లు గుర్తించాలి.

ఆన్‌లైన్‌లో ఎల్‌పీసీ..

గత బదిలీల వరకు ఎల్‌పీసీలను సంబంధిత డీడీవోలు, మాన్యువల్ విధానంలోనే ఇచ్చేవారు. తాజాగా జరిగిన బదిలీల్లో ఎల్‌పీసీని ఆన్‌లైన్ ద్వారానే పొందాల్సి ఉంది. క్రోమ్‌బ్రౌజర్‌లో డీడీవోఆర్‌ఈక్యూ అని టైప్ చేయగానే స్క్రీన్‌పై ఏపీ సైబర్ ట్రెజరీ అని వస్తుంది. దానిని క్లిక్ చేయగానే ఏపీ ట్రెజరీ వెబ్‌సైట్ ఓపెన్ అవుతుంది. స్క్రీన్‌పై కన్పించే బాక్సుల్లో మీ డీడీవో కోడ్ పాస్‌వర్డ్ నమోదు చేయాలి. కనిపించే బ్యాగుల్లో పేబిల్ అనే కాలంను క్లిక్ చేయాలి. తర్వాత ఎల్‌పీసీ ట్రాన్స్‌ఫర్‌ని క్లిక్ చేయాలి. వచ్చే బాక్సులో మీ ట్రెజరీ ఐడీని క్లిక్ చేస్తే మీ పే డిటైల్స్ అన్నీ వస్తాయి. సరిచూసుకుని క్లిక్ చేయాలి.

ఈ జాగ్రత్తలు తీసుకోవాలి..

ఇతర మండలానికి బదిలీ అయిన వారు డీఈఓ ఆర్డర్‌తో పాటు ఎంఈఓ ఇచ్చిన రిలీవింగ్ ఆర్డర్ల ఫొటోస్టాట్ కాపీలను ప్రస్తుత పాఠశాలలలో ఇవ్వాలి. బదిలీ అయిన ఉపాధ్యాయులు తాము చేరే మండలంలో డీఈఓ, ఎంఈఓ ఆర్డర్స్ ఒరిజనల్ కాపీలతో పాటు రెండుసెట్ల ఫొటోస్టాట్ కాపీలు ఇవ్వాలి. కొత్త పాఠశాలలో చేరిన టీచరు ఎంఈఓ ఇచ్చిన జాయినింగ్ రిపోర్టు ఒరిజనల్ కాపీని పంపాలి.

ఎస్‌ఆర్ తీసుకునే సమయంలో..

బదిలీపై వెళ్లే ఉపాధ్యాయులు ఎల్‌పీసీతో పాటు పూర్వ పాఠశాల, మండల నుంచి ఎస్‌ఆర్ తీసుకుని వెళ్లాల్సి ఉంటుంది. ఎస్‌ఆర్‌లో అన్ని ఎంట్రీలు, వెరిఫికేషన్స్ జరిగాయో లేదో పరిశీలించుకోవాల్సిన బాధ్యత సంబంధిత ఉపాధ్యాయునిపై ఉంటుంది.

ఎస్‌ఆర్‌లో పరిశీలించాల్సిన విషయాలు..

పనిచేసిన కాలానికి సర్వీసు వెరిఫికేషన్ పొందిన ఇంక్రిమెంట్ల ఎంట్రీలు, ఎన్నికల విధులకు హాజరైన సంపాదిత సెలవుల నమోదు, జీఐఎస్ (గ్రూప్ ఇన్సూరెన్సు)వివరాలు, రిలీవింగ్ నమోదు, ఏడాదిగా పొందే సంపాదిత సెలవుల అప్‌డేట్. ఎంఈఓ, జీహెచ్ఎం సంతకాలు ఎస్‌ఆర్‌లో సరిచూసుకోవాలి. వేసవి సెలవుల్లో పొందిన శిక్షణ కాలానికి సంబంధించిన ఎంట్రీలు చూసుకోవాలి.

29న కవి సమ్మేళనం

తిరుపతి కల్చరల్: మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీకాళహస్తి తెలుగు శాఖ–ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈనెల 29న కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఈతరం కవితా వేదిక ప్రధాన కార్యదర్శి ఆచార్య ఎస్టీడీ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకులు, కవులు, సాహితీ అభిమానులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

టీడీపీ హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తోంది

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



కేవీపల్లె : టీడీపీ ప్రభుత్వం హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తోందని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆరోపించారు. నంద్యాలలో టీడీపీ నేత అభిరుచి మధు వైఎస్సార్ సీపీ నేత శిల్పా చక్రపాణిరెడ్డిపై హత్యాయత్నం చేసినా పోలీసులు అరెస్ట్ చేయకపోవడమే దీనికి నిదర్శనమని అన్నారు. మండలంలోని అడవిపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మధు వేట కొడవలితో వీరంగం చేసినా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించడం దారుణమన్నారు. దౌర్జన్యానికి పాల్పడిన టీడీపీ నేతలపై చర్యలు తీసుకోకపోగా వైఎస్సార్‌సీపీ నేతలపై కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఉప ఎన్నికల్లో ఓటమి భయంతోనే టీడీపీ ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని, ఎన్ని కుతంత్రాలు చేస్తున్నా వైఎస్సార్ సీపీ విజయాన్ని అడ్డుకోలేరని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంకుశ పాలనను ప్రజలందరూ గమనిస్తున్నారని, నంద్యాలలో టీడీపీకి ఓటు వేయలేదని మహిళలపై దాడి చేసి కొట్టడం దారుణమని అన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు జి.జయరామచంద్రయ్య, ఎంపీటీసీ సభ్యుడు పాపయ్య, నేతలు సీకే.ఎర్రమరెడ్డి, సిరి, వెంకట్రమణనాయుడు పాల్గొన్నారు.

అందరి ఆరాధ్యదైవం అంబేడ్కర్



ఇందిరా కాలనీ వద్ద అంబేడ్కర్ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నారాయణస్వామి

కార్వేటినగరం: అందరి ఆరాధ్య దైవం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, గంగాధరనెల్లూరు ఎమ్మెల్యే నారాయణస్వామి అన్నారు. మండల పరిధిలోని ఆర్కేవీబీపేట పంచాయతీ ఇందిరాకాలనీ వద్ద యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ పతాకావిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా వచ్చారు. పతాకావిష్కరణ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందువులకు భగవద్గీత, ముస్లింలకు ఖురాన్, క్రిస్టియన్లకు బైబిల్ ఎంత పవిత్రమైందో అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం కూడా అంతటి పవిత్రమైందని పేర్కొన్నారు. దళితులు ఆర్థికంగా ఎదగడానికి రాజ్యాంగంలో ప్రత్యేక చట్టాలను రూపొందించారని గుర్తు చేశారు. ప్రతి పేదవాడికీ విద్య, భూమి, ఇల్లు ఉన్నప్పుడే పేదరికాన్ని నిర్మూలించవచ్చన్నారు. విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలనే లక్ష్యంతోనే వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల్లో అమ్మఒడి కార్యక్రమాన్ని ప్రకటించారని అన్నారు. దళితులు ఉన్నత చదువులు అభ్యసించినపుడే జాతిని తక్కువ చూపు చూస్తున్న మంత్రి ఆదినారాయణరెడ్డి లాంటి వారికి బుద్ధి చెప్పవచ్చన్నారు. ఇందిరాకాలనీ యువత మాట్లాడుతూ వచ్చే అంబేడ్కర్ జయంతి లోపు భారీ విగ్రహం ఏర్పాటుకు సన్నాహాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు లోకనాథరెడ్డి, ఎస్.రామూర్తిరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి గోపీనాథ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తే ఉచితంగా ఇళ్లు

- పేదలు రూపాయి చెల్లించక్కర్లేదు
- ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి



భూమిపూజలో ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, సబ్ కలెక్టర్ వెట్రిసెల్వి

మదనపల్లె రూరల్ : వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తే రూపాయి చెల్లించకుండా పేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి చెప్పారు. శనివారం కోళ్లబైలు పంచాయతీలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా జరుగుతున్న జీప్లస్3 అపార్ట్‌మెంట్ నిర్మాణం భూమి పూజ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ హౌసింగ్ ఫర్ ఆల్ పథకం పేదలపై మోయలేని భారాన్ని మోపుతోందన్నారు. యూనిట్ ధర రూ.6 లక్షలుగా నిర్ణయించి, ప్రభుత్వ సబ్సిడీ పోను మిగిలిన పైకం రూ.మూడు లక్షలు కంతులవారీ చెల్లించాలంటే పేదలకు ఎలా వీలవుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వమే యూనిట్ ధరను భరించి, పేదలకు ఇళ్లు నిర్మించి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. కోళ్లబైలు పంచాయతీలోని ఇందిరమ్మ కాలనీలలో ఎంపీ నిధులతో అభివృద్ధి పనులు చేశామన్నారు. చైర్మన్ శివప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఇళ్లు ఇవ్వాలనే సదుద్దేశంతో కోళ్లబైలు పంచాయతీలో 26.49 ఎకరాలలో 3,773 ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నట్లు చెప్పారు. కోళ్లబైలు సర్పంచ్ మహేష్, వైస్ చైర్మన్ భవానీప్రసాద్, బీజేపీ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, గంగారపు రాందాస్ చౌదరి పాల్గొన్నారు.

WANTED
Receptionist (Female)
Faculty to teach MS-Office Tally, C, C++, Java, Spoken English (Female)
Lady warden for Ladies Hostel
PACE COMPUTER EDUCATION
Near Raghava Theater, CHITTOOR
Cell: 9182141749, 7680053614

డ్రైవర్లు కావలెను
హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కల్గిన డ్రైవర్లు కావలెను.
SIBAR AUTO PARTS
D4&D5, Industrial Estate, Renigunta Road, TIRUPATI.
9949046109

WANTED
నూతనంగా ప్రారంభించిన PHR Housing లో చేరండి ప్రతినెల మంచి జీతం + ఇన్సెంటివ్స్ మరియు 25000 నుండి 75000 వరకు సంపాదించుకొనే అవకాశం.
Target Reach అయినవారికి కారు, బైక్, ల్యాప్‌టాప్ గెలుపొందే సువర్ణ అవకాశం
GM + AGM = 15,000 to 25,000
Marketing Executive, Marketing Manager = 6,000 to 12,000 (Bus pass Free)
Receptionist (Age 22-40) Telecallers కావలెను
Rtd ఎంప్లాయిస్‌కు సువర్ణ అవకాశం 50 వేలు నుంచి 1 లక్ష వరకు ఆదాయం
8978868625, 8978868642

WANTED
TEAM LEADERS (Male)
Q : Degree / MBA (Marketing)
Exp : Min.1 Yr., Two Wheeler must
SALES EXECUTIVES (Male)
Q : Any Degree, Freshers can also attend Two Wheeler must
TELE CALLERS (Female)
Q : Inter / Degree
Contact Immediately airtel
R.R.ENTERPRISES
Prakasam Road, Tirupati
Cell : 9963789999, 9618411345
KALYANI ADS

WANTED
Manager – (F)
Hair Stylist – (M/F)
Makeup Artist – (F)
అనుభవంకలవారికి ప్రాధాన్యత
Select అయిన వారికి LAKMÉ వారిచే Training ఇవ్వబడును.
Contact: 9866024271
LAKMÉ SALON
Hanuman Towers, C.T.M. Road, Madanapalli

మట్టి వినాయకునికి పట్టా

- ‘సాక్షి’ పిలుపునకు విశేష స్పందన
- వెల్లువెత్తిన ఏకదంతునితో సెల్ఫీలు

‘సాక్షి’ పిలుపునకు భక్తులు స్పందించారు. మట్టి వినాయకునికి జేజేలు పలికారు. తమ ఇం పూజించారు. పర్యావరణానికి తమ వంతు చేయూతనందించారు. మట్టి విగ్రహాలతో సెల్ ప్రచురిస్తుంది. ఉత్సవాలు ముగిశాక ఈ చిత్రాలను పంపిన వారిలో ముగ్గురిని లక్కీడిప్ ద సాక్షి అందించనుంది



ఎన్.తన్మయి, శ్రీకృష్ణనగర్, ఎంఆర్ పల్లె, తిరుపతి



పి.ఉపేంద్ర, క్రాంతినగర్, జీవకోన



రాహుల్, కొర్లగుంట, మూర్తినగర్, తిరుపతి



భరత్‌రెడ్డి, పాకాల



వినాయక చవితి సందర్భంగా తిరుపతిలోని తన నివాసంలో పూజలు నిర్వహిస్తున్న హసితారెడ్డి



వినాయక చవితి సందర్భంగా మదనపల్లె లోని తన నివాసంలో మట్టి గణపతితో కలిసి సెల్ఫీ దిగిన పి.వసుధ



పల్లవి, తిరుపతి



టి.మునిరత్నం, తిరుపతి



సారికారెడ్డి, మదనపల్లె



డా.ఎస్.శ్రీనివాసరెడ్డి, డెప్యూటీ తహసీల్దార్, తిరుపతి



కిషోర్‌కుమార్, గుడిపాల మండలం, చిత్తూరు



ఎ.ఎన్. పార్థిబన్, రాజాజి స్ట్రీట్, పుత్తూరు



సులోచన, గోనుమాకులపల్లె, చిత్తూ



కె.జ్యోతీశ్వరన్, సుందరయ్య వీధి, చిత్తూరు



హెచ్.మోహన్‌కృష్ణ, బజార్ వీధి, శ్రీకాళహస్తి



సి.రాఘవన్, కొండల చెరువు, నారాయణవనం,



కె.వినీలారెడ్డి, కొర్లగుంట, మారుతీ



రవీంద్రరెడ్డి, పాకాల



కె.రితిక, పీలేరు



ఎస్.బాలచంద్రరావు, తిరుపతి



డిల్లీప్రసాద్, తిరుచానూరు, తిరుపతి



వి.వి.సుధీర్‌సిద్ధార్థ, శివజ్యోతినగర్

...భిషేకం

...ట మట్టి ప్రతిమలను ప్రతిష్ఠించి
...ఫ్ఫీ దిగి ఫొటోలు పంపారు. వీటిని 'సాక్షి'
...ద్వారా ఎంపిక చేసి నగదు బహుమతులను



వినాయక చవితి సందర్భంగా మదనపల్లెలోని ఆర్‌ఆర్‌ఎన్ కాలనీలో మట్టి గణనాథుడితో కలిసి సెల్ఫీ దిగిన ఎస్.సునీత



పర్యావరణాన్ని కాపాడాలనే సదుద్దేశంతో మట్టిగణపతికి పూజలు చేస్తున్న చిత్తూరుకు చెందిన ఆర్.మోహన్.



కె.గజేంద్రన్, చిత్తూరు



టి.హరిప్రియ, గిరింపేట, చిత్తూరు



కె.నవీన్‌రాజు, గిరింపేట



రేణిగుంటలోని తన నివాసంలో మట్టి వినాయకుడికి పూజ చేస్తున్న సిద్ధారెడ్డి



కె.రమాదేవి, కొర్లగుంట, తిరుపతి



...రు



కావ్యశ్రీ, ఆర్‌సీ రోడ్డు, మౌర్యాస్ మాన్సన్, తిరుపతి



వి.దీపిక, వసంతపురం విలేజ్, చిత్తూరు



...నగర్, తిరుపతి



జి.వి.రమేష్‌బాబు, తిరుచానూరు



ఎస్.జోషిత సాయి, తిరుపతి



మీ వీధిలో లేదా ఇంటిలో మట్టి విగ్రహంతో సెల్ఫీ తీసి 9705347806 నెంబరుకు వాట్సప్ ద్వారా పంపండి. సాక్షి.. కేఆర్ ఆస్పత్రి అందించే బహుమతిని గెలుచుకోండి.. ..ఎంపిక చేసిన చిత్రాన్ని సాక్షి ప్రచురిస్తుంది. మీ చిరునామా..మొబైల్ నెంబరు తప్పని సరిగా తెలియజేయండి. గణపతి ఉత్సవాలనంతరం లక్కీ డిప్ ద్వారా డ్రా తీస్తాం..ముగ్గురు విజేతలకు ఈ నగదును అందిస్తాం..

మన మతం.. పర్యావరణ హితం



VEHICLES FOR SALE

■ Murali Cars:I 20-13,11,Swift-13,11,10, 09,DIZAIR-10,Vista-12,11,10, EECO-12, 11, ALTO-08,Boloro-12, Indigo CS-09,08,Maruti 800-08,05. 0877-2239079, 9849244563. [T-845784]



ADMISSIONS

■ అను (VOC) జూనియర్ కాలేజ్, టాఫే బిల్డింగ్ RGT రోడ్డు, తిరుపతి లో10thపాస్/ఇంటర్ ఫెయిల్ విద్యార్థులకు MPHW(F) నర్సింగ్, MLT, కంప్యూటర్ సైన్స్, హోటల్ మేనేజ్‌మెంట్, ఫిజియోథెరఫి కోర్సుల కు స్పాట్ అడ్మిషన్స్,9440511697, 0877-2239569. [T-5242]

■ ఒకే సం॥లో 10th, Inter, Degree, Y/W/ B.Tech, Dip, M.Tech, B.Ed, M.Ed, M.Phil, Ph.d,UGC University-Authorised. Study Cum Exam Center- SBI- Tirupati, 7671012678. [T-2702]

COMPUTER EDUCATION

■ Job Oriented Java Course Free Demo in Aces Tech, Tirupati. Only 10 Members per batch. Register by Calling 8977615145. [T-845933]

DIRECT FINAL YEAR

■ B.A, B.Com, B.LiSc, B.Sc, M.A, M.Com, M.Sc, B.Tech, M.Tech URE Trust, Indian Bank Backside, Bairagipatteda, Tirupati, 7661000079, 09282228679. [T-2676]

■ Join direct final year & complete your course for Discontinued Students only $10^{th}/12^{th}$ All Degree, DiP, B.Tech - UGC Universitys. ✆ 9600037090, 9885534311. [T-87]

DISTANCE EDUCATION

■ X or Inter Fail or Pass లేదా 18 సం॥లు నిండిన వారు రాయలసీమ యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Com (Com. Apli), BBM చేసుకొనే ఆఖరి అవకాశం Exams in Jan/Feb R.S.Hari, TPT ✆ 9247335670 [T-412]

HOME TUITION

■ Mathematics in Tirupathi Special care with strong basis in Maths for 6th to 10th (State, CBSE,IIT),Inter,Diploma better guidenceTution at your home. 8341734085, 8919686116. [T-863256]

■ 17 Years Experienced M/F Home Tutors are available to teach 1st to 10th Class all Subject (State, CBSE, IIT) at your Home. 8074917792, 9292200261. [T-4060]

ONE SITTING

■ 10th/Inter Fail? 21yrs Direct Degree (BA,B.Com,B.Sc),Ag B.Sc,B.Tech, Diploma with Regular campus student Exams: Oct17, Education World, TPT, 9515439659. [T-4084]



PACKERS & MOVERS

■ SK Road Ways, Packers & Movers (Any where India Door to Door Delivery) Local House Shifting Rs.3000/- SKS. ✆ 99633 04176. [T-2272]



CONSULTANCY

■ ఖాళీ ఇంటిస్థలములు మరియు పాత ఇండ్ల ని సైతం నిర్మూలించి Joint Venture ద్వారా నూతనముగానిర్మించి ఇవ్వబడును. జ్యోతి బిల్డర్స్,తిరుపతి, ✆9989042233. [T-2176]

FLAT FOR SALE

■ తిరుపతి కేశవాయనగుంట సత్యసాయిబాబా గుడి దగ్గర GMR Residency (New) నందు 2 BHK & 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కల వు. సంప్ర: 7382183100, 9900041111. [T-863266]

■ తిరుపతి ఆంధ్రాబ్యాంకు కాలని SS Paradise నందు Flat No.303,నార్త్ ఫేసింగ్ 1258 Sqft అమ్మబడును.& 503 నార్త్ ఫేసింగ్ బాడుగకు ఇవ్వబడును. ✆ 9701662345. [T-2238]

■ తిరుపతి-రేణిగుంట రోడ్డు నందు R.K.Hundai Showroom వెనుక ప్రదీప్తి రెసి డెన్సీలో 2 & 3 BHK Flats 5th Floor నందు అమ్మకమునకు కలవు. ✆ 96524 30332. [T-71]

■ తిరుపతి D.R.మహల్ రోడ్డు దగ్గర గ్రీన్ పార్క్ అపార్ట్‌మెంట్ నందు Block No:6, Flat No.203 Wood Work తో ఉత్తర ముఖంగల 1250 Sft గల త్రిబుల్ బెడ్‌రూం House అమ్మబడును. ✆ 9393620304. [T-77]

■ తిరుపతి:తిరుచానూరు రోడ్డులోని మాయా బజార్ ప్రక్కన శ్రీసాయి శ్రీనివాసం రెసిడెన్సి నందు 3BHK,E/F.1650 sft. Flat for sale.✆ 9177135517,9440127028 [C-860768]

■ తిరుపతి:తిరుచానూరు రోడ్డులోని మాయాబజార్ ప్రక్కన సాయి శ్రీనివాసా టవర్స్ లో 2BHK, E/F. 1200 sft. Pent House. ✆ 9177135517,9440127028 [C-860769]

HOUSE FOR SALE

■ తిరుపతి అవిలాలలో నూతన భవన ము స్కూల్, కాలేజి, హాస్టల్, ఆఫీసులకు అనువుగా వున్నది అమ్మబడును. సంప్ర దించండి సెల్: 9505525225. [T-845985]

■ తిరుచానూరు, వసుందరనగర్ ప్లాట్ నెం.4 డి.నెం.1-50/39/54, SVP కాలనీ 50 అం॥ల లో 33 అం॥ బిల్డింగ్, కార్ పార్కింగ్‌తో అమ్మబ డును. సెల్: 9440879160, 9515729410. [T-5251]

■ చిత్తూరు,పలమనేరు రోడ్‌లో ఇండియన్ స్కూల్ దగ్గర, ఈస్ట్ ఫేసింగ్ గల పాత ఇల్లు అమ్మబడును. Only Site Cost 1550 Sft, Price Negotiable, ✆ 8688884157. [T-2626]

LAND FOR SALE

■ చిత్తూరు జిల్లా కుప్పం మండలం వయా రామ కుప్పం ఆరమణి పెంట గ్రామంలో 19,000 బ్రాయిలర్ కోళ్ళఫారం మరియు 15,000 పాత సీమ పెంకులు, లేబర్ రూము, బావి కరెంటుతో సహా 2 ఎకరాలు పైబడిన భూమి అమ్మకమున కు కలదు.08807716086, 08248493716. [T-845530]

■ తిరుపతి రూరల్, కుంట్రపాకం గ్రామం నందు (తిరుపతి బస్టాండ్ 5కి.మీ దూరంలో) రోడ్డు ప్రక్క నే 3ఎ.ల 4 సెంట్లు వ్యవసాయ భూమి అమ్మకము నకు కలదు. ఎకరా 1 కోటి @ 99890 42233. [T-2175]

■ కర్నూలు జిల్లా, ఓర్వకల్లు (మం.) శకునాల గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్‌కు ఆనుకుని వున్న 7 ఎకరాల 4 సెంట్లు అగ్రికల్చర్ ల్యాండ్ (నల్లరేగడి), సోలార్‌పవర్ ప్లాంట్‌కు, ఎయిర్‌పోర్ట్‌కు మధ్యలో 7 ఎకరాల అగ్రికల్చర్ ల్యాండ్ (నల్లరేగడి) అమ్మబడును. 77991 70419. [L-598116]

LEASE

■ తిరుపతి,శ్రీనివాసపురంలోG+2బిల్డింగ్ GF పార్కింగ్,1STఫ్లోర్ 2600 sft 2ndఫ్లోర్ 2600sft స్కూల్స్‌కు,ఆఫీసులకు,క్లీనిక్‌లకు లీజుకు ఇవ్వబడును.సంప్ర: 9550906994 [C-884996]

PLOT FOR SALE

■ తిరుపతి ఎయిర్‌పోర్టు కు సమీపంలో మొబైల్ అండ్ ఎలక్ట్రానిక్ హబ్‌కు చేరువలో వేగంగా అభి వృద్ధి చెందుతున్న ప్రాంతంలో తుడా అప్రూవ్డ్ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. 8790196650. [T-863268]

■ చిత్తూరు నగరం బస్టాండుకి 2 కి.మీ లోపల అప్రూవ్డ్ & నాన్ అప్రూవ్డ్ ప్లాట్లు 1200 అడుగుల నుండి మరియు 1 ఎకరం, 2 ఎకరముల స్థలము లు అమ్మకమునకు కలవు. ✆ 9030247061. [T-863169]

■ తిరుపతికి 7కి.మీ దూరంలో చిగురువాడ వద్ద టే కు మొక్కలు, నిమ్మచెట్లు ఉన్న ఇండ్ల దగ్గర తక్షణం గృహ నిర్మాణంకు అనువుగా తూర్పువీధి పోటుగల 27 అం. ప్లాటు అమ్మబడును.✆ 7288020496. [T-863278]

■ తిరుపతి-చెన్నై హైవే గాజుల మండ్యం దగ్గర డాలర్స్ కాలని వెంచర్ నందు East, North Facing ప్లాట్లు అమ్మబడు ను. సంప్రదించండి సెల్: 8885808444. [T-863307]

■ M.M.Homes & Developers వారి తిరు పతి రాయలచెరువు రోడ్డు Tuda అప్రూవల్ కలిగిన లీలాకృష్ణ గార్డెన్స్‌లో Plots అమ్మకము నకు కలవు.స్పాట్ రిజిస్ట్రేన్ బ్యాంక్ లోన్ సౌక ర్యం కలదు. 9885188510, 9032875777. [T-2234]

■ తిరుపతి IIT,IISER, హైవీకి ఆనుకొని పూర్తిగా అభివృద్ధి పరచిన, తక్షణమే ఇల్లు కట్టుకొనుటకు అనువైన అప్రూవ్డ్ ప్లాట్లు తక్కువ ధరకే. 98480 24768. [T-4080]

■ తిరుపతి-శ్రీకాళహస్తి రోడ్డుకు శ్రీ ఇంజనీరింగ్ కాలేజ్ దగ్గర తుడా అప్రూవల్ ప్లాట్లు అం. రూ. 32,000/- వెంకటగిరి రోడ్డు వాంపల్లి-బీమవరం దగ్గరDTCPఅప్రూవల్ ప్లాట్లుఅం. రూ.12,000/- స్పాట్ రిజిస్ట్రేషన్,10%డిస్కౌంట్.9705484242. [T-2251]

■ అమరావతి రాజధానికి 5 కి.మీ. దగ్గరలో 500 గజాలు అమ్మబడును. అమరావతి టు గుంటూరు హైవే ప్రక్కన తుళ్ళూరు, తాటికొండ దగ్గర గృహ నిర్మాణానికి అనువైన ప్లాటు. ✆ 94915 86009 [B-599164]

TOLET

■ తిరుపతిలో ఇండ్లు, ఆఫీసులు, గోడౌన్ లు, షాపులు, గెస్ట్‌హౌస్‌లు బాడుగకు కావాల్సినవారు,ఇవ్వదలచినవారు సంప్ర: బ్రిడ్జి కన్సెల్టెన్సీ,తిరుపతి, 9949906584. [T-845982]

■ చిత్తూరు కట్టమంచి రెడ్డి&రెడ్డి కాలనీలో 1stఫ్లోర్ నందు 40x60బెడ్‌రూం హౌస్ అన్ని వసతులు కార్‌పార్కింగ్ సౌకర్యము గల ఇల్లు బాడుగకు ఇవ్వబడును. ✆ 8985661415. [T-845538]

■ తిరుపతిలో రెడ్డి & రెడ్డి కాలనీలో V.V. ప్లాజా నందు నెం. 308 Double Bedroom North Face గల ఇల్లు బాడుగకు ఇవ్వబడు ను. సంప్రదించండి సెల్: 8885599221. [T-845812]

■ తిరుపతి లీలామహల్ సర్కిల్ రాయల్ వీధిలో డబుల్ బెడ్‌రూం ఇల్లు ఆఫీస్/ బ్యాచులర్స్‌కు బాడుగకు ఇవ్వబడును. సెల్: 7981914959, 9703913050. [T-863305]

■ At Bairagipatteda, Tirupati, 2 BHK @ 7,500/ Month, 1000 Sqft, Godown @ 12,000/ Month, Petty Shop @ 4,000/ Month, Landlord Mobile: 8801521525. [T-97]

■ తిరుపతి నుంచి 6 కి.మీ పెరుమాళ్ళపల్లి, చం ద్రగిరి రోడ్డు ఈస్ట్ ఫేసింగ్, 2 బెడ్‌రూం హౌస్, 2 ఇల్లులు బాడుగకు కలదు. బోర్, 24 గం. వా టర్, కార్ పార్కింగ్ కలదు.✆ 9989354084. [T-2274]

■ గాంధీపురం, పద్మావతి మహిళా యూని వర్సిటీ దగ్గర, తిరుపతి నందు 2000 Sqft ఆఫీసులకు, గోడౌన్‌కు బాడుగకు ఇవ్వబ డును. ✆ 9440728879, 9502207603. [T-5583]

WANTED

■ భూమి కావలెను. చిత్తూరు కార్పొరేషన్ లో 2-3 కి.మీ దూరంలో 10 ఎ.ల భూమి అగ్రి/నాన్ అగ్రికల్చరల్ గానీ, ఇళ్ళకోసం కావలెను.7386870440, 7386999417. [T-845875]



కంప్యూటర్లు-ల్యాప్‌టాప్స్

■ కొత్త కంప్యూటర్లు(పాత ధరలకే). సెకండ్స్ కంప్యూటర్లు, ల్యాప్‌టాప్స్ 8వేల నుండి కలవు. (3నెలల వారంటితో),పాతవి అప్‌గ్రేడ్, ఎక్స్ఛేంజి బిల్లుంటే కొనబడును. ఉద్యోగస్తులకు 50% ఇన్ స్టాల్‌మెంట్స్, S.V.కంప్యూటర్స్: 7396755495. (కొత్త కంప్యూటర్లు కొన్న వారికి హెల్మెట్ ఫ్రీ) [T-5540]



ASTROLOGY



■ ఈశ్వరి జ్యోతిర్వాస్తు కేంద్రం. లక్షజాతకాల పరి సోధనా సంస్థ, Since:1996 మీ ఇంటి వాస్తు మరి యు మీ సమస్యలకు చక్కటి పరిష్కారము, పుట్టినతే ది లేని వారికి కూడా చెప్పబడును.9848206616. [T-863269]

BUSINESS SERVICES



BUSINESS OFFER

■ పుట్టగొడుగుల పెంపకం ద్వారా ఇంటిలో గంట పనిచేస్తూ అధిక ఆదాయం. శిక్షణ ఇచ్చి పుట్టగొడుగులు మేమే కొంటాం మష్రూమ్ విత్తనాలు(స్పాన్) లభించును. నోట్ : పంక్షన్లకు, మష్రూమ్ సప్లైయ్ చేయబ డును.మష్రూమ్స్ అమ్ముటకు డీలర్స్ కావలెను.సంప్ర: 9966158007 [C-617201]

■ శ్రీ మాధా క్యాండిల్స్ రోజుకు ఆదాయం రూ॥ 2700 సంపాదించుకోవచ్చు. ముడి సరుకు మేమే ఇస్తాం. బై బ్యాక్ మేమే కొంటాం. నో చా ర్జెస్ సంప్ర: 7550173997, 7550173998 [C-852033]

■ నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి - 91339 44326 & 91339 39826. [R-169]

MARRIAGE SERVICES



MARRIAGE CONSULTANCY

■ అన్ని కులముల వారికి వివాహ సంబంధములు కుదర్చబడును. ఫోటో, వివరాలతో సంప్ర:S.V.మ్యారే జి లింక్స్, తిరుపతి. 8331857429 (W) , 9491317409,svmlinks@gmail.com [T-5131]

TOURS & TRAVELS



యాత్రా స్పెషల్

■ తేది 2/9 గోవాటూర్ 3రో.4,500/-, 10/9, 14/9,18/9 కావేరి పుష్కరాలు 3రో. 3,500/- (త మిళనాడు), 18/9 కావేరిపుష్కరాలు5రో. 5,000/- (కర్ణాటక). InfiTurism, Tirupati, 7730810126. [T-845989]

■ రామ్మూర్తి యాత్రా స్పెషల్! కావేరి పుష్కరా ల ప్రత్యేక యాత్ర. 11&14.09.2017 2రోజు లు యాత్ర రూ.1550, శ్రీరంగం, చిదంబరం, కుంబకోణం.9441891921, 93962 43700. [T-2232]



■ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.Pay tm e Kyc అకౌంట్స్ Open చేయుటకు ఉత్సాహ వంతులైన యువతీ,యువకులు కావలె ను. సంప్రదించండి: 9491478203. [T-845983]

■ **Wanted** receptionist in Computer Institute on Urgent basis Contact: 9030352525 [T-823191]

■ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో పర్మినెంట్ ఉద్యోగాలు కలవు. Fixed Salary, Bonus, PF, ESI కలవు. Q: Inter, Age: 23 yrs Above, Cont: 9989866930 [T-845988]


■ Jobs in MNC Company . VRS/ Retired Employs from State Govt. and Central Govt. can apply only. Contact Cell: 8639326299. [T-845927]

■ Computer Operator and Sales Men (or) Women Required Contact: Madhuri Silver Palace,Srikalahasti, ✆ 9951338666, 08578-221295. [T-863015]

■ శ్రీకాళహస్తి శ్రీరామ్ చిట్స్ ఆఫీస్ నందు పనిచే యుటకు ఏదైనా డిగ్రీ కల్గిన యువతీ/యువకు లు కావలెను. వయోపరిమితి 27సం. ఆకర్షణీయ మైన జీతంకలదు. 9000883235, 9032083923. [T-863016]

■ తిరుపతి నవ్య డిజిటల్స్ నందు పనిచే యుటకు Photoshop, Premier, After Effects, Multimedia తెలిసిన లేడీస్ కావలె ను. సంప్ర:9014488879, 9848088878. [T-863306]

సాక్షి సండే క్లాసిఫైడ్స్



- అద్దెకు
- అమ్మకం
- రియల్ ఎస్టేట్
- ఫర్నీచర్స్
- ఆటోమొబైల్స్
- కంప్యూటర్స్
- సర్వీసెస్
- కావలెను

ప్రకటన గోరంత ! స్పందన కొండంత !!

❖ చిత్తూరు జిల్లా: రూ. 280/- (4 లైన్లు) ❖ అదనపు లైను: రూ. 80/-

❖ బాక్స్ నెంబర్ చార్జీలు: రూ.15/- మాత్రమే

ప్రతి 3 ప్రకటనలకు 1 ప్రకటన ఉచితం తిరుపతి: 9440166091

యూనిట్ ఆఫీస్: పాత ఎయిర్‌పోర్ట్ రోడ్డు, చెన్నై హైవే, రేణిగుంట, తిరుపతి

ఫోన్: 0877-2274289, 2275378

మిగతా క్లాసిఫైడ్స్ 11వ పేజీలో

■ శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ Eye & Dental క్లినిక్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ & Assistant in Clinic Posts కలవు. Cont: Near D.Mart, Airbypass Road,Tirupati, ✆ 8500136697. [T-845725]

■తిరుపతి, చిత్తూరుజిల్లా నందు కాంట్రాక్ట్ Out Soursing Department Jobs కొరకు సంప్రదించండి : Sri Surya Services, Cell: 73290 64347. [T-2241]

■ MNC Company Jobs in Tirupati Retd & VRS from Central & State Govt. Employees any can apply. Contact Cell: 9642881535. [T-2246]

■ బెంగుళూరు, Hyd, చెన్నై నందు ప్రముఖ MNC కంపెనీలలో MBA, MCA, B.Tech,M.Tech,Diploma, ITI వారికి జాబ్స్‌కలవు.✆ 7093976549. [T-2679]

■ నెల్లూరు, హైద్రాబాద్ వృద్ధుల ఆశ్రమంలో పనిచేయుటకు ఆయాలు, నర్సులు, వార్డ్ బాయ్స్, భార్యభర్తలు కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర : 95424 45666. [NA-7130]

■ తిరుపతిలో పేపర్ రోల్స్ తయారు చేసే కంపెనీలో పనిచేయుటకు బాయ్స్ కావలెను. వయస్సు: 25 సం॥లోపు, అరుణచల పేపర్ రోల్స్, బేరివీధి, తిరుపతి ✆ 9989264478. [T-5244]

■ Delivery Boys for Cordial Couriers Take Home: Rs.12000/- - Rs.15000/- *T&C Including Allowances & Incentives, Requirment: Bike, Driving Licence, Smart Phone ✆ 8096977706 [T-2980]

■ చిత్తూరు జిల్లా మహల్ BSA హాస్పిటల్ నందు పనిచేయుటకు నర్సులు కావలెను. అనుభవము కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సెల్: 9440449625 [T-2981]

■ చిత్తూరు జిల్లా కలకడ పట్టణంలో బ్యాంకు నందు నైట్ వాచ్‌మెన్‌గా పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్ అర్జంటుగా కావలెను. రోజుకి 8 గం॥ డ్యూటీ సెల్: 9182049063 [T-5243]

■ Meat and Eat Family Restuarant నందు పనిచేయుటకు Inter చదివిన అమ్మాయిలు /అబ్బాయిలు కావలెను. Sal: 7 to 10,000 . ✆ 9963747404. [T-5237]

■ ప్రముఖ ఛానల్‌కు Anchor's(F) ఆఫీస్ బాయ్, మార్కెటింగ్ స్టాఫ్, న్యూస్ రీడర్స్ కావలెను. Fresher's కు ట్రైనింగ్ ఇవ్వబడును. ✆ 9704674667, 9393608964. [T-2270]

■ **Wanted** M.Sc & B.Sc Nursing Faculty. Attractive Salary, Food & Accommodation Free. Tpt. Cell: 9701893939, 7207273333 [T-5249]

■ ఫోటో స్టూడియో, తిరుపతిలో పనిచేయుటకు 18-20 సం॥ మధ్య ఉత్సాహవంతులైన అమ్మాయిలు / అబ్బాయిలు కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 9701425835. [T-5256]

■ హెవీ లైసెన్స్ కల్గిన డ్రైవర్లు & క్లీనర్లు కావలెను. షాపులో పనిచేయుటకు వర్కర్లు కావలెను. తిరుపతి వారికి ప్రాధాన్యత. సంప్రదించండి : 9948465882. [T-5257]

■HYD 5Star Hotelsలో ఫిలింయాక్టర్ & VIP పార్టీకి క్యాటరింగ్ బాయ్స్, హె॥కా॥. వ॥ 18- 30 రూం +మీల్స్‌ఫ్రీ,జీ:12-14,500.సాత్విక(ఎ)ప్రైజెస్,రె॥మె॥ బజార్,సి॥బాద్ .8187842675/7702136573 [H-691553]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్స్ నందు పనిచేయుటకు Tallyలో అనుభవం కల్గిన అకౌంటెంట్ కావలెను. & మార్కెటింగ్ చేయుటకు Sr. మార్కెటింగ్ మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్, డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ కావలెను. ✆ 95810 24968. [T-2271]

■ తిరుపతిలో పనిచేయుటకు 4 వీలర్ లైసెన్స్, అనుభవం ఉన్న డ్రైవర్ కావలెను. తిరుపతి వారు మాత్రమే అర్హులు. సెల్: 9032281045 [T-5252]

■ ప్రముఖ మెడికల్ డిస్ట్రిబ్యూటర్ నందు పనిచేయుటకు బాయ్స్ కావలెను.సంప్రదించండి: సాయి పవిత్ర మెడికల్స్, పెద్ద కాపువీధి, తిరుపతి,సెల్:93920 52555. [T-2275]

■ Wanted Typist (Girls Only) , Nursing and OT Staff, Shanvi Diagnostics. Besides Chandana Ramesh Shopping Mall, Bhavani Nagar, TPT, 9642495761, 9392260006. [T-5230]

■ తిరుపతిలో పనిచేయడానికి సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్ స్టాఫ్ మగవారు కావలెను. జీతం:6,000, 6,500, 7,000, Age: 18-45సం.లు.✆ 9032224442. [T-4090]

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు Field Officers, ASO, Security Guards స్త్రీ / పురుషులు కావలెను. మంచిజీతం, PF+ESI, భోజన వసతి కల్పించబడును. 9052504163. [T-2703]

■ తిరుపతి, చంద్రగిరి రోడ్డు, విద్యానగర్ కాలని, కూరపాటి పెట్రోల్ బంక్‌నందు పనిచేయుటకు పంప్ బాయ్స్, పంప్ క్యాషియర్స్ కావలెను.9885917271, 76809 99892. [T-2273]

■Men for Medical shop in tirumala Exepericenc 2 years.Salary: 7500 with food, Contact Cell: 9966751288 [C-860770]

■పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272 [H-693227]

■విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్ ల్యాబ్‌కు చిత్తూరుటౌన్, తిరుపతిలలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q : డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్స్+ అలవెన్స్. 2 వీలర్ మస్ట్, పై ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ✆ 80961 85999, 83675 56999 [B-588]

■**A well reputed educational group** require exp.mktg executives for promotion of educational services in Rayalaseema Districts. Contact: 8008882480, 8008155508 (between 10am to 5pm). email: careershyd.edu@gmail.com [HA-19219]






సాక్షి హెల్త్ కేర్



CARDIOLOGY



■డా॥సి.వెంకటరమణ,M.D,D.M(కార్డియాలజి), ప్రముఖ గుండె వైద్య నిపుణులు,సంపూర్ణ గుండెచికిత్స,2Dఇకో,చిన్నపిల్లలగుండె స్కానింగ్, ఆంజియోగ్రామ్,ఆంజియోప్లాస్టి,వెంటిలేటర్ సదుపాయం,24గం॥ఇంటెన్సివ్ కేర్‌సదుపాయం. APSPDCL,గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీ ఇంబర్స్‌మెంట్ సౌకర్యం. గుండెకు సంబంధించిన ఏ సమస్యకైనా సంప్ర:వెంకటరమణ గుండె &మెటర్నిటీహాస్పిటల్,10-3-206/ఎ3/ఎ,రెడ్డి&రెడ్డి కాలని,తిరుపతి,9490109100,0877-2258183. [T-845917]


CHEST PHYSICIAN



■డా॥ ఎస్.సుబ్బారావు, MD (చెస్ట్) ఊపిరితిత్తుల వ్యాధుల నిపుణులు.రూయాహాస్పిటల్,S.V. అలెర్జీ & చెస్ట్ హాస్పిటల్.రెడ్డి&రెడ్డి కాలని(కళ్యాణ జ్యువలరీ వీధి, తిరుపతి, 2254208,9441486168. [T-845785]


■డా॥ ఎస్.సూర్యప్రకాష్, MBBS, DNB (చెస్ట్) DTCD, FCCP (USA)ఊపిరితిత్తులు, ఆస్తమా, నెమ్ము స్పెషలిస్ట్, సూర్య మల్టీస్పెషాలిటీ& ఎమర్జెన్సీ హాస్పిటల్, సాయిసుధ హాస్పిటల్ లైన్, రెడ్డి&రెడ్డి కాలని, తిరుపతి, 0877-2280567. [T-845798]

DERMOTOLOGY



■ సూర్య స్కిన్ & హేర్ హాస్పిటల్, 208-బి, కోట కొమ్మలవీధి,Opp.వినాయక స్వామిగుడి,తిరుపతి, 0877-2252526,లేజర్ హేర్‌రిమూవల్, Hairloss, Skin Whitening, TattooRemoval Treatments. [T-845969]

DIABETOLOGIST



■డా॥నాగమ్మ హాస్పిటల్, మల్టీస్పెషాలిటీ సెంటర్, షుగర్, డయాబెటిస్ సంబందిత సమస్యలు, డయాబెటిక్ ఫుట్‌కేర్, Diabetic Unhealed wounds, జ్వరం, బి.పి. సం:భవానీ నగర్,తిరుపతి ✆ 0877-2226533. [T-845972]

■డా॥పి.కృష్ణప్రశాంతి,M.D.,DFID,సీనియర్ ఫిజీషియన్&డయాబెటాలజిస్ట్,షుగరు, బి.పి, థైరాయిడ్, జ్వరములకు, దీర్ఘకాలిక వ్యాధులకు,పసిరికలు,కాలువాపులకు,గర్భిణీ స్త్రీలలో మెడికల్ వ్యాధులకు వైద్యము చేయబడును.హర్షితహాస్పిటల్,రెడ్డి&రెడ్డి కాలనీ,తిరుపతి,✆0877-2255357, 2251116. [T-863281]

■డా॥సి.చంద్రశేఖర్‌రెడ్డి,MBBS,M.D(Gen.Med) షుగరు,బి.పి.గుండెజబ్బులు,ఊపిరితిత్తులు,అన్ని రకముల కీళ్ళ వ్యాధులు,జ్వరము,తలనొప్పి, థైరాయిడ్, జీర్ణకోశవ్యాధుల నిపుణులు, మేఘన హాస్పిటల్,రెడ్డి&రెడ్డి కాలనీ,Tirupati, ✆ 0877-2227290, 9390493245, 9395527256. [T-845937]

■ డా॥ బి.కోటేశ్వరరావు, షుగర్ వ్యాధి నిపుణులు, ~~5000~~/-, 999/- లకే పరీక్షలు చేయబడును. భవానీనగర్, ఆంజనేయస్వామి గుడి ఎదురుగా,తిరుపతి,0877-2288555, 2288811. [T-845963]

DIAGNOSTIC CENTRE



■మోడల్ డయాగ్నోస్టిక్ సెంటర్ :అన్ని రకములైన రక్త పరీక్షలు మరియు హార్మోన్ల పరీక్షలు,డిజిటల్ఎక్స్‌రే, ఇ.సి.జి,పి.యఫ్.టి, స్కానింగ్,వీడియోఎన్‌డోస్కోపికలవు.సం:రెడ్డి&రెడ్డికాలనీ,తిరుపతి. 9666138962 [T-845783]




ENDOCRINOLOGY



■డా.ఎ.శైలజ,MD,DM,తిరుపతిలో షుగర్,థైరాయిడ్&హార్మోన్ సమస్యలకు సూపర్ స్పెషాలిటి వైద్యసేవలు అందిస్తున్న ఏకైక ఎండోక్రైనాలజి హాస్పిటల్,తిరుమల హాస్పిటల్స్10-25-3-119, మానస టిఫన్ సెంటర్ వెనుక, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి, 0877-2226609, 95156 14824. [T-4201]

EYE



EYE CARE CENTRE

■ డా॥ పి.ఎ.ఎస్.చలపతిరెడ్డి, MS (Oph).సప్తగిరి ఐ కేర్ సెంటర్,746-ఎఫ్,తిరుమల బైపాస్‌రోడ్డు తిరుపతి. కంటి వైద్యనిపుణులచే కంటి పరీక్షలు,ఆపరేషన్లు& జర్మన్ టెక్నాలజీతో పవర్ అద్దాలు వాడుచున్న వారికి లాసిక్ లేజర్ చికిత్స చేయబడును.వీరు(Madurai),Bangalore,Hyd,చెన్నై లో ప్రత్యేక శిక్షణపొందినారు.(Govt. Employees కు రీ ఇంబర్స్‌మెంట్ సౌకర్యముకలదు.✆ 98490 12366,2280488,సం॥వేళలుసా.3to9P.M [T-845993]

■డా॥ ప్రసన్న కుమార్ రెడ్డి, MS, వెన్నెల సూపర్ స్పెషాలిటీ కంటి & దంత వైద్యశాల, ప్రభుత్వ ఉద్యోగులకు రీఇంబర్స్‌మెంట్ సౌకర్యము కలదు. సంప్రదించండి:502B, 1st Floor, Opp.SBI, K.T. Road, Tirupati, Cell: 0877-2228266. [T-4543]

■ ప్రీతి ఐ హాస్పిటల్, డా॥ప్రీతిమొహంతి, Ex. Chief Surgeon, Vasan in TPT శుక్లం ఆపరేషన్ అనుభవజ్ఞులు. కొర్లగుంట జంక్షన్, SBI ATM ప్రక్కన, తిరుపతి ✆ 0877-2282286, 9393458357 [T-4742]



GASTROENTEROLOGIST



■ డా॥S.అన్వర్‌బాషా MBBS; DNB (Gen Surg) ఎండోస్కోపిస్ట్, ల్యాపరోస్కోపిక్ & జనరల్ సర్జన్, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ(Ex.SVIMS) ల్యాపరోస్కోపి ద్వారా అపెండిక్స్, గాల్‌బ్లాడర్ స్టోన్స్,గర్భసంచిఆపరేషన్లు.వీడియో-ఎండో స్కోపి ద్వారా అల్సర్,అసిడిటి,గ్యాస్ట్రబుల్, అజీర్ణము,గుండెల్లోమంట,తగ్గని కడుపునొప్పులకు పరీక్షలు/చికిత్స.హెర్నియా,థైరాయిడ్, రొమ్ముట్యూమర్లు,క్యాన్సర్,ఫైల్స్,ఫిస్టులా,ఫిజర్స్, హైడ్రోసిల్‌కుఆపరేషన్లు.జాండిస్,లివర్‌జబ్బులు,డయాబెటిక్ ఫుట్‌కేర్. M.M.Hospital, D.No. 18-1-92/B,యశోదానగర్,Opp.ఆంధ్రాబ్యాంక్, K.T.రోడ్డు,తిరుపతి,2255226, 8500051279. [T-863282]

■ డా॥ S.హరినాథరెడ్డి, M.S, FMAS., సీనియర్ ల్యాపరోస్కోపిక్&ఎండోస్కోపిక్,గ్యాస్ట్రో జనరల్ సర్జన్.డయాబెటిక్ ఫుట్ స్పెషలిస్ట్,కడుపునొప్పులకు,అపెండిసైటిస్,పిత్తాశయంలోరాళ్ళు, థైరాయిడ్‌గడ్డలకు,రొమ్ముగడ్డలకు,హెర్నియా, హైడ్రో సీల్, మొలలు,ఫిస్టులా, ఫిజర్,రక్తనాళాల వ్యాధులకు, గర్భకోశవ్యాధులకు, ఒవేరియన్ ట్యూమర్లకు,డయాబెటిక్ ఫుట్‌ఆపరేషన్లు చేయబడును. హర్షిత హాస్పిటల్, రెడ్డి&రెడ్డి కాలనీ, తిరుపతి, ✆ 0877- 2255357, 2251116. [T-863280]

■డా॥గోపిక్రిష్ణారెడ్డి,దందోలు,M.S., P.D.C.C., (Surgical Gastroen terology) అల్సర్,జాండిస్,రక్తవాంతులు, దీర్ఘకాలిక విరోచనాలు, రక్త విరోచనాలు చూడబడును. సంప్రదించండి డి.బి.ఆర్. & ఎస్.కె.సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, డి.బి.ఆర్.హాస్పిటల్ రోడ్, Near TMC ,తిరుపతి, ఫోన్:0877-2223512, 2222443. Video Gastroscopy, Colonoscopy, Laparoscopic, Appendicectomy, Cholecystectomy etc. [T-845968]

సినిమా వార్తల కోసం
లాగ్‌ఆన్ అవ్వండి
www.sakshi.com


■డా. రమేష్, M.S(Gen.Surgery) శస్త్ర చికిత్స వైద్యనిపుణులు. ల్యాపరోస్కోపిక్ సర్జన్, అపెండిసైటిస్, పిత్తాశయంలో రాళ్ళు, జీర్ణకోశ వ్యాధులు, థైరాయిడ్ గడ్డలు, రొమ్ములో గడ్డలు, హైడ్రోసిల్, హెర్నియా, మొలలు, పిస్టులా, నరముల ఉబ్బుట, కాలేయ సంబంధిత సమస్యలు, 24గం. ఎమర్జెన్సీ సదుపాయం. K.R.హాస్పిటల్, ఓల్డ్ మెటర్నిటీ హాస్పిటల్ రోడ్,తిరుపతి, 0877-2231999. [T-4085]

GYNECOLOGIST




■ డా. బి.చైతన్య, M.S(OBG) స్త్రీల వైద్యనిపుణులు సాధారణ కాన్పులు,గర్భిణీ స్త్రీల సమస్యలు,గర్భకోశవ్యాధులు,పిల్లలు లేనివారికి చికిత్స. 24గం. ఎమర్జెన్సీసదుపాయం.K.R.హాస్పిటల్, ఓల్డ్ మెటర్నిటీ హాస్పిటల్ రోడ్,తిరుపతి,0877-2231999. [T-4086]


JOINT REPLACEMENT



■డా॥ వి.సునందకుమార్ రెడ్డి M.S.Ortho గారిచే EHS, APSPDCL, ESI మరియు ఇతర CGHS సౌకర్యము కల ఉద్యోగస్థులకు పెన్షనర్లకు వారి కుటుంబ సభ్యులకు అత్యాధునిక పరికరమును ఉపయోగిస్తూ కీళ్ళ మార్పిడి ఆపరేషన్లు ఇప్పుడు నారాయణాద్రి హాస్పటల్ నందు ఉచితంగా చేయబడును. ఫోన్ : 7799810108. [P-2578]




NEURO



■Dr.T.M.Nagesh,M.D.,D.M.(Neuro) 24hrs స్ట్రోక్ కేర్ సెంటర్,న్యూరోఎమర్జెన్సీ,ఐ.సి.యూ,సంప్ర:పద్మావతి మల్టీస్పెషాలిటీస్ క్లినిక్,ప్రభుత్వఉద్యోగులకు రీఎంబర్స్‌మెంట్‌కలదు.Tirupati.3255449, 2231599. [T-845786]

■డా॥ M.సుధాకర్‌రావు M.D (Gold Medalist) D.M. (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస,నరముల జబ్బులు చూడబడును, సుధాకర్ న్యూరో క్యూర్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి, 0877-2250600, 9949916060. [T-4083]

RHEUMATOLOGY



■డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలిజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank,జయనగర్, తిరుపతి, 9391344644, 9704582045. [T-5599]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


వన్నియర్ బ్లాక్ వద్ద ఏర్పాటు చేసిన టీచర్ గణపతి


మురకంబట్టు వద్ద ఏర్పాటు చేసిన కుండల వినాయకుడు


సంతపేటలో విద్యుత్ సెట్టింగులతో ఏర్పాటు చేసిన శివలింగ గణపతి


కుమ్మరవీధిలో గడ్డితో తయారు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద పోలీసుల పూజలు


వన్నియర్ బ్లాక్ వద్ద ఏర్పాటు చేసిన సూపర్‌మ్యాన్ వినాయకుడు

చిత్తూరు నగరంలో డీఐ రోడ్డులో ఏర్పాటు చేసిన భారీ వినాయకుడు




దొడ్డిపల్లెలో భారీ వినాయకుడు

గణపయ్యకు ఉండ్రాళ్లు

– వాడవాడలా వినాయక చవితి వేడుకలు

చిత్తూరు రూరల్: నియోజకవర్గంలో శుక్రవారం వినాయక చవితి వేడుకలు అంబరాన్నంటాయి. నగరంలోని డీఐ రోడ్డులో వినాయక చవితి వేడుకలను ఈ ఏడాది కూడా అత్యంత వైభవంగా చేపట్టారు. 5 భారీ విగ్రహాలను కొలువుదీర్చి విశేష పూజలు చేశారు. నిర్వాహకులు కన్నన్, దీపక్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేశారు. దొడ్డిపల్లి ప్రాంతంలో సినిమా సెట్టింగ్‌ను తలపించే విధంగా బాహుబలి రథంపై భారీ గణనాథుడిని ప్రతిష్టించారు. ఎమ్మెల్యే సత్యప్రభ, నగర మేయర్ కఠారి హేమలత పాల్గొన్ని స్వామి వారిని దర్శించుకున్నారు. అలాగే మిట్టూరు, కట్టమంచి, కొంగారెడ్డిపల్లి, గిరింపేట, బజారువీధి తదితర ప్రాంతాల్లో కూడా చవితి సంబరాలు ఘనంగా జరిగాయి. పర్యావరణానికి హాని కలిగించే విగ్రహాలకు చాలా వరకు ప్రజలు స్వస్తి పలికారని, మట్టి బొమ్మలతో పండుగ చేసుకున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు జ్ఞానజగదీష్ అన్నారు. ఆయన శుక్రవారం నగరంలోని గాంధీనగర్, అంబేడ్కర్ నగర్, మంగసముద్రం, మురకంబట్టు, రాంనగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో జరిగిన చవితి వేడుకల్లో పాల్గొన్నారు. శశికిరణ్‌రెడ్డి, ఉదయ్‌కుమార్, జెస్టిన్, దాస్, అజిత్, వినోద్, నవీన్, జగదీష్, మురుగ, శివ, గణేష్, సందీప్ పాల్గొన్నారు.

గుడిపాల: మండలంలో వాడవాడల గణపయ్య వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిత్తపార, వసంతాపురం, బొమ్మసముద్రం, 190రామాపురం గ్రామాల్లో 15 అడుగులు, పానాటూరులో 20 అడుగుల ఎత్తు విగ్రహాలను ఏర్పాటు చేశారు.


హౌసింగ్ కాలనీలోని పూజలు చేస్తున్న నగర బీసీ విభాగం నగర అధ్యక్షుడు జ్ఞానజగదీష్


దొడ్డిపల్లిలోని గణనాథుడిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే సత్యప్రభ

గుడిపాల వసంతాపురంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం




గుడిపాలలో..



గుడిపాల 189కొత్తపల్లెలో ఉన్న వినాయక స్వామి విగ్రహం







అడుగడుగునా దండాలు

చవితినాడు రంగురంగుల
విగ్రహాలు వాడవద్దంటూ,
పర్యావరణాన్ని పాడుచేయవద్దంటూ,
మట్టి గణపతులే ముద్దంటూ
అడుగడుగునా దండాలు పెట్టేము!

మమ్మేలు గజవదనా నీకు కోటి
దండాలంటూ ఇరువది ఒక పత్రి
జాజి శమీ మాచి బిల్వ బదరీ
తులసీ చూత గన్నేరు ఉత్తరేణి
దుర్వా దానిమ్మ దేవాదారు
మరువం అశ్వత్థ అర్క పత్రాలతో
గరికతోడి పూజలే చేసేము!

ఉండ్రాళ్లు కుడుములు అరిసెలు
బొబ్బట్లు పంచామృతాలు
కదళీఫలములు నీకు నైవేద్యములు
పెట్టి గుంజీలుతీసి బుద్ధిగా మసలేము!

నీ పూర్ణకుంభమంటి దేహమే ఈ జగత్తు
నీ తీరైనకళ్లే మేధో సంపత్తి
వక్రతుండమే ఓంకార ప్రణవనాదము
మా ఆత్మలోని చమత్కారమే
నీ చిట్టి మూషిక వాహనం
నాలుగు చేతుల శక్తి సామర్థ్యాలు
మము నడిపించు ప్రతీకలు!

నీదుగాని దైవంబింకేది
తొలి పూజ అందుకునేది
మలి పూజ నీకు చేసి లడ్డూ
పప్పు బెల్లాలు పెట్టి మలిసంధ్య
వేళలో నిమజ్జనానికి తరలిస్తూ
హారతులిచ్చేము మము కరుణించి
కాపాడ
రావయ్య
గణపయ్య



– సంధ్య శర్మ, చిత్తూరు

'ప్లానింగ్ అండ్ ద పూర్' గ్రంథ రచయిత?



బి. శ్రీనివాస్ పట్నాయక్
సబ్జెక్టు నిపుణులు
Sky wizards IAS academy, Visakapatnam

మాదిరి ప్రశ్నలు

1. చాలా సందర్భాల్లో ద్రవ్యోల్బణం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేవారెవరు?
1) పెన్షనర్లు 2) ఉద్యోగులు
3) వినియోగదార్లు
4) రుణగ్రస్తులు

2. నాబార్డ్ నేరుగా ఎవరికి అప్పు ఇస్తుంది?
1) చిన్న రైతులకు
2) గ్రామ చేతివనివారికి
3) చిరు వ్యాపారులకు
4) పైవేవీకావు

3. మనదేశంలో నగరీకరణ పెరగడానికి కారణం?
1) నగరంలో పరిశ్రమలు, వ్యాపారం పెరగడం
2) గ్రామీణ ప్రాంతాల్లో అధిక జనాభా ఒత్తిడి
3) వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత
4) పైవన్నీ

4. భారత్‌లో 'లక్ష్యం ప్రజాపంపిణీ విధానం (TPDS)'ను ఏ సంవత్సరం నుంచి అమలు చేశారు?
1) 1991 2) 1995
3) 1997 4) 2001

5. 20-పాయింట్ పథకాన్ని ఇందిరాగాంధీ ఏ సంవత్సరంలో ప్రకటించారు?
1) 1973 2) 1975
3) 1977 4) 1976

6. భారత ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండటానికి కింది వాటిలో ముఖ్య కారణం ఏది?
1) అధిక జనసాంద్రత
2) మూలధన కొరత
3) వినియోగం కాని మానవ వనరులు, సహజ వనరుల సహజీవనం
4) స్వల్ప తలసరి ఆదాయం

7. 'బాంబే ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది జాతీయ ఆదాయానికి మూడురెట్లు
2) తలసరి ఆదాయాన్ని రెండు రెట్లు పెంచడం లక్ష్యం
3) 15 ఏళ్లకు ఏర్పాటు చేసిన ప్రణాళిక
4) పైవన్నీ

8. 'దీర్ఘదర్శి ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ) ద్రవ్యోల్బణ రహిత ఆర్థిక సుస్థిరత
బి) సత్వర ఆర్థిక వృద్ధి
సి) సాంఘిక న్యాయం లక్ష్యం
డి) 15 నుంచి 20 ఏళ్ల పరిధి కలిగి ఉండటం
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

9. వాక్యం (ఎ): రెండో పంచవర్ష ప్రణాళికను భారీ పెట్టుబడుల వ్యూహం ఆధారంగా రూపొందించారు
వాక్యం (బి): పబ్లిక్ రంగం అభివృద్ధి చెందితేనే ప్రైవేట్ రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది
1) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ
2) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ కాదు
3) (ఎ) సరైంది, (బి) సరైంది కాదు
4) (బి) సరైంది, (ఎ) సరైంది కాదు

10. భారతదేశంలో వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1960 2) 1965
3) 1970 4) 1968

11. ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయ రంగం నుంచి ఇతర రంగాలకు పనివారిని మార్పు చేయడానికి సూచించేది?
1) వెనుకబాటు తనం
2) సాంకేతిక పురోగతి
3) ఆర్థిక వృద్ధి 4) ఎక్కువ వేతనాలు

12. పెట్టుబడుల ఉపసంహరణల కమిటీ అధ్యక్షుడు ఎవరు?
1) అరుణ్ జైన్
2) రంగరాజన్ 3) అమర్త్య సేన్
4) ఎల్.కె. ఝా

13. హరిత విప్లవ ప్రయోజనాలు.. ఏ సౌకర్యం ఉన్న ప్రాంతాలకు పరిమితమైనవి?
1) అధిక దిగుబడి రకాల వంగడాలు ఉన్న సౌకర్యాలు
2) నీటి పారుదల సౌకర్యాలు
3) రసాయన ఎరువుల లభ్యత సౌకర్యాలు
4) పంటల మార్పిడి సౌకర్యాలు

14. ప్రపంచీకరణ అంటే వివిధ దేశాల మధ్య స్వేచ్ఛగా ప్రవహించేది..?
1) వస్తువులు 2) పెట్టుబడులు
3) సాంకేతిక పరిజ్ఞానం
4) పైవన్నీ

15. సమష్టి డిమాండ్ పెరుగుదల కారణంగా ఉత్పన్నమయ్యేది?
1) మందకొడి ద్రవ్యోల్బణం
2) డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం
3) వ్యయ ప్రేరిత ద్రోవ్యోల్బణం
4) సప్లయ్ ప్రేరిత ద్రవ్యోల్బణం

16. ఆర్థిక ప్రణాళికలను అమలు చేయడంలో ఏ దేశాన్ని మార్గదర్శకంగా తీసుకున్నారు?
1) రష్యా 2) జపాన్
3) అమెరికా 4) నార్వే

17. మోక్షగుండం విశ్వేశ్వరయ్య "Planned Economy of India"ను ఏ సంవత్సరంలో రాశారు?
1) 1933 2) 1934
3) 1935 4) 1936

18. భారతదేశ ప్రజల ఆర్థిక సంక్షేమానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) ట్రికల్ – డౌన్ బెనిఫిట్
2) వినియోగ వస్తువుల అధిక దిగుమతులు
3) నిలకడతో కూడిన వృద్ధి
4) అసమానతలతో తగ్గింపు

19. రైత్వారీ పద్ధతికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) దీన్ని లార్డ్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టారు
2) 1820లో ప్రవేశపెట్టారు. ఇది 52% ఆచరణలో ఉంది
3) దీన్ని థామస్ మన్రో, రీడ్ పర్యవేక్షించారు
4) పైవన్నీ సరైనవే



జనరల్ స్టడీస్
ఎకానమీ
ప్రత్యేకం

20. ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటే?
1) అన్ని కాలాల్లో ఉద్యోగ లభ్యత
2) విశ్రాంత ఉద్యోగులు
3) పూర్తికాలం ఉద్యోగం లేని వ్యక్తులు
4) తక్కువ మంది కావాల్సిన పనిలో ఎక్కువ మంది పనిచేయడం

21. ఏ విధానంలో గ్రామ భూమి సంయుక్త స్వామ్యం పరిధిలో ఉంటుంది?
1) జమీందారీ విధానం
2) మహల్వారీ విధానం
3) రైత్వారీ విధానం 4) పైవేవీ కావు

22. భారతదేశ వ్యవసాయానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) హరిత విప్లవం అంటే వ్యవసాయ ఉత్పత్తుల త్వరిత పెరుగుదల
2) భారత వ్యవసాయం రుతుపవనాల జూదం
3) భారతదేశంలో వ్యవసాయం ద్వితీయ పరిశ్రమ
4) కమతాల సమీకరణ వ్యవసాయం పెరగడానికి ఉపయోగపడుతుంది

23. కింది వాటిలో పేదరికానికి కారణమైన ఆర్థికేతర అంశం ఏది?
1) వ్యవసాయంలో అల్ప ఉత్పాదకత
2) ఆదాయ అసమానతలు
3) అధిక జనాభా పెరుగుదల
4) అధిక నిరక్షరాస్యత

24. 'ప్లానింగ్ అండ్ ద పూర్' అనే గ్రంథాన్ని రాసిందెవరు?
1) బి.ఎస్. మిన్హాస్
2) వై.కె. అలఘ్ 3) జగదీష్ భగవత్
4) అమర్త్యసేన్

25. 'కిసాన్ క్రెడిట్ కార్డ్' పథకాన్ని సూత్రీకరించింది?
1) ఆర్.బి.ఐ. 2) జి.ఐ.సి.
3) ఐ.సి.ఐ.సి.ఐ. 4) నాబార్డ్

26. దేశంలో వేగవంతమైన పారిశ్రామీకరణకు ప్రారంభించిన కొత్త విధానం?
1) ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు వివిధ రకాల రాయితీలను కల్పించడం
2) ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయడం
3) అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం
4) పారిశ్రామిక విధానాల్లో సరికొత్త మార్పులకు ప్రణాళికలు వేయడం

27. మన దేశంలో అంత్యోదయ కార్యక్రమం మొదటగా ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) రాజస్థాన్

28. కింది వాటిలో పరోక్ష పన్నుకు ఉదాహరణ?
1) ఎక్సైజ్ పన్ను
2) ఎస్టేట్ పన్ను 3) ఆదాయ పన్ను
4) సంపద పన్ను

29. కింది వాటిలో దేశంలో పేదరికం ఏర్పడటానికి కారణం?
1) తక్కువ ఉత్పాదకత
2) ఉద్యోగిత లేని ఆర్థిక అభివృద్ధి
3) తక్కువ స్థాయి ఆర్థిక అభివృద్ధి
4) పైవన్నీ

30. సాధారణంగా బ్యాంకు రేటులో పెరుగుదల దేన్ని సూచిస్తుంది?
1) మార్కెట్ వడ్డీ రేటులో పతనం
2) సెంట్రల్ బ్యాంకు.. ఇతర వాణిజ్య బ్యాంకులకు రుణాలు ఇవ్వకపోవడం
3) సెంట్రల్ బ్యాంకు సులభ ద్రవ్య విధానాన్ని అనుసరించడం
4) సెంట్రల్ బ్యాంకు కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించడం

31. జనాభా డివిడెండ్‌కు సంబంధించిన పూర్తి ప్రయోజనాలు పొందడానికి భారతదేశం ఏం చేయాలి?
1) నైపుణ్య వికాసాన్ని పెంపొందించాలి
2) మరిన్ని సామాజిక భద్రత పథకాలను ప్రవేశపెట్టాలి
3) శిశుమరణాల రేటును తగ్గించాలి
4) ఉన్నత విద్యను ప్రైవేటీకరించాలి

32. జతపరచండి.
జాబితా - I
i) నారిమన్ కమిటీ
ii) సరయూ కమిటీ
iii) మల్హోత్రా కమిటీ
iv) నరసింహం కమిటీ
జాబితా-II
a) లీడ్ బ్యాంక్ పథకం
b) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
c) బీమా రంగ సంస్కరణలు
d) బ్యాంకింగ్ సంస్కరణలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

33. జతపరచండి.

బ్యాంకు	స్థాపించిన సంవత్సరం
i) ఐ.సి.ఐ.సి.ఐ.	a) 1955
ii) ఎల్.ఐ.సి.	b) 1956
iii) యు.టి.ఐ .	c) 1964
iv) ఎగ్జిమ్ బ్యాంక్	d) 1982

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

34. జతపరచండి.
జాబితా-I
i) పుర నమూనా
ii) భారీ పరిశ్రమల వ్యూహం
iii) మానవ అభివృద్ధి సూచిక
iv) నవకల్పనల వృద్ధి రేటు
జాబితా-II
a) ఎ.పి.జె. అబ్దుల్ కలాం
b) మహలనోబిస్
c) మహబూబ్ హక్
d) షుంపీటర్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

35. సాధారణ ట్రెజరీ బిల్లుల కాలపరిమితి?
1) 91 రోజులు 2) 94 రోజులు
3) 90 రోజులు 4) 95 రోజులు

36. జతపరచండి.
జాబితా-I
i) మహవీర్ త్యాగి సంఘం
ii) భూతలింగం సంఘం
iii) కె.ఎన్. రాజ్ సంఘం
iv) సి.సి. ఛోక్స్ సంఘం
జాబితా-II
a) ప్రత్యక్ష పన్నుల పరిశీలన
b) పన్ను విధానాల ఆధునికీకరణ
c) వ్యవసాయంపై పన్ను
d) ప్రత్యక్ష పన్నులు
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-a, ii-b, iii-d, iv-c

37. కింది వాటిలో ఏ దక్షిణాసియా దేశం స్థూల జాతీయ సంతోషాన్ని ప్రజల సుఖశాంతులకు సూచికగా పరిగణిస్తోంది?
1) భూటాన్ 2) బంగ్లాదేశ్
3) శ్రీలంక 4) అఫ్ఘనిస్తాన్

38. 'వృత్తులవారీ వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంటుంది' అని పేర్కొన్న వారెవరు?
1) ఎ.జి.బి. ఫిషర్
2) కాలిన్ క్లార్క్ 3) మాల్థస్
4) అమర్త్యసేన్

39. MRTP (Monopolies and Restrictive Trade Practices) చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1969 2) 1970
3) 1968 4) 1971

40. మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసిన పారిశ్రామిక తీర్మానం ఏది?
1) 1956 2) 1948
3) 1977 4) 1991

సమాధానాలు

1) 4	2) 4	3) 4	4) 3	5) 2
6) 3	7) 4	8) 4	9) 1	10) 2
11) 3	12) 2	13) 2	14) 4	15) 2
16) 1	17) 2	18) 2	19) 4	20) 4
21) 2	22) 3	23) 4	24) 1	25) 4
26) 2	27) 4	28) 1	29) 4	30) 4
31) 3	32) 1	33) 1	34) 1	35) 1
36) 2	37) 1	38) 2	39) 1	40) 2

W D h



N. Vijayender Reddy

GENERAL AWARENESS

1. Which of the following became the first video to hit 3 billion views on YouTube in August 2017?
   1) "Sorry" by Justin Bieber
   2) "Gangnam Style" by Psy
   3) "See You Again" by Wiz Khalifa
   4) "Blank Space" by Taylor Swift
   5) "Despacito" by Luis Fonsi
2. Which former RBI Governor is the author of the book "I Do What I Do"? (The book will be launched in September 2017)
   1) D. Subbarao
   2) Dr. Y.V. Reddy
   3) C. Rangarajan
   4) Raghuram Rajan
   5) Bimal Jalan
3. Which State government has formed "Maa" Committees to check mid-day meals quality in schools?
   1) Punjab 2) Haryana
   3) Uttar Pradesh 4) Bihar 5) Madhya Pradesh
4. Who was elected as the Chairman of FIFA governance committee in May 2017?
   1) Justice Manmohan Singh
   2) Justice V.K. Shali
   3) Justice Suresh Kait
   4) Justice Mukul Mudgal
   5) Justice G.P. Mittal
5. Who was appointed the chairman of National Commission for Minorities (NCM) in May 2017?
   1) Syed Ghayorul Hasan Rizvi
   2) George Kurian
   3) Sunil Singhi
   4) Vada Dasturji Khurshed
   5) None of these
6. Which Hindi actor was honored with the Master Dinanath Mangeshkar Award in April 2017?
   1) Shah Rukh Khan
   2) Salman Khan
   3) Aamir Khan
   4) Akshay Kumar
   5) Anupam Kher
7. Who won the 2017 Pulitzer Prize in fiction for the book "The Underground Railroad"?
   1) C.E. Morgan
   2) Colson Whitehead
   3) Adam Haslett 4) Kelly Link
   5) Margaret Verble





8. As per an IMF report India will overtake which of the following countries in 2022 as the world's fourth largest economy?
   1) USA 2) China 3) Japan
   4) Germany 5) U.K.
9. Yusra Mardini was appointed as UNHCR Goodwill Ambassador in April 2017. She belongs to:
   1) Turkey 2) Yemen
   3) Syria 4) Greece
   5) Lebanon
10. September 28th marks the death anniversary of Louis Pasteur. It is observed as:
    1) World Tuberculosis Day
    2) World Rabies Day
    3) World Heart Day
    4) World Kidney Day
    5) World Health Day
11. The International Council on Monuments and Sites (ICOMOS) has its headquarters at:
    1) Paris 2) Vienna 3) Rome
    4) Venice 5) The Hague
12. The Executive Secretary of the United Nations Framework Convention on Climate Change (UNFCCC) visited India recently. Her name is:
    1) Christiana Figueres
    2) Patricia Espinosa
    3) Federica Mogherini
    4) Sylvie Goulard
    5) Annick Girardin
13. Pudong International Airport is located in which of the following cities?
    1) Seoul 2) Beijing
    3) Shanghai 4) Hongkong
    5) Tokyo
14. Who is the author of the book "On Balance: An Autobiography"?
    1) Justice Anna Chandy
    2) Justice Leila Seth
    3) Justice Fathima Beevi
    4) Justice Sujata Manohar
    5) None of these
15. Which of the following topped the International Institute for Management Development's (IMD) World Competitiveness list released in June 2017?
    1) Hong Kong
    2) Switzerland 3) Singapore
    4) USA 5) Netherlands
16. Where are the headquarters of the World Water Council?
    1) Zurich, Switzerland
    2) Frankfurt, Germany
    3) Marseille, France
    4) Nairobi, Kenya
    5) Sochi, Russia

KEY

1) 5	2) 4	3) 3	4) 4
5) 1	6) 3	7) 2	8) 4
9) 3	10) 2	11) 1	12) 2
13) 3	14) 2	15) 1	16) 3



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్, జీహెచ్ఎస్, నందికొట్కూరు

పక్కా ప్రణాళికతో పది గ్రేడ్ పాయింట్లు

పదో తరగతిలో పది గ్రేడ్ పాయింట్లు సాధించాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ప్రిపరేషన్ సాగించాలి. మ్యాథమెటిక్స్ సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులు ముఖ్య భావనలపై దృష్టి సారించాలి. నిరంతర, సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానంలోని ప్రశ్నపత్రంపై అవగాహన పెంపొందించుకోవాలి.

అధ్యాయాల విశ్లేషణ: పదో తరగతి గణితంలో మొత్తం 14 అధ్యాయాలున్నాయి. 1, 2, 3, 4, 5, 6, 10వ అధ్యాయాలను పేపర్–1గా, 7, 8, 9, 11, 12, 13, 14 అధ్యాయాలను పేపర్–2గా పేర్కొన్నారు.

పేపర్-1:
1. వాస్తవ సంఖ్యలు; 2. సమితులు; 3. బహుపదులు; 4. రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత; 5. వర్గ సమీకరణాలు; 6. శ్రేఢులు; 10. క్షేత్రమితి

పేపర్-2:
7. నిరూపక రేఖాగణితం; 8. సరూప త్రిభుజాలు; 9. వృత్తానికి స్పర్శ రేఖలు–ఛేదన రేఖలు; 11. త్రికోణమితి, 12. త్రికోణమితి అనువర్తనాలు; 13. సంభావ్యత; 14. సాంఖ్యకశాస్త్రం.

- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం అధ్యాయాలు సాధారణ విద్యార్థికి కూడా సులువుగా అర్థమవుతాయి. శ్రేఢులు, సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు, క్షేత్రమితి, త్రికోణమితి అధ్యాయాలు క్లిష్టమైనవి.
- రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, నిరూపక రేఖాగణితం, క్షేత్రమితి అధ్యాయాల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి ఆస్కారం ఉంటుంది.
- పబ్లిక్ పరీక్షల్లో రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, వర్గ సమీకరణాలు, సాంఖ్యకశాస్త్రం అధ్యాయాల నుంచి మాత్రమే గ్రాఫ్ సమస్యలు ఇస్తారు. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు అధ్యాయాల నుంచి మాత్రమే నిర్మాణ సమస్యలు వస్తాయి. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదనరేఖలు అధ్యాయాల నుంచి సిద్ధాంతాలు, సిద్ధాంత అనువర్తనాలను ఇస్తారు. సీసీఈ విధానం ప్రకారం ప్రశ్నపత్రంలో ఏ అధ్యాయం నుంచైనా, ఏ సమస్యనైనా అడగొచ్చు. అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా అన్ని అధ్యాయాలను అధ్యయనం చేయాలి.

అధ్యాయాలు-ముఖ్యమైన భావనలు

1. **వాస్తవ సంఖ్యలు:** అకరణీయ సంఖ్యల్లో ఏవి అంతమయ్యే దశాంశాలో, ఏవి అంతం కాని ఆవర్తన దశాంశాలో కనుక్కోవడం, $\sqrt{2}$, $5-\sqrt{3}$, $3\sqrt{2}$, $\sqrt{2}+\sqrt{3}$ మొదలైనవి కరణీయ సంఖ్యలు




అని నిరూపించే విధానం, మూడు సంవర్గమాన న్యాయాలు – వాటి నిరూపణ, వాటిపై సమస్యలు.
2. **సమితులు:** సమితులు–రకాలు, సమితుల సమ్మేళనం, ఛేదనానికి సంబంధించిన సమస్యలు.
3. **బహుపదులు:** వర్గ బహుపదులు–రేఖాచిత్రాలు, వర్గ, ఘన బహుపదుల గుణకాలకు, శూన్యాలకు మధ్య సంబంధం. బహుపదుల భాగహార నియమ సమస్యలు.
4. **రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత:** గ్రాఫ్ పద్ధతి, ప్రతిక్షేపణ పద్ధతి, చలరాశి తొలగింపు పద్ధతుల ద్వారా రేఖీయ సమీకరణాల జత సాధన కనుక్కొనే సమస్యలు.
5. **వర్గ సమీకరణాలు:** వర్గ సమీకరణాన్ని సాధించే సమస్యలు, గ్రాఫ్ పద్ధతి, కారణాంక పద్ధతి, వర్గాన్ని పూర్తి చేయడం ద్వారా సాధించే పద్ధతి, వాటి అనువర్తన సమస్యలు.
6. **శ్రేఢులు:** nవ పదం, n పదాల మొత్తం కనుక్కొనే అంకశ్రేఢి, గుణశ్రేఢి సమస్యలు.
7. **నిరూపక రేఖాగణితం:** రెండు బిందువుల మధ్య దూరం, విభజన సూత్రం, త్రిభుజ వైశాల్యం సూత్రాలపై ఇచ్చే సమస్యలు.
8. **సరూప త్రిభుజాలు:** ప్రాథమిక అనుపాత సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం, వాటి అనువర్తన సమస్యలు, రేఖాఖండాన్ని m:n నిష్పత్తిలో విభజించే నిర్మాణం.
9. **వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు:** వృత్తానికి స్పర్శరేఖలు గీసే నిర్మాణం, అల్ప, అధిక వృత్త ఖండ వైశాల్యాన్ని కనుక్కోవడం.
10. **క్షేత్రమితి:** ఘనాకార వస్తు సముదాయ ఉపరితల వైశాల్యం, ఘన పరిమాణం సమస్యలు.
11. **త్రికోణమితి:** త్రికోణమితి నిష్పత్తులు–సమస్యలు, త్రికోణమితీయ సమీకరణాలు–సమస్యలు.
12. **త్రికోణమితి అనువర్తనాలు:** త్రికోణమితి నిష్పత్తులను ఉపయోగించి శిఖరం, స్తంభం ఎత్తు, నది వెడల్పు, దూరాలు కనుక్కోవడం
13. **సంభావ్యత:** నాణేలు, పాచికలు, పేకముక్క కార్డులకు సంబంధించిన వివిధ రకాల ఘటనల సంభావ్యత సమస్యలు.
14. **సాంఖ్యక శాస్త్రం:** వర్గీకృత దత్తాంశం సగటు, మధ్యగతం బాహుళకాన్ని కనుక్కొనే సమస్యలు, ఓజీవ్ వక్రం నుంచి మధ్యగతాన్ని కనుగొనే గ్రాఫ్ సమస్య.


ప్రిపరేషన్ ఇలా..

- గత పబ్లిక్ పరీక్ష పత్రాలను పరిశీలించి ఎక్కువ సమస్యలు వచ్చే అధ్యాయాలు, వాటిలోని ముఖ్యమైన సమస్యలు, ప్రశ్నల సరళిని, మార్కుల వెయిటేజీని గుర్తించి ప్రిపరేషన్ ప్రారంభించాలి.
- ప్రతి అధ్యాయంలోని సూత్రాలు, నిర్వచనాలను ఒక నోట్‌బుక్‌లో రాసి పెట్టుకుని తరచూ చదువుకుంటూ ఉండాలి.
- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం లాంటి సులువైన అధ్యాయాల్లోని సమస్యలన్నింటిని ప్రాక్టీస్ చేయాలి. కష్టమైన అధ్యాయాల నుంచి కనీసం ముఖ్యమైన సమస్యలను సాధన చేయాలి.
- సీసీఈ విధానంలో గణితం విద్యా ప్రమాణాలైన సమస్య సాధన, కారణాలు చెప్పడం, నిరూపణ చేయడం, వ్యక్తపరచడం, అనుసంధానం, దృశ్యీకరణ, ప్రాతినిధ్యపరచడం విభాగాల కింద ప్రశ్నపత్రంలో ఇచ్చే ప్రశ్నల గురించి అవగాహన చేసుకోవాలి. ఇందుకోసం గణిత ఉపాధ్యాయుడి సహకారం తీసుకోవాలి.
- గ్రాఫ్, నిర్మాణం సమస్యలు, సిద్ధాంతాలు కచ్చితంగా వస్తాయి. వాటికి సంబంధించిన అన్ని సమస్యలను సాధన చేయాలి.
- ప్రతి అధ్యాయంలోని బిట్స్‌తోపాటు ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల గత ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయాలి.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి








ఇక్కడ రంగులలో ఉన్న బొమ్మల నీడలు రెండో వైపున ఉన్నాయి. దేని నీడ ఏదో కనుక్కుని జత కలపండి.

నాన్నా చెప్పవా?

గాలి కింది పొరల్లో ఓజోన్ ఉండటం మంచిది కాదా?

భూగోళాన్ని ఆవరించి ఉన్న వాతావరణాన్ని ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, ఐనో ఆవరణం అనే మూడు ప్రధాన భాగాలుగా విభజించారు. వీటిలో ట్రోపో ఆవరణం నేల నుంచి 10 మైళ్ల ఎత్తు దాకా వ్యాపించి ఉంటే, స్ట్రాటో ఆవరణం దీనిపై భాగంలో ఉంది. ఈ రెండు మండలాల్లోనూ ఓజోను ఉన్నప్పటికీ ట్రోపో ఆవరణంలోని ఓజోను జీవులకు హానికలిగిస్తే, స్ట్రాటో ఆవరణంలోని



ఓజోను మాత్రం మొత్తం జీవ జాతికి ఒక పెద్ద రక్షణ కవచంలా నిలుస్తోంది. మూడు ఆక్సిజన్ పరమాణువులతో రూపొందే ప్రత్యేకమైన ఆక్సిజన్ అణువునే ఓజోన్ అంటారు. భూగోళంపై 10 మైళ్ల ఎత్తు నుంచి మొదలు పెట్టి 30 మైళ్ల ఎత్తుదాకా ఉన్న వాతావరణంలో పెద్ద మొత్తంలో ఉన్న ఓజోన్ వాయువు సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల వంటి కొన్ని ప్రమాదకరమైన కిరణాలను అడ్డుకుని, మొత్తం ప్రాణికోటికి మేలు చేస్తోంది. ఒకవేళ ఓజోన్ వాయువు ఈ పని చేయనట్లయితే భూమిపై సంచరించే జీవులలో చర్మ క్యాన్సరు, కంటికి సంబంధించిన జబ్బులు, మరికొన్ని ఇతర వ్యాధులు అపారంగా పెరుగుతాయి. వ్యాధినిరోధక శక్తి బాగా దెబ్బతింటుంది. నేలపై పెరిగే సోయాబీన్ వంటి కొన్ని పంటలు బాగా దెబ్బతినడమే గాక, సముద్రంలో మొత్తం ఆహార చక్రాలకు మూలాధారమైన ఫైటో ఫ్లాంక్టన్ అనే చిరుమొక్కల పెరుగుదల కూడా బాగా తగ్గిపోతుంది. దాని పర్యవసానం జలచరాలపై చాలా తీవ్రంగా ఉంటుంది. ఆ విధంగా వాతావరణం పై పొరలోని ఓజోన్ వాయువు మన భూగోళానికి మేలు చేస్తుంటే, కింది పొరల్లోని ఓజోన్ వాయువు మాత్రం మనుషుల ఆరోగ్యానికి, పంటలకు హాని చేసే ఓ కాలుష్య కారకంగా నిలుస్తోంది. అయితే కింది పొరల్లో ఉన్నప్పటికీ, పై పొరలో ఉన్నప్పటికీ ఓజోన్‌కి సంబంధించిన రసాయనిక ధర్మాలలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

hippo	b	o	o	t	i	e	s	i	g
bridge	b	a	h	u	v	a	q	n	o
forest	a	h	i	p	p	o	m	e	e
finger	s	t	e	k	c	i	r	c	l
dragon	m	e	f	i	n	g	e	r	c
bicycle	d	r	a	g	o	n	w	v	y
cricket	i	b	r	i	d	g	e	l	c
booties	z	m	d	s	a	n	w	s	i
	l	p	f	o	r	e	s	t	b



దారి చూపండి

బయట ఉన్న కాకరకాయ మధ్యలో ఉన్న ఉల్లి, టమాటా, వంకాయల దగ్గరకు వెళ్ళాలి. దారి చూపండి



చుక్కలు కలపండి.. రంగులు వేయండి




మీకు తెలుసా?

పులులు వేటాడటంకోసం సూర్యాస్తమయం కావాలని ఎదురుచూస్తాయి



దవడలకున్న అనుకూలత వల్ల పాములు తమ తలకన్నా పెద్ద జంతువులను కూడా తింటాయి.



అమెరికాలో సరస్సులో ఏటా ఈతగాళ్లకు దొరికే గోల్ఫ్‌బాల్స్ విలువ లక్షాయాభైవేల డాలర్లు



అలారం తయారు చేసిన తొలిరోజుల్లో కేవలం ఉదయం నాలుగు గంటలకు మాత్రమే మోగేది



గణనాథుని బ్రహ్మోత్సవాలు ప్రారంభం



శనివారం రాత్రి హంసవాహనంపై విహరిస్తున్న వినాయకుడు



బ్రహ్మోత్సవాలకు నిరంతర అన్నదాన కేంద్రాన్ని ప్రారంభించి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్ దంపతులు



వినాయక చవితి సందర్భంగా ఆలయంలో రద్దీ

- కాణిపాకంలో శాస్త్రోక్తంగా ధ్వజారోహణం
- హంస వాహనంపై ఊరేగిన వినాయకుడు

కాణిపాకం: కాణిపాకంలో వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఇరవై ఒక్క రోజులపాటు జరిగే ఈ వేడుకలకు ధ్వజారోహణం కార్యక్రమాన్ని వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉత్సవాల్లో తొలి రోజు రాత్రి స్వామివారు హంస వాహనంపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ఉదయం 7–45 నుంచి 8–45 గంటల మధ్య ఆలయ ప్రాంగణంలోని అన్వేటి మండపంలో స్వర్ణ ధ్వజస్తంభం వద్ద మూషికపటాన్ని ఉంచి గణపతి పూజ, స్వస్తివాచనం, నవగ్రహ సంధి, పుణ్యాహవచనంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. బ్రహ్మోత్సవాలకు ముక్కోటి దేవతలను ఆహ్వానించడం కోసం చిత్తా నక్షత్రం, యుక్తాశుభ కన్యాలగ్నంలో ధ్వ జ స్తంభంపై మూషికపటాన్ని ఎగురవేశారు. ధ్వజస్తంభానికి క్షీర,చందన,ఇతరత్రా ద్రవ్యాలతో అభిషేకం చేశారు. ధూప, దీప, నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం రాత్రి గణనాథుడు హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ ఉత్సవానికి ఉభయదారులుగా కాణిపాకం, అగరంపల్లి, కారకాంపల్లి, వడ్రాంపల్లి, తిరువణంపల్లి, గ్రామానికి చెందిన శీర్‌కరుణీకర్ వంశస్తులు వ్యవహరించారు. సిద్ధిబుద్ధి సమేతుడైన వరసిద్ధి వినాయక స్వామి ఉత్సవమూర్తులను ఆలయ అన్వేటి మండపంలో సుగంధభరిత పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు, ఉభయదారులు పల్లకిపై స్వామివారిని తీసుకొచ్చి, వివిధ రకాల పుష్పాలతో ముందుగా అలంకరించిన హంసవాహనంపై ఆశీనులను చేశారు. మంగళ వాయిద్యాల మధ్య కాణిపాకం పురవీధుల్లో ఊరేగించా రు. ఆలయ ఈఓ పూర్ణచంద్రరావు, అసిస్టెంట్ కమిషనర్ హెచ్‌డీ వెంకటేశు, ఏఈఓలు కేశవరావు, రవీంద్ర బాబు, సూపరింటెండెంట్ స్వాములు పాల్గొన్నారు.



ధ్వజరోహణం నిర్వహిస్తున్న అర్చకులు

వైభవంగా వినాయకచవితి వేడుకలు

కాణిపాకం వినాయక స్వామివారి ఆలయం వద్ద శుక్రవారం వినాయకచవితి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున కాకర్లవారిపల్లెకు చెందిన గాలి ము నస్వామినాయుడు ఉభయదారులుగా వ్యవహరించి స్వామివారికి ప్రత్యేక అభిషేకం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. చవితి వేడుకల్లో భాగంగా ఆలయ పరిసరాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ధ్వజ స్తంభాన్ని, ఆలయ ఆన్వేటి, సుపథ, మూషిక మండపాలను విదేశీ పుష్పాలతో అలంకరించారు. భక్తుల కోసం ప్రత్యేకంగా యాభై, వంద రూపాయల క్యూలు ఏర్పాటు చేశారు.

ఇరుముడులు చెల్లించిన గణేష్ దీక్ష భక్తులు

స్వామివారికి గణేష్ దీక్ష భక్తులు ఇరుముడులు చెల్లించారు. దూర ప్రాంతాల నుంచి ఏటా గణేష్ దీక్ష భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించారు. ఇరుముడులు చెల్లించడానికి గణేష్ దీక్షా మండపాన్ని, వసతి సౌకర్యాలను సైతం ఏర్పాటు చేశారు.

ఉత్సవాల రోజుల్లో నిరంతరాయంగా అన్నదానం

వినాయకుని బ్రహ్మోత్సవాల సందర్భంగా కాణిపాకంలో ఉభయదారులు, దాతలు సంయుక్తంగా నిరంతరం అన్నదానం చేస్తారు. పూతలపట్టు ఎమ్మెల్యే సునీల్ కుమార్, స్థానిక ఉభయదారులు సందీప్ నాయుడు అన్నదానాన్ని ప్రారంభించారు. అన్నదానానికి పలువురు దాతలు కూరగాయలు, బియ్యం, పప్పుదినుసులు అందిస్తున్నారు. భక్తులకోసం నిరంతరాయంగా 24 గంటలు అన్నదానం చేస్తారు.

పుష్పకావళ్లు సమర్పణ

పండుగ సందర్భంగా కాణిపాకం గ్రామానికి చెందిన వినాయక యువజన సంఘం సభ్యులు వందలాది మంది పుష్పకావళ్లు సమర్పించారు. కావళ్లను పుష్పాలతో అలంకరించి కాణిపాకం పురవీధుల్లో మంగళవాయిద్యాల మధ్య ఊరేగించి మొక్కులు చెల్లించుకున్నారు.

కిటకిటలాడిన క్యూలు

పండుగ సందర్భంగా కాణిపాకానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉచిత, యాభై, వంద రూపాయల టికెట్ల క్యూలన్నీ కిటకిటలాడాయి. స్వామివారి దర్శనానికి రెండు నుంచి మూడు గంటల సమయం భక్తులు క్యూలో నిరీక్షించాల్సి వచ్చింది. ఉదయం పది గంటల వరకు ఓ మోస్తరుగా సాగిన రద్దీ ఆ తరువాత ఒక్కసారిగా పెరిగింది. రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు మహా లఘుదర్శనం అమలు చేశారు. చంటి పిల్లల తల్లులకు, వృద్ధులకు, దివ్యాంగులకు దర్శనం కోసం ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా డీఎస్పీ సుబ్బారావు, సీఐ ఆదినారాయణ, ఎస్‌ఐలు నరేష్‌బాబు ఆధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేక శ్రద్ధతో విధులు నిర్వహించారు.

స్వామి సేవలో పలువురు ప్రముఖులు

వినాయకస్వామిని రాష్ట్ర మంత్రి పైడికొండల మాణిక్యాలరావు, డీఐజీ ప్రభాకర్‌రావు, ట్రాన్స్‌కో సీఎండీ హెచ్‌వై దొర, పూతలపట్టు, చిత్తూరు ఎమ్మెల్యేలు సునీల్‌కుమార్, సత్యప్రభ, కలెక్టర్ ప్రద్యుమ్న, ఎస్పీ రాజశేఖరబాబు, జిల్లా న్యాయమూర్తి దుర్గారావు, చిత్తూరు కార్పొరేషన్ మేయర్ హేమలత, ఎమ్మెల్సీ దొరబాబు తదితర ప్రముఖులు వేరువేరుగా దర్శించుకున్నారు. ఆలయ ఈఓ పి.పూర్ణచంద్రరావు, ఏఈఓ కేశవరావు,రవీంద్ర బాబు, అర్చక, వేదపండితులు మర్యాదల ప్రకారం స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. సుపథ మండపంలో స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు, చిత్రపటాలను ఆలయ అధికారులు అందజేశారు.



వినాయకుని సన్నిధిలో మంత్రి మాణిక్యాలరావు, కలెక్టర్ ప్రద్యుమ్న, ట్రాన్స్‌కో సీఎండీ హెచ్ వై దొర, డీఐజీ ప్రభాకర్ రావు

తిరుమలేశుని సేవలో నేపాల్ ప్రధాని



శ్రీవారి దర్శనానికి కుటుంబ సభ్యులతో కలసి వస్తున్న నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ ద్యూబా, మంత్రి కాల్వ శ్రీనివాసులు

సాక్షి, తిరుమల: నేపాల్ ప్రధాన మంత్రి షేర్ బహదూర్ ద్యూబా శనివారం తిరుమలేశుడిని దర్శించుకున్నారు. కుటుంబసభ్యులతో కలసి వచ్చిన ఆయనకు టీటీడీ ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్, జేఈఓ కేఎస్ శ్రీనివాసరాజు ప్రత్యేక దర్శనం కల్పించారు. అంతకుముందు వారికి పద్మావతి అతిథిగృహం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. వారి వెంట రాష్ట్ర మంత్రి కాల్వ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న, డీఐజీ ప్రభాకరరావు, తిరుపతి అర్బన్ జిల్లా ఎస్పీ అభిషేక్ మహంతి ఉన్నారు.

గ్రూప్–1 మెయిన్స్‌కు 62 శాతం హాజరు

యూనివర్సిటీక్యాంపస్: ఏపీపీఎస్సీ నిర్వహిస్తున్న గ్రూప్–1 మెయిన్స్‌లో భాగంగా శనివారం పేపర్–4 నిర్వహించారు. శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల, శ్రీ పద్మావతి జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఈ పరీక్షలకు 831 మంది హాజరు కావాల్సి ఉండగా, 516 మంది హాజరయ్యారు. 62.23 శాతం హజరు నమోదైంది. కాగా పేపర్–5 పరీక్ష సోమవారం జరగనుంది.



ఓంకాయ !

చౌడేపల్లె బజారువీధిలో నివాసం ఉన్న కడియాల వెంకటరత్నం నాయుడు ఇంటిలో వంకాయలో ఓం అక్షర రూపం ప్రత్యక్షమైంది. శనివారం వంట చేయడానికి వంకాయలు కోస్తుండగా, ఒక కాయలో ఓం ఆకారం కనిపించింది. విషయం తెలిసిన చుట్టుపక్కల వారు ఆసక్తిగా తిలకించారు.

- చౌడేపల్లె

DSC నూతన సిలబస్‌పై కొత్తబ్యాచ్ ప్రారంభం
FREE DEMO AUG 27TH@9AM
త్వరలో నోటిఫికేషన్
నారాయణ 7329044803 7097084505

IBPS POs & Clerks
New Batches on Aug 28th,30th at 10am,3pm & 6pm
VIVEK COACHING CENTRE
తిరుపతి. 98667 26526

కుట్టి DSC పుంగనూరు
DSC EXAM వరకు - SGT, SA, Longterm కోచింగ్
సెకండ్ బ్యాచ్ అడ్మిషన్స్ జరుగుచున్నవి
FREE DEMO ON: 28th, 29th, 30th - TIME: 9AM TO 6PM
సెల్: 9581236039, 9515267843

IBPS-SO (I.T Officer)
Coaching in ANANTAPUR.
Eligibility : B.E / B.Tech. (ECE / CSE / I.T)
Batch Starts on : 04-09-2017 (Monday)
ARYAN Academy
Girish Towers, Opp: SBI, Sainagar 2nd Cross, ATP.
9063917917, 9063070070

'సాక్షి' ఏజెంట్‌గా చేరండి... ఆర్థికంగా ఎదగండి...
భాగస్వామ్యమునకు ఇదే మా ఆహ్వానం
పత్రికలో... వార్తల సేకరణ మరియు ప్రచురణ ఒక ఎత్తయితే..
ఆ పత్రికను జనం చెంతకు చేర్చడము మరో యజ్ఞం...
నియమ నిబంధనలు :
1) డిపాజిట్ రుసుము చెల్లించగల స్థోమత కలిగి ఉండాలి.
2) స్థానికులు అయి ఉండాలి. 3) ప్రతి నెలా బిల్ సక్రమంగా చెల్లించగలగాలి.
4) పేపర్ ఆలస్యము లేకుండా చందా దారులకు అందజేయగలగాలి.
ఫోన్ : 1800 270 1083 (ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల వరకు)
వివరాల కొరకు పైన ఇవ్వబడిన ఫోన్ నెంబర్ ద్వారా మమ్మల్ని నేరుగా సంప్రదించండి.
థర్డ్ పార్టీల ద్వారా పంపబడిన అప్లికేషన్స్ స్వీకరించబడవు.
ఈ ప్రకటన ! ఏజెన్సీ ప్రాతినిధ్యం లేని ప్రాంతాలకు మాత్రమే...
SAKSHI

సాక్షి తిరుపతి సిటీ
ఆదివారం 27-8-2017



తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో శనివారం రాత్రి ప్రేరణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అంధ చిన్నారులు మౌనంగానే ఎదగమని.. అంటూ ఆలపించిన పాట సభికులకు కన్నీళ్లు తెప్పించింది. చివరగా చిన్నారులను పలువురు అభినందనలతో ముంచెత్తారు. జ్ఞాపికలతో సత్కరించారు.

IV లో

నిమజ్జనం..దిశానిర్దేశం

తిరుపతి కల్చరల్: నగరంలో ఆదివారం నిర్వహించే వినాయక నిమజ్జనోత్స వాలను ప్రశాంతంగా జరుపుకోవాలని వరసిద్ధి వినాయక కమిటీ కన్వీనర్ సామంచి శ్రీని వాస్ పిలుపునిచ్చారు. నగ రంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటైన వినా యక మండపాలను కమిటీ బృందం శనివారం సందర్శించింది. నిర్వాహకు లకు నిమజ్జనంలో తీసుకోవాల్సిన జాగ్రత్త లను తెలియజేసింది. రూట్ మ్యాప్‌లో నిర్దేశించిన మార్గాల నుంచి నిమజ్జనానికి తరలిరావాలని సూచించింది.



ర్యాలీ నిర్వహిస్తున్న వినాయక నిమజ్జన కమిటీ

సీటీ రగడ

రుయా ఆస్పత్రి పాలన సర్వ నాశనమైంది. అత్యవసరంగా సీటీ స్కానింగ్‌కు ప్రిస్కిప్షన్ రాసి పంపితే స్కానింగ్ నిర్వా హకులు తిప్పిపంపుతున్నారు. మా జుట్టును పట్టుకుని ఆడించే అధి కారం మీకు ఎవరిచ్చారు..? సూపరింటెండెం డ్‌తో పాటు నలుగురు ఆర్ ఎంవోలున్నారు. ఎందుకు.. సీట్లలో కూర్చునే దానికా..? అసిస్టెంట్, అసోసి యేట్ ప్రొఫెసర్లు సిటీ స్కానింగ్ రెకమెండ్‌చేస్తే తిరస్కరిస్తా రా..? రోగులు సీటీ స్కానింగ్ కోసం ఎంత సేపు వేచి ఉండాలి..? మీరు పద్ధతి మార్చుకోవాలి..? అంటూ రుయా ఆస్పత్రి జనరల్ మెడి సిన్ విభాగానికి చెందిన ఓ ప్రొ ఫెసర్ అధికారుల తీరుపై మండిపడ్డారు.



- సీటీ స్కానింగ్‌కు సవాలక్ష ఆంక్షలు
- ప్రిస్కిప్షన్‌కు హెచ్‌ఓడీ, ప్రొఫెసర్లే అర్హులు
- ఉత్తర్వులు జారీచేసిన సూపరింటెండెంట్
- వైద్యుల్లో వెల్లువెత్తిన అసంతృప్తి
- కొత్త నిబంధనతో రోగులకు తప్పని తిప్పలు
- ప్రైవేట్ కేంద్రాలను ఆశ్రయిస్తున్న వైనం

తిరుపతి (అలిపిరి): రుయా ఆస్ప త్రిలో సిటీ స్కానింగ్ వివాదం రాజుకుంది. కొత్త నిబంధనలు రోగులను అవస్థలపాలు చేస్తోంది. అత్యవసరంగా రోగులకు సీటీ స్కానింగ్ తీసుకోవాలంటే సంబంధిత విభాగాధిపతి, ప్రొ ఫెసర్లు మాత్రమే రెకమెండ్ చేయా లనే నిబంధన విధించారు. ఇందుకు సంబంధించి ఆస్పత్రి సూపరింటెండెంట్ ఉత్తర్వులు కూడా జారీచేశారు. కొత్త ఆంక్షలు వైద్యుల్లో తీవ్ర అసంతృప్తిని రేకె త్తించాయి. ఈ కొత్త నిబంధన రోగులకు.. వైద్యులకు తలనొప్పి గా మారుతోంది. నెలకోనిబంధన అమలు చేస్తుండడంతో రుయాలో సీటీ స్కానింగ్ తీసుకునేవారి సంఖ్య పూర్తిగా పడిపోయింది. రోగులు ఉచిత స్కానింగ్ కాదని అత్యవసరం కింద ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లను ఆశ్ర యించాల్సిన దుస్థితి నెలకుంది.

రోజుకో నిబంధన.. సవాలక్ష ఆంక్షలు

రుయా పాలన గాడితప్పుతోంది. పాలకులు తీసుకునే నిర్ణయాలు వైద్యులకు మింగుడు పడడం లేదు. గత నెల సూపరింటెండెండ్ సంతకం ఉంటేనే సిటీ స్కానింగ్

మిగతా IV లో

అవినీతికి ఆస్కారం లేకుండా..

సీటీ స్కానింగ్ కేంద్రంలో అవినీతి జరగకుండా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. స్కానింగ్‌కు రెకమెండ్ చేయా లంటే ప్రొఫెసర్ సంతకం తప్ప నిసరి. ఈ నిబంధన వల్ల రోగు లకు ఎటువంటి ఇబ్బందులు ఉండవు.

\- డాక్టర్ సిద్ధానాయక్, సూప రింటెండెంట్, రుయా ఆస్పత్రి



నయనానందకరం



తిరుమల నాదనీరాజనం వేదికపై శనివారం భరతనాట్యం నయనానందకరంగా సాగింది. అమెరికాలో స్థిరపడిన ప్రవాస భారతీయురాలు లాస్య లక్ష్మి బృందం ఈ నాట్యప్రదర్శన నిర్వహించారు. పలు ఘట్టాలను ఇతివృత్తంగా తీసుకుని కళాకారులు రక్తిక ట్టించారు. ఈసంద ర్భంగా కళాకారులకు నాద నీరాజనం సిబ్బంది లడ్డూ ప్రసా దాలు అందజేశారు.

సాక్షి, తిరుమల



శ్రీవారి దర్శనానికి 10 గంటలు

సాక్షి, తిరుమల: తిరుమలలో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. సాయంత్రం 6 గంటల వరకు 33,945 మంది భక్తులు శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకు న్నారు. ఇదే సమయానికి 20 కంపార్ట్‌మెంట్లలోని సర్వ దర్శనం భక్తులకు 10 గంటలు, టైం స్లాట్‌లోని కాలిబాట భక్తులు, రూ.300 టికెట్ల భక్తులకు 2 గంటల్లోనే శ్రీవారి దర్శనం లభిస్తోంది. గదులు ఖాళీగా లేవు. హుండీ కానుకలు రూ.2.4 కోట్లు లభించాయి.


విద్యాపీఠంలో కొలువైన మట్టి గణపతి


పెద్దకాపు సర్కిల్‌లో పెద్దకాపు యూత్ వ్యవసాయం కాన్సెప్ట్‌తో ఏర్పాటు చేసిన గణేశుడు


జ్యోతి థియేటర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడు


తీర్థకట్ట వీధిలో కొలువైన రైతు గణపతయ్య


వినాయకచవితి సందర్భంగా కొర్లగుంటలో కొలువైన భారీ గణపతి


గాంధీపురంలో వృషభంపై కొలువైన మట్టి గణపయ్య


జ్యోతి థియేటర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడు

ఓ బొజ్జ గణపయ్య..
నీబంటు మేమయ్

నగరంలో వినాయక చవితి సంబరాలు అంబరాన్నంటాయి. వా
లా విభిన్న తరహాలో గణపయ్య విగ్రహాలను కొలువుదీర్చారు. శు
వారం ఉదయం నుంచే మండపాల్లో ఓ బొజ్జ గణపయ్యా.. నీ బ
నేనయ్యా అంటూ భక్త కోటి భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరునికి పూజల
హించారు. భక్తులకు ప్రసాదాలు వితరణ చేశారు. మునుపెన్నడ
లేనివిధంగా ఈ ఏడాది మట్టి వినాయక ప్రతిమలకు ప్రాధాన్యమి
పత్రదళాలు, వివిధ రకాల ఫల, పుష్పాలు, కుడుములను నైవేద్య
సమర్పించారు. భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేశారు. సం
కచేరీలు, భజనలు ఆకట్టుకున్నాయి. -తిరుపతి కల్చర


తిరుపతిలో జబ్బార్ లేఔట్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడు


తీర్థకట్ట వీధిలో రథంపై వెళ్తున్న బొజ్జగణపయ్య


చిన్నబజారు వీధిలో కుటుంబ గణపతి


బైరాగిపట్టెడలో కొలువైన గణనాథుడు


కొర్లగుంట వరసిద్ధి వినాయక ఆలయంలో ఆకట్టుకుంటున్న మహాగణపతి


వినాయకచవితి సందర్భంగా పూజలు నిర్వహిస్తున్న ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిట్టిబాబు


మిట్టవీధి యూత్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేస్తున్న నవీన్‌కుమార్‌రెడ్డి


నిమ్మకాయల వీధిలో పూజలు చేస్తున్న టౌన్‌బ్యాంక్ డైరెక్టర్ భువన్‌కుమార్‌రెడ్డి





డీఆర్ మహల్ వద్ద రావణ సంహార గణపతి



తిరుమల ఘాట్‌రోడ్డులో వినాయకునికి పూజలు నిర్వహిస్తున్న జేఈవో శ్రీనివాసరాజు



కొర్లగుంట వరసిద్ధి వినాయకునికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు, స్థానికులు



ఎన్‌జీఓస్ కాలనీలో ప్రతిష్ఠించిన వినాయకునికి పూజలు చేస్తున్న త్రిలోక్ అధినేతలు



కొత్తవీధిలో అన్నదానం చేస్తున్న ఎస్వీయూ హైస్కూల్ పూర్వవిద్యార్థులు, బీజేపీ నాయకులు గుండాల గోపీనాథ్



శ్రీనివాసం వద్ద ఆటో యూనియన్ ఆధ్వర్యంలో వినాయకునికి పూజలు చేస్తున్న స్థానికులు

డవాడ
క్ర
ంటు
ు నిర్వ
హా
చ్చారు.
్యంగా
గీత
ల్



దొడ్డాపురం వీధిలో దశవతారంలో వినాయకుడు



చెన్నారెడ్డి కాలనీలో కొలువైన బాహుబలి గణపతి



నాలుగు కాళ్ల మండపం వద్ద కొలువైన ఊయల గణపతి





నిమ్మకాయల వీధిలో కొలువుదీరిన గణపయ్య



శివశక్తి కల్యాణ మండపం వద్ద కొలువు దీరిన మట్టి శివలింగ గణపతి



కేకే లే ఔట్‌లో రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో రుద్రాక్షి గణపయ్య



భూపాల్ హౌసింగ్ కాలనీలో అన్నదానం చేస్తున్న తుడా చైర్మన్ నరసింహాయాదవ్, నిర్వాహకులు



శివజ్యోతి నగర్‌లోని ఎస్ఆర్ జర్నలిస్టు కాలనీలో మాజీ ఎంపీ చింతామోహన్ పూజలు



యశోదనగర్‌లో వినాయక ప్రతిమ వద్ద సందడి చేస్తున్న చిన్నారులు

ప్రేరణ స్ఫూర్తిదాయకం

తిరుపతి కల్చరల్: మానవీయ విలువలను ఆవిష్కరిస్తూ ప్రేరణ ఆధ్వర్యంలో దివ్యాంగులైన చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతికం స్ఫూర్తిని రగిలించింది. ప్రేరణ హెల్పింగ్ సొసైటీ దశమ వార్షికోత్సవం శనివారం సాయంత్రం మహతి కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక, శారీరక దివ్యాంగులతో సంగీతం, నృత్యం, మిమిక్రీ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. చిన్నారుల గీతాలాపన శ్రోతల హృదయాలను రంజింపజేసింది. మాటలు రాకున్నా, శబ్దాలు వినపించకున్నా, మానసిక స్థితి పరిపక్వత లేకున్నా తనదైన ప్రతిభా పాటవాలతో చిన్నారులు అద్భుతంగా మిమిక్రీ విన్యాసాలు చేసి సభికులను అలరించారు.

అనంతరం దేశభక్తిని చాటుతూ ఆర్మీల విశిష్టత చాటుతూ చిన్నారులు ప్రదర్శించిన నృత్య రూపకం ప్రేక్షకుల హృదయాలను పరవశింపజేసింది. ప్రత్యేక ప్రతిభావంతులైన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలకు ప్రేక్షకులు హర్షధ్వనులతో జేజేలు పలికారు. దీనికి ముఖ్య అతిథిగా ఏపీస్పీ ఎంవీఎస్.స్వామి పాల్గొని ప్రేరణ దశమ వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రేరణ హెల్పింగ్ సొసైటీ చేపడుతున్న కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు. దశదశలేకాక శతదశలా వ్యాప్తి చెందాలని ఆకాంక్షించారు. అతిథులు డాక్టర్ రమేష్‌నాథ్, ప్రొఫెసర్ స్వర్ణలత, రిటైర్డ్ ప్రిన్సిపాల్ స్వరాజ్యలక్ష్మి ప్రేరణ చేపడుతున్న సమాజ చైతన్య కార్యక్రమాలను కొనియాడారు. నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రేరణ హెల్పింగ్ సొసైటీ నిర్వాహకులు రాజశేఖర్, దిగ్విజయ్, తరుణ్, శశాంక్, దివ్యశ్రీ, మాతృశ్య, సమతా విద్యాలయ, టీటీడీ ఎస్వీ డెఫ్అండ్‌డమ్, నవజీవన్ బ్లైండ్, మదర్ కేర్ సంస్థ చిన్నారులు పాల్గొన్నారు.




ప్రేరణ ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శనలు చేస్తున్న బుద్ధిమాంద్య చిన్నారులు

పేదలకు అన్నదానం



అన్నదానం చేస్తున్న కేతం జయచంద్రారెడ్డి

తిరుపతి మంగళం: వినాయకచవితి పండుగ సందర్భంగా కొర్లగుంటలోని శ్రీబాలాజి ఆటోడ్రైవర్స్ అసోసియేషన్స్, వైఎస్సార్ టీయూసీ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేశారు. దీనికి ముఖ్య అతిథిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతం జయచంద్రారెడ్డి(రామారావు)పాల్గొని పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మురళి, ఆటో యూనియన్ నాయకులు సురేష్‌రాయల్, మురళీధర్, శేషాద్రి, పట్టాభి, మల్లికార్జున, యుగంధర్, దేవరాజులు, గణేష్, సత్య పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

యూనివర్సిటీ క్యాంపస్: విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని వెటర్నరీ యూనివర్సిటీ వీసీ హరిబాబు పిలుపునిచ్చారు. శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ పరిధిలోని డైరీటెక్నాలజీ కళాశాలల్లో నూతనంగా చేరిన విద్యార్థులకు శనివారం రాత్రి ఫ్రెషర్స్‌డే వేడుకలు నిర్వహించారు. దీనికి వీసీ హరిబాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వెటర్నరీ యూనివర్సిటీ పరిధిలో అనేక సౌకర్యాలు ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డెయిరీ డీన్ పద్మనాభరెడ్డి , విద్యార్థి వ్యవహారాల డీన్ అర్జున్‌రావ్ కళాశాల ప్రిన్సిపల్ కోటిలింగారెడ్డి పాల్గొన్నారు.

శ్రీవారి ట్రస్టులకు రూ.11.57 లక్షల విరాళం

సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారి ట్రస్టులకు శనివారం రూ.11.57 లక్షలు విరాళంగా అందింది. ఇందులో నిత్యాన్నప్రసాదం ట్రస్టుకు రూ.9.42 లక్షలు, గో సంరక్షణ ట్రస్టుకు రూ.లక్ష, విద్యాదాన ట్రస్టుకు రూ.1.15 లక్షలు ఇచ్చారు. భక్తులు డీడీలు స్థానిక దాతల విభాగంలో అధికారులకు అందజేశారు.

హక్కులపై అవగాహన అవసరం

తిరుపతి లీగల్: రాజ్యాంగం ప్రసాదించిన హక్కులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని తిరుపతి మొదటి అదనపు జూనియర్ జడ్జి శశిధర్‌రెడ్డి అన్నారు. తిరుపతి మండల న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం తిరుపతి భవానీ నగర్‌లోని గీతం ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం విశిష్టమైనదని ఇందులో ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు ఇతర హక్కులను తెలుపుతుందన్నారు. చట్టపరంగా సమస్యలు వచ్చినప్పుడు న్యాయస్థానాలను ఆశ్రయించి న్యాయం పొందవచ్చునన్నారు. తిరుపతి రెండవ అదనపు జూనియర్ జడ్జి సన్యాసినాయుడు మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి విద్యార్థులు చిన్ననాటి నుంచి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గీతం స్కూల్ కరస్పాండెంట్ పి.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశీలనా గృహంలో న్యాయమూర్తులు

స్థానిక సరోజినీదేవి రోడ్డులోని బాలికల పరిశీలనా గృహాన్ని న్యాయమూర్తులు శశిధర్‌రెడ్డి, సన్యాసినాయుడు శనివారం పరిశీలించారు. మండల న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిశీలనా గృహంలోని బాలికల వసతులు, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పరిశీలనా గృహం సూపరింటెండెంట్ నందగోపాల్, బాలికలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు



సాక్షి, తిరుమల : తిరుమల నుంచి తిరుపతికి వెళ్లే మొదటి ఘాట్‌రోడ్డులో శుక్రవారం సాయంత్రం 6.40 గంటలకు టీఎన్ 32 డీ 9789 నంబరుగల టెంపో ట్రావెలర్ అతివేగం కారణంగా బ్రేక్ ఫెయిలై 18వ మలుపు వద్ద ఇనుప రైలింగ్‌ను ఢీకొంది. ఈ ఘటనలో వాహనంలోని ముగ్గురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. వారిని అంబులెన్స్‌లో తిరుపతి స్విమ్స్ ఆస్పత్రికి తరలించి, వైద్యం చేయించారు. దెబ్బతిన్న టెంపోట్రావెలర్ వాహనాన్ని ఘాట్‌రోడ్డు డీఐ భాస్కర్‌నాయుడు, సిబ్బందితో కలసి తొలగించారు.

రైతులు సుఖంగా ఉండేలా ఆశీర్వదించు



రైతు వినాయకుని వద్ద భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి మంగళం: రాష్ట్రంలో రుణాలు మాఫీ కాక ఆత్మహత్యలకు పాల్పడుతున్న రైతులు సుఖ శాంతులతో ఉండేలా ఆశీర్వదించు స్వామి అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమన కరుణాకరరెడ్డి వినాయకుడిని వేడుకున్నారు. వినాయకచవితి పండుగ సందర్భంగా గాంధీపురం వద్ద ఆ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్‌కె.బాబు నేతృత్వంలో ఏర్పాటు చేసిన రైతు వినాయకుడికి శుక్రవారం కరుణాకరరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఎస్‌కె.బాబు మాట్లాడుతూ గతంలో రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచాలని పార్లమెంట్‌ను తలపించేలా ప్రతిమలను రూపొందించామని, ఈ ఏడాది రాష్ట్రంలో రైతులు పడుతున్న కష్టాలను కళ్లకు కట్టినట్లుగా వినాయక ప్రతిమలను రూపొందించినట్లు తెలిపారు. ఆ పార్టీ సీనియర్ నాయకులు మణ్యం చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు మల్లం రవిచంద్రారెడ్డి, కోటూరు ఆంజినేయులు, తాలూరి ప్రసాద్, మురళి, నల్లాని బాబు, నల్లాని శ్రీరాములు, వెంకటేష్, యువత పాల్గొన్నారు.

సీటీ రగడ

▶ Iవ పేజీ తరువాయి

అనుమతిచ్చేవారు. సిటీ స్కానింగ్ మహాప్రస్థానంగా మారిందని 'సాక్షి' వరుస కథనాలు ప్రచురించింది. దీనిపై అప్పట్లో వైద్యులు రెకమెండ్ చేస్తే రోగులు స్కానింగ్ తీసుకునేలా నిబంధనలు సడలించారు. అయితే మరో మారు రుయా పాలకులు మళ్లీ కొత్త నిబంధనను తీసుకొచ్చారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు సిటీ స్కానింగ్ తీసుకోవాలంటే సంబంధిత విభాగం హెచ్ఓడీ, ప్రొఫెసర్ సంతకం, స్కానింగ్ ప్రిస్క్రిప్షన్ పత్రంపై సంతకం తప్పనిసరిగా చేశారు. ఈ కొత్త ఆంక్షలు వైద్యులను తీవ్ర అసంతృప్తికి గురిచేస్తున్నాయి. సిటీ స్కానింగ్ కేంద్రం ప్రారంభం నుంచి ఇలా నెలకో కొత్త నిబంధన విధించడం రోగులకు తననొప్పిగా మారుతోంది.

తగ్గిన రోగుల సంఖ్య

రుయాలో నిత్యం 50 నుంచి 60 మంది రోగులు సిటీ స్కానింగ్ తీసుకుంటున్నారు. సోమవారం అయితే 100 దాటుతుంది. కొత్త నిబంధన వల్ల సిటీ స్కానింగ్ తీసుకునే వారి సంఖ్య 30కి పడిపోయింది. ప్రైవేట్ భాగస్వామ్యంతో నడుస్తున్న ఈ కేంద్రం నిర్వాహకులు కొత్త నిబంధనతో తలలు పట్టుకుంటున్నారు. రుయాలో సిటీస్కానింగ్ తీసుకోవాలంటే హెచ్ఓడీ, ప్రొఫెసర్లు రెకమెండ్ చేయాలనే నిబంధన విధించడంతో స్కానింగ్ తీసుకునే వారి సంఖ్య మరింత పడిపోయింది.

గొడవకు దిగిన అసోసియేట్ ప్రొఫెసర్

జనరల్ మెడిసిన్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ ఓ రోగికి సిటీ స్కానింగ్‌కు రెకమెండ్ చేశారు. వార్డు బాయ్ ఆ రోగిని రెండు సార్లు సిటీ స్కానింగ్ కేంద్రానికి తీసుకెళ్లి స్కానింగ్ తీయించకుండా వార్డుకు చేర్చాడు. స్కానింగ్ తీయకపోవడానికి కారణం ఏమిటని ఆ ప్రొఫెసర్ నేరుగా స్కానింగ్ కేంద్రం వద్దకు వెళ్లారు. సూపరింటెండెంట్ కొత్త ఉత్తర్వులు మేరకు విభాగాధిపతి, ప్రొఫెసర్ మాత్రమే సిటీ స్కానింగ్‌కు రెకమెండ్ చేయాలని చెప్పడంతో ఆ అసోసియేట్ ప్రొఫెసర్ అక్కడి సిబ్బందితో గొడవకు దిగారు. రోగుల వైద్యం కంటే నిబంధనలు ఎక్కువా.. అంటూ నిర్వాహకులను నిలదీశారు.

తిరుమలలో ప్రముఖుల సందడి

సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారిని శుక్ర, శనివారాల్లో పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం సమంత, క్రికెటర్ దినేష్ కార్తీక్ దర్శించుకున్నారు. ఇక శనివారం శ్రేయ, నటి గీత తిరుమలలో సందడి చేశారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి, లడ్డూ ప్రసాదాలు అందజేశారు. అలాగే సినీ నటుడు ఆది తన సతీమణితో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు.






మట్టి వినాయకునికి పట్టాభిషేకం

- ‘సాక్షి’ పిలుపునకు విశేష స్పందన
- వెల్లువెత్తిన ఏకదంతునితో సెల్ఫీలు

‘సాక్షి’ పిలుపునకు భక్తులు స్పందించారు. మట్టి వినాయకునికి జేజేలు పలికారు. తమ ఇంట మట్టి ప్రతిమలను ప్రతిష్ఠించి పూజించారు. పర్యావరణానికి తమ వంతు చేయూతనందించారు. మట్టి విగ్రహాలతో సెల్ఫీ దిగి ఫొటోలు పంపారు. వీటిని ‘సాక్షి’ ప్రచురిస్తుంది. ఉత్సవాలు ముగిశాక ఈ చిత్రాలను పంపిన వారిలో ముగ్గురిని లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసి నగదు బహుమతులను సాక్షి అందించనుంది



ఎన్.తన్మయి, శ్రీకృష్ణనగర్, ఎంఆర్ పల్లె, తిరుపతి



పి.ఉపేంద్ర, క్రాంతినగర్, జీవకోన



రాహుల్, కొర్లగుంట, మూర్తినగర్, తిరుపతి



భరత్‌రెడ్డి, పాకాల




రవీంద్రరెడ్డి, పాకాల



కె.రితిక, పీలేరు



ఎస్.బాలచంద్రరావు, తిరుపతి



డిల్లీప్రసాద్, తిరుచానూరు, తిరుపతి



వివి.సుధీర్‌సిద్ధార్థ, శివజ్యోతినగర్



వినాయక చవితి సందర్భంగా తిరుపతిలోని తన నివాసంలో పూజలు నిర్వహిస్తున్న హసితారెడ్డి



వినాయక చవితి సందర్భంగా మదనపల్లె లోని తన నివాసంలో మట్టి గణపతితో కలిసి సెల్ఫీ దిగిన పి.వసుధ



పల్లవి, తిరుపతి



టి.మునిరత్నం, తిరుపతి



సారికారెడ్డి, మదనపల్లె



కె.నవీన్‌రాజు, గిరింపేట



వినాయక చవితి సందర్భంగా మదనపల్లెలోని ఆర్ఆర్ఎన్ కాలనీలో మట్టి గణనాథుడితో కలిసి సెల్ఫీ దిగిన ఎస్.సునీత



పర్యావరణాన్ని కాపాడాలనే సదుద్దేశంతో మట్టిగణపతికి పూజలు చేస్తున్న చిత్తూరుకు చెందిన ఆర్.మోహన్,



కె.గజేంద్రన్, చిత్తూరు



టి.హరిప్రియ, గిరింపేట, చిత్తూరు



డా.ఎస్.శ్రీనివాసరెడ్డి, డెప్యూటీ తహసీల్దార్, తిరుపతి



కిషోర్‌కుమార్, గుడిపాల మండలం, చిత్తూరు



ఎ.ఎన్. పార్థిబన్, రాజాజి స్ట్రీట్, పుత్తూరు



సులోచన, గోనుమాకులపల్లె, చిత్తూరు



కావ్యశ్రీ, ఆర్‌సీ రోడ్డు, మౌర్యాస్ మాన్‌సన్, తిరుపతి



వి.దీపిక, వసంతపురం విలేజ్, చిత్తూరు



రేణిగుంటలోని తన నివాసంలో మట్టి వినాయకుడికి పూజ చేస్తున్న సిద్ధారెడ్డి



కె.రమాదేవి, కొర్లగుంట, తిరుపతి



కె.జ్యోతీశ్వరన్, సుందరయ్య వీధి, చిత్తూరు



హెచ్.మోహన్‌కృష్ణ, బజార్ వీధి, శ్రీకాళహస్తి



సి.రాఘవన్, కొండల చెరువు, నారాయణవనం,



కె.వినీలారెడ్డి, కొర్లగుంట, మారుతీనగర్, తిరుపతి



జి.వి.రమేష్‌బాబు, తిరుచానూరు




ఎస్.జోషిత సాయి, తిరుపతి

K.R.Hospital
సాక్షి
మట్టి మేలు తలపెట్టవోయ్

రూ: 25,000 లక్కీడిప్ నగదు గెలుచుకోండి
మీ వీధిలో లేదా ఇంటిలో మట్టి విగ్రహంతో సెల్ఫీ తీసి 9705347806 నెంబరుకు వాట్సప్ ద్వారా పంపండి. సాక్షి.. కేఆర్ ఆస్పత్రి అందించే బహుమతిని గెలుచుకోండి.. ..ఎంపిక చేసిన చిత్రాన్ని సాక్షి ప్రచురిస్తుంది. మీ చిరునామా..మొబైల్ నెంబరు తప్పని సరిగా తెలియజేయండి. గణపతి ఉత్సవాలనంతరం లక్కీ డిప్ ద్వారా డ్రా తీస్తాం..ముగ్గురు విజేతలకు ఈ నగదును అందిస్తాం..
మన మతం.. పర్యావరణ హితం


విద్యాపీఠంలో కొలువైన మట్టి గణపతి


పెద్దకాపు సర్కిల్‌లో పెద్దకాపు యూత్ వ్యవసాయం కాన్సెప్ట్‌తో ఏర్పాటు చేసిన గణేశుడు



జ్యోతి థియేటర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడు


డీఆర్ మహల్ వద్ద రావణ సంహార గణపతి


తీర్థకట్ట వీధిలో కొలువైన రైతు గణపతయ్య


వినాయకచవితి సందర్భంగా కొర్లగుంటలో కొలువైన భారీ గణపతి


గాంధీపురంలో వృషభంపై కొలువైన మట్టి గణపయ్య


జ్యోతి థియేటర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడు


తిరుపతిలో జబ్బార్ లేఔట్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడు

ఓ బొజ్జ గణపయ్య..

నీబంటు మేమయ్య!

నగరంలో వినాయక చవితి సంబరాలు అంబరాన్నంటాయి. వాడవాడలా విభిన్న తరహాలో గణపయ్య విగ్రహాలను కొలువుదీర్చారు. శుక్రవారం ఉదయం నుంచే మండపాల్లో ఓ బొజ్జ గణపయ్యా.. నీ బంటు నేనయ్యా అంటూ భక్త కోటి భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు వితరణ చేశారు. మునుపెన్నడూ లేనివిధంగా ఈ ఏడాది మట్టి వినాయక ప్రతిమలకు ప్రాధాన్యమిచ్చారు. పత్రదళాలు, వివిధ రకాల ఫల, పుష్పాలు, కుడుములను నైవేద్యంగా సమర్పించారు. భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేశారు. సంగీత కచేరీలు, భజనలు ఆకట్టుకున్నాయి.

-తిరుపతి కల్చరల్


దొడ్డాపురం వీధిలో దశవతారంలో వినాయకుడు


చెన్నారెడ్డి కాలనీలో కొలువైన బాహుబలి గణపతి


నాలుగు కాళ్ల మండపం వద్ద కొలువైన ఊయల గణపతి


శివశక్తి కల్యాణ మండపం వద్ద కొలువు దీరిన మట్టి శివలింగ గణపతి


కేకే లే ఔట్‌లో రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో రుద్రాక్షి గణపయ్య


తీర్థకట్ట వీధిలో రథంపై వెళ్తున్న బొజ్జగణపయ్య


చిన్నబజారు వీధిలో కుటుంబ గణపతి


బైరాగిపట్టెడలో కొలువైన గణనాథుడు


నిమ్మకాయల వీధిలో కొలువుదీరిన గణపయ్య


కొర్లగుంట వరసిద్ధి వినాయక ఆలయంలో ఆకట్టుకుంటున్న మహాగణపతి


వినాయకచవితి సందర్భంగా పూజలు నిర్వహిస్తున్న ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిట్టిబాబు


మిట్టవీధి యూత్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేస్తున్న నవీన్‌కుమార్‌రెడ్డి


నిమ్మకాయల వీధిలో పూజలు చేస్తున్న టౌన్‌బ్యాంక్ డైరెక్టర్ భువన్‌కుమార్‌రెడ్డి


భూపాల్ హౌసింగ్ కాలనీలో అన్నదానం చేస్తున్న తుడా చైర్మన్ నరసింహాయాదవ్, నిర్వాహకులు


శివజ్యోతి నగర్‌లోని ఎస్ఆర్ జర్నలిస్టు కాలనీలో మాజీ ఎంపీ చింతామోహన్ పూజలు


యశోదనగర్‌లో వినాయక ప్రతిమ వద్ద సందడి చేస్తున్న చిన్నారులు


తిరుమల ఘాట్‌రోడ్డులో వినాయకునికి పూజలు నిర్వహిస్తున్న జేఈవో శ్రీనివాసరాజు


కొర్లగుంట వరసిద్ధి వినాయకునికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు, స్థానికులు


ఎన్‌జీఓస్ కాలనీలో ప్రతిష్ఠించిన వినాయకునికి పూజలు చేస్తున్న త్రిలోక్ అధినేతలు


కొత్తవీధిలో అన్నదానం చేస్తున్న ఎస్వీయూ హైస్కూల్ పూర్వవిద్యార్థులు, బీజేపీ నాయకులు గుండాల గోపీనాథ్


శ్రీనివాసం వద్ద ఆటో యూనియన్ ఆధ్వర్యంలో వినాయకునికి పూజలు చేస్తున్న స్థానికులు